# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 10-03-2024 | సంపుటి: 16 సంచిక: 354 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## యూపిలో బిఎస్పీ ఒంటరి పోరు

### మాయావతి కీలక ప్రకటన

లక్నో,మార్చి9: లోక్‌సభ ఎన్నికల వేళ బీఎస్పీ చీఫ్ మాయవతి కీలక ప్రకటన చేశారు. రాబోయే ఎన్నికల్లో యూపీలో బీఎస్పీ పార్టీ ఒంటరి గానే బరిలోకి దిగుతుందని ప్రకటించారు. ప్రజలను తప్పుదోవ పట్టించుకునేందుకు కొందరు పుకార్లు పుట్టిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో కూటమి, థర్డ్ ఫ్రంట్



మిగతా 2లో..

## పాక్ అధ్యక్షుడిగా మరోసారి జర్దారీ ఎన్నిక

కరాచి,మార్చి9: పాక్ అధ్యక్షుడిగా మరోసారి అసీఫ్ అలీ జర్దారీ ఎన్నికయ్యారు. మొదటి నుంచి అధ్యక్ష పదవి రేసులో ఆయన పేరే ఎక్కువగా వినిపించింది. ఇప్పుడు అధికారికంగా ఆ పేరునే ప్రకటించారు. పాకిస్థాన్ 14వ అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో



మిగతా 2లో..




మోడీ సర్కార్‌కి గ్యారెంటీ

అంటే ప్రతి హామీని నెరవేర్చే గ్యారంటీ

మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి

cbc 22201/13/0338/2324

విశ్వవసం రట్ల గౌరవం, వారసత్వ అభివృద్ధి

హమారా సంకల్ప్ వికసిత భారత్




# మెదక్ ఎంపిగా కెసిఆర్ పోటీ ఖాయమా?

### ఆచితూచి అడుగులు వేస్తున్న బిఆర్ఎస్

### బిఆర్ఎస్ అభ్యర్థి ఎవరన్నది చూస్తున్న కాంగ్రెస్

### బిజెపి కూడా వేచిచూసే ధోరణి

**ఓ వైపు లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మెదక్‌పై మరోమారు అందరి దృష్టి పడింది. ఇక్కడి నుంచి కెసిఆర్ పోటీ చేస్తారని ప్రచారం జరగడం, ఈ సీటును బిఆర్ఎస్ ఎవ్వరికీ కేటాయించకపోవడంతో... అనుమానాలు బలపడుతున్నాయి. ఒకవేళ కెసిఆర్ పోటీకి దిగితే తగిన అభ్యర్థిని రంగంలోకి దింపాలని కాంగ్రెస్, బిజెపలు ఆలోచిస్తున్నాయి. అందుకే ఈ పార్లమెంట్ పరిధిలో ఇరుపార్టీల నేతలు సైలెంట్ అయ్యారు. గతంలో కొంత హడవుడి చేసిన నాయకులు ఇప్పడు ఉలుకు, పలుకు లేకుండా చాలా సైలెంట్‌గా ఉంటుడడంతో కెసిఆర్ పోటీ ఖాయమన్న సంకేతాలు వస్తున్నాయి. అదే జరిగితే..ఎవరు అభ్యర్థి అన్నది ఆలోచనలో ఉన్నారు. బిజెపిలో అయితే రఘునందన్ రావును రంగంలోకి దింపుతుందని ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో టెన్షన్ పెరిగిపోతుందని అంటున్నారు. అందుకే మెదక్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇక్కడ ముందే అభ్యర్థిని ప్రకటించకుండా గోప్యతను పాటిస్తోంది.**

మెదక్,మార్చి9: రాష్ట్రం ఏర్పాటు అయ్యాక 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ అధికారం దక్కించుకుంది. ఎంపీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మిగతా పార్టీల నేతలు మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎదో ఒక కార్యక్రమం చేస్తూ, నిత్యం జనాల్లో ఉండే ప్రయత్నాలు చేస్తుంటే, ఇక్కడి కాంగ్రెస్ నేతలు మాత్రం ఎంపీ ఎన్నికలే కాదా చూద్దాంలే అని అంటున్నారు. కెసిఆర్ రంగంలో ఉంటే కాంగ్రెస్ అభ్యర్థి ఎవరన్నది ఇప్పుడు లోక్ సభ నియోజకవర్గం పరిధిలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. మెదక్ ఎంపీ టికెట్ కావాలని సీనియర్ నేతలు జగ్గారెడ్డి, మైనంపల్లి హన్మంతరావు లాంటి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం జరిగింది. ఈ నేతలు కూడా మొన్నటి వరకు ఎదో ఒక పేరుతో మెదక్ పార్లమెంట్ పరిధిలోకి వెళ్లడం, మీడియాలో ఉండడం లాంటివి చేశారు. కానీ సడన్‌గా ఏమైందో తెలియదు కానీ, అందరూ సైలెంట్ అయ్యారు. మైనంపల్లి హన్మంతరావు గతంలో కొంత హంగామా చేసినా, ఇప్పుడు అది కూడా లేదు. ఆయన మల్కాజిగిరి ఎంపి సీటు కోసం ప్రయత్నాల్లో ఉన్నాడని అంటున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మెరుగ్గానే ఉంది. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూడా

మిగతా 2లో..



### హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటే

# నగర బహిష్కరణ

### మెట్రో విస్తరణపై కేంద్రానికి ఫిర్యాదులు తగవు

### బైరామల్‌గూడ ప్లైఓవర్ ప్రారంభంలో సిఎం రేవంత్

హైదరాబాద్,మార్చి9: హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు కొందరు అడ్డుపడు తున్నారని, అలాంటి వారికి నగర బహిష్కరణ తప్పదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బైరామల్‌గూడ జంక్షన్‌లో రూ.148.05 కోట్లతో నిర్మించిన లెవల్ -2 ÷÷-లఓల్గ÷వర్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నిన్న శంకుస్థాపన చేసిన పాతబస్తీ మెట్రోను ఆపాలని ఎవరో దిల్లీకి లేఖ రాశారంట. అభివృద్ధి పనులను అడ్డుకోవాలని చూస్తున్న వారికి నగర బహిష్కరణ తప్పదు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న అన్ని మున్సిపాలిటీలను హెచ్‌ఎండీఏ పరిధిలోకి తెస్తాం. నగర ప్రజల అవసరాలు తీర్చేలా మెట్రో రైలును విస్తరిస్తాం. భవిష్యత్‌లో నిర్మించే రీజినల్ రింగ్‌రోడ్డుతో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగిస్తా మని.. ఇందులో రాజీపడబోమని సీఎం అన్నారు. రూ.50 వేల కోట్లతో మూసీనదిని

మిగతా 2లో..

## మరో వారంలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్..?

### లోక్‌సభ ఎన్నికలకు అంతా సిద్ధమవుతోన్న ఈసి




న్యూఢిల్లీ,మార్చి9: లోక్‌సభ ఎన్నికలకు అంతా సిద్ధమవుతోంది. మరో వారంలో ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. సోమవారం నుంచి బుధవారం వరకు జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికల నిర్వహణ కార్యక్రమాలను పరిశీలించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. దీని తర్వాత గురువారం లేదా శుక్రవారం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ నెలలోగా జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈసీ అధికారులు పర్యటిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్ని కూడా ఒకేసారి

మిగతా 12లో..

## 21 శాతం ఫిట్‌మెంట్‌తో

# పీఆర్సీ



- ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త
- 21శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని నిర్ణయం
- జూన్ 1 నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలు
- కొత్త ఫిట్‌మెంట్‌తో ఆర్టీసీకి నెలకు రూ.35కోట్ల భారం
- 53,071మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం
- మహాలక్ష్మి పథకంలో 3నెలల్లో 25కోట్ల మహిళల జర్నీ
- రవాణాశాఖ మంత్రి పొనం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,మార్చి9: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేసిన సర్కార్.. ఇటీవల పేదలకు ఎంతగానో ఉపయోగపడే రూ.500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేసింది. ఇప్పుడు తాజాగా టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించింది. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్

మిగతా 2లో..

### వ్యవసాయ భూములకే

# రైతుబంధు అమలు

### కొండలు, గుట్టలకు ఇచ్చేది లేదన్న భట్టి

- 12న మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పథకం
- రాష్ట్ర చరిత్రలో అత్యధిక విద్యుత్ సరఫరా
- గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ విద్యుత్ సరఫరా
- గత పాలకులు వాస్తవాలు పక్కనపెట్టి భ్రమలు కల్పించారు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



హైదరాబాద్,మార్చి9: ఇకనుంచి వ్యవసాయం చేసుకునే వారికి మాత్రమే రైతుబంధును అందిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పష్టం చేశారు. పడావు బూములకు, కొండలు, గుట్టలు, రోడ్లకు రైతు బంధు ఇవ్వకూడదని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. గతంలో రైతుబంధును భారాస ప్రభుత్వం ఐదు నెలలపాటు ఇచ్చిందని, తాము వారి కంటే తక్కువ సమయంలోనే అందజేస్తున్నామని భట్టివిక్రమార్క తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కొండలు, గుట్టలు, రోడ్లకు రైతు బంధు ఇవ్వకూడదని నిర్ణయించామని స్పష్టం చేశారు. ప్రస్తుతం పాత డేటా ప్రకారమే ఇస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళను మహాలక్ష్మిగానే భావించి గౌరవిస్తున్నాం. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. స్వయం సహాయక బృందాలను గత ప్రభుత్వం

మిగతా 12లో..

### అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా

## ప్రభుత్వ ఐటీఐలు

- ఐటీఐ కోర్సుల మార్పుపై ప్రభుత్వం దృష్టి
- టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో సిఎం భేటీ
- స్కిల్లింగ్ సెంటర్లు ఏర్పాటుకు టాటా గ్రూప్‌తో ఒప్పందం



హైదరాబాద్,మార్చి9: ఐటీఐ విద్యార్థులకు శుభవార్త. ఐటీఐ కోర్సుల రూపు రేఖలు మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో

మిగతా 12లో..

### 70 ఏళ్లలో చేయలేని పనులు

# పదేళ్లలో చేశా

- అభివృద్ధి కోసమే నా నిరంతర తపన
- ఈశాన్య రాష్ట్రాల్లో రూ.55వేల కోట్ల విలువైన పనులకు శ్రీకారం
- సేలా టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ



ఈటానగర్,మార్చి9: ఎన్నికల్లో విజయం కోసం కాదు.. ప్రజల అభివృద్ధి కోసమే పనిచేస్తానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో

## 11న తెలంగాణ కేబినేట్ భేటీ

### పలుకీలక అంశాలపై చర్చ

హైదరాబాద్,మార్చి9: ఈ నెల11న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ కేబినెట్ భేటీకి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. ఈ కేబినెట్ భేటీలో పలు కీలకమైన అంశాలపై చర్చించనున్నారు. మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి మార్చి 11నే సీఎం రేవంత్ శ్రీకారం చుట్టనున్నారు. తొలుత ప్రతి నియోజక

మిగతా 12లో..



## సిఎంను కలిసిన కర్నాటక మంత్రి

### సిఎంతో కాంగ్రెస్ అభ్యర్థుల భేటీ

హైదరాబాద్,మార్చి9: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కర్ణాటక మంత్రి జమీర్ హమీద్ ఖాన్ మర్యాద పూర్వకంగా కలిసారు. సచివాలయంలో సిఎంను కలిసి పలు అంశాలపై చర్చించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ టిక్కెట్లు దక్కిన అబ్యర్థులు కూడా కలిశారు. సిఎంను కలిసిన

మిగతా 12లో..

# సంపాదకీయం

## పాలకుల తీరుపై చైతన్యం కావాలి !

ఒక్కసారి అధికారం చేపడితే మరోమారు దానిని కాపాడుకుని ఓట్లు పొందడమెలా అన్న సూత్రం..అన్నీ రాజకీయ పార్టీలు అవలంబిస్తున్నాయి. ఇందుకు బిజెపి భిన్నంగా ఏమీ లేదు. ప్రాంతీయ పార్టీల తీరులోనే బిజెపి కూడా ఆలోచిస్తోంది. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి మరోమారు కేంద్రంలో పగ్గాలు దక్కించుకోవాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తోంది. ఎన్‌డిఎలో కొత్త మిత్రులను చేర్చుకోవాలని ఉబలాట పడుతోంది. అలాగే పదేళ్ల అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ ఇండియా కూటమితో గద్దెనెక్కాలని చూస్తోంది సిద్ధాంతపరమైన విభేదాలు ఉన్నా ..కలసివచ్చే ప్రాంతీయ పార్టీలను కలుపుకుని ముందుకు సాగుతోంది. కూటమిలోని ప్రాంతీయ పార్టీల డిమాండ్లకు తలొగ్గి పనిచేస్తోంది. ఇకపోతే గత ఐదేళ్లుగా ఎపిలో చేతికి ఎముకే లేదన్న చందంగా ఖజానాను ఊడ్చిపెట్టిన జగన్ ఇప్పుడు మరోమారు అధికారం కోసం ఎత్తులు పైఎత్తులు వేస్తున్నారు. నిజానికి రాష్ట్రం అభివృద్ధి జరిగివుంటే ప్రజలు అడక్కుండానే ఓట్లేస్తారు. కేవలం డబ్బులు పంచడమే పాలన అన్న చందంగా జగన్ పాలన సాగింది. దీంతో ఎపి కూడా అప్పులకుప్పగా మారింది. తెలంగాణలె నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ ఊదరగొట్టి ప్రజలను వంచించిన కెసిఆర్‌ను, ఆయన పార్టీని ప్రజలు మొన్నటి ఎన్నికల్లో దించేసారు. ఇప్పుడు ఎంపి ఎన్నికల్లో నాలుగైదు సీట్లు సంపాదిస్తే తప్ప ప్రజలు ఆదరించరు. నాయకులు కలసి ఉండరు. అందుకే కెసిఆర్ ఊతకర్ర పట్టుకుని అడుగులు వేస్తున్నారు. రాజకీయ నాయకుల సరికొత్త రాజకీయాల కారణంగా ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. రాజకీయనేతలు..వారి సమస్యలు ప్రధాన ఎజెండాగా మారుతున్నాయి. రాజకీయాల్లో కక్షసాధింపు వ్యవహారాలు మిన్నంటాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అయినా.. ప్రాంతీయ పార్టీల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో అయినా కక్షసాధింపు రాజకీయాలు సాగుతున్నాయి. తమ ఆలోచనలకు అనుగుణంగా సాగడం..ప్రజల గురించి పట్టించుకోక పోవడం.. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టి వేధించడం పరిపాటిగా మారింది. ఎపిలో అయితే దాడులు, కేసులు, హత్యలు నిత్యకృత్యంగా మారాయి. తాజాగా వివేకానంద కేసులతో అప్రూవర్‌గా ఉన్న దస్తగిరి తండ్రిపై దాడి జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. నేతల్లో నిజాయితీ లోపించిందన్నది నూటికినూరుపాళ్లు నిజం. నిజానికి అవినీతి కావచ్చు, అక్రమాలు కావచ్చు... అందరినీ ఒకే గాటన కట్టే పాలన రావాలి. రాజకీయ లబ్ది కోసం చేసే ప్రయత్నాలను ప్రజలు ఎప్పుడూ హర్షించరని గుర్తించాలి. బెయిల్‌పై ఉన్న జగన్ సిఎం గద్దెనెక్కినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలి. ఇలా అనేకానేక కేసులను పక్కన పెట్టారు. బ్యాంకులను దోచుకున్న వారు ఎందరో దర్జాగా తిరుగుతున్నారు. అందుకే తమైదన రీతిలో పాలనలో రాటుదేలిన పాలకులు ప్రజా ఉద్యమాలకు పెద్దగా జంకడం లేదు. వాటిని కఠినంగా అణచివేసే విధానాలు బాగా వంటబట్టించుకున్నారు. తమ విధానాలతో కార్పోరేట్ సంస్థలకు లబ్ది చేకూర్చే లక్ష్యంతో పాలనా వ్యవహారాలను నడుపుతున్నారు. రాష్ట్రాల్లో కాంట్రాక్టర్లకు కొమ్ము కాస్తున్నారు. వారికి పనులు అప్పగిం చడం..అందులో లాభాలు పొందడం అలవాటు చేసుకున్నారు. కాళేశ్వరం అవినీతిలో ఇదే జరిగింది. కార్పోరేట్ సంస్థలు విదులుస్తున్న డబ్బులతో అధికారంలోకి రావడ.. వారి కోసం ప్రభుత్వ పరంగా చేయాల్సిని పనులు చక్కబెట్టడం రివాజు గా మారింది. ప్రాంతీయ పార్టీలైనా, దేశభక్తిని నరనరాన జీర్ణించుకున్నానని బీరాలు పలికే బిజెపి అయినా.. కార్పోరేట్లకు దాసోహం అంటోంది. ఎన్నికలకు ముందు ప్రజలను మచ్చిక చేసుకోవడం.. డబ్బులు పంచడం...అధికారంలోకి వచ్చాక ప్రజలను నట్టేట ముంచే పనులు చేయడం దేశంలో అలవాటుగా మారింది. దీనికి ఘనమైన ప్రజాస్వామ్య ముసుగు వేస్తున్నారు.

అమరావతి రాజధానిని కొనసాగించాలని రైతులు ఉద్యమిస్తున్నా సిఎం జగన్ పట్టించుకోవడం లేదు. ఉద్యోగాలు భర్తీ చేయండనో లేదా ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలని తెలంగాణలో చేస్తున్న ఆందోళనలను గులాబీ బాస్ కెసిఆర్ ఖాతరు చేయలేదు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో అయినా ఏ ప్రభుత్వం ఉన్నా.. ప్రజాందోళనలను పట్టించుకోక పోవడం అన్నది ఓ విధానంగా మారింది. తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా..తమకు అనుకూల మైన విధానాలను అవలంబిస్తూ ప్రజా సంక్షేమం అన్న ముసుగు కప్పి అధికారం చెలాయిస్తున్నారు. ప్రాంతీయ పార్టీలు అయినా,జాతీయ పార్టీలు అయినా, కమ్యూనిస్టులు అయినా భారతగడ్డపై ప్రజల కోసం పాటుపడే పార్టీలులేవని తేలిపోయింది. మనపాలకులు బ్రిటిషర్ల కన్నా దారుణమైన అణచివేత విధానాలను అలవర్చుకున్నారు. వారి కన్నా కొంచెం కనికరముండేదేమో.. అభివృద్ధి పట్ల వారికున్న చిత్తశుద్ధి నేటి పాలకులకు లేకపోవడం విచారకరం. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయాలన్న కేందప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గట్టిగా పోరాడాలనే సంకల్పం వైసీపీ ప్రభుత్వానికి ఏ కోశాన కూడా లేదు. విశాఖ రైల్వేజోన్ గాలికి పోయింది. ప్రత్యేక హోదా ఊసే లేదు. అయినా ప్రజలకు ఆ స్పృహ కూడా లేదు. ఉన్నా పోరాడే శక్తి లేదు. పోరాడినా పోయేవి ప్రాణాలే తప్ప మరోటి కాదని పాలకులు తేల్చేశారు. ఆందోళనలను పట్టించుకోవడం లేదు. అందుకు అమరావతి, రైతు ఉద్యమం నిదర్శనంగా చూడాలి. ప్రజాందోళనలను పట్టించుకోక పోవడం అన్నది తెలంగాణలో కెసిఆర్ రాకతో మొదలయ్యిందనే చెప్పాలి. ప్రజాందోళనలు పట్టించుకోకపోవడం, ఖాతరు చేయకపోవడం అన్నది అలవాటుగా చేసుకున్నారు. ఎన్నికలప్పుడు ప్రజలు గొర్రెల్లాగా ఓట్లు వేస్తారని కూడా ప్రగాఢమైన నమ్మకం తో ఉన్నారు. ప్రజల ఆందోళనలతో ప్రభుత్వాలను నిలదీ యడం సాధ్యం కాదని కూడా ప్రజలు గుర్తించా లి. ఓటు వేసే సమయంలో పడ్డ కక్కుర్తి కారణంగా ప్రజలు మోసపోతున్నామని గుర్తించినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది. నిజాయితీ కలిగిన నేతలను గుర్తించాలి. అందుకు ఓటర్లు ముందుగా చైతన్యం కావాలి.

# 21 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ

మొదటిపేజీ తరువాయి..

ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించామని.. జూన్ 1 నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలులోకి వస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్త ఫిట్‌మెంట్‌తో ఆర్టీసీకి నెలకు రూ.35 కోట్ల భారం పడనుందని చెప్పారు. అయితే 53,071



మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం చేకూరు తుందని మంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చామన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు మహాలక్ష్మి పథకం అమలుకు సిద్ధమయ్యారని... విజయవంతం చేశారని కొనియాడారు. 3 నెలల్లో 25కోట్ల మహిళలు ఇప్పటి వరకు ప్రయాణం చేశారన్నారు. అందుకు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నా మని చెప్పారు. గతంలో ప్రావిడెంట్ ఫండ్‌ను వాడుకున్నారని.. బాండ్స్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. ఇప్పుడు 2017 పీఆర్సీని పూర్తి స్థాయిలో ఇవ్వాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఆర్టీసీ నష్టాల నుంచి ప్రాఫిట్ ఒరిఎంటేషన్ వైపుగా వెళు తున్నామన్నారు. రిటైర్మెంట్ 21శాతం ఇవ్వాలని నిర్ణయించామని... దీనివల్ల ఏడాదికి భారం పడుతుంది.. అయినా కూడా ఇవ్వాలని ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులకు సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. పేద ప్రజలకు ప్రయాణం సాధనం ఆర్టీసీ అన్నారు. ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బస్సుల కలర్స్ వేసి నడపుతున్నాం అనటం వాస్తవం కాదన్నారు. ఆటో కార్మికులకు కొంత అన్యాయం జరిగిందని.. వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా మాజీ మంత్రులు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. 'గతంలో ఉన్న మాజీ మంత్రులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.. కానీ మమ్మల్ని ఆటో కార్మికులకు 15000 ఇవ్వాలని కోరుతున్నారు' అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని.. దాన్ని అమలు చేయడంలో ఆర్టీసీ బాధ్యతను నెరవేరుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పెండింగ్‌లో రూ.280కోట్ల బాండ్స్ నెక్లెస్ రోడ్డులో సీఎం, డెప్యూటీ సీఎం ప్రకటించారు. రెండు రోజుల్లోనే పేమెంట్స్ జరుగుతాయన్నారు. కార్మికులకు బోనస్, ఇతర బెనిఫిట్స్ ఇచ్చే విధంగా ముందుకెళ్తున్నామన్నారు. 21శాతం ఫిట్‌మెంట్ ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని.. దాంతో ప్రతి ఏటా రూ.418.11కోట్ల భారం పడుతుందన్నారు.

ఆర్టీసీ కుటుంబాలు తమకు మద్దతు తెలిపాయన్న మంత్రి.. వారికి అండగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జూన్ ఒకటి నుంచి అమలులోకి వస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత బస్‌లు, బస్టాండులు కళకళలాడుతున్నాయన్నారు. 60శాతం ఉన్న ఆక్యుపెన్సీ వందశాతం దాటుతుంద న్నారు. ఇకపోతే ఆర్టీసీలో నూతన ఉద్యోగ నియామకాలు చేపడుతామని మంత్రి తెలిపారు. మూడువేల బస్సులు కొత్తగా వస్తున్నాయని.. ఎక్కడ కూడా బస్సులు తగ్గించే పరిస్థితి ఉండదన్నారు. సంస్థను ముందుకు తీసుకువెళ్లేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 16 నుంచి పిట్‌మెంట్ 21శాతానికి పెంచేందుకు కృషి చేసిన సీఎం, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. 53,071 మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. భారీ ప్రకటనలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం విలీనంపై పరిశీలిస్తుందన్నారు. బస్సులు పెంచుతున్నామని.. కొత్త రూట్లలో బస్సులు నడపాలని డిమాండ్స్ వస్తున్నాయన్నారు. ప్రభుత్వం, మంత్రిపై కోపం ఉంటే వేరే పద్ధతిలో వెళ్లాలని.. ఆర్టీసీపై విమర్శలు ఆపాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైల్వేలాగా ఆర్టీసీ బస్సులు పని చేస్తున్నాయ న్నారు. ఆర్టీసీని బ్లేమ్ చేయాలని చూస్తున్నారని.. ఆర్టీసీకి మహిళలకు ఉచితంగా ఇస్తుంటే.. ఆటో వాళ్లని రెచ్చగొడుతున్నారన్నారు. ఎవరికి ఏఏ డిపార్ట్‌మెంట్‌లు, ఎన్ని పోస్టులు వస్తున్నాయనేది డీటైల్స్ ఇస్తామన్నారు.

## యూపిలో బిఎస్పీ ఒంటరి పోరు

మొదటిపేజీ తరువాయి..

ఏర్పాటు చేస్తున్నామంటూ తప్పుడు ప్రచారం నడుస్తుందని ÷రైయ్యారు. వార్తలలో కూడా అదే వస్తుందని.. మీడియా తన విశ్వసనీయతను కోల్పోకూడదని సూచించారు. బహుజనుల



ప్రయోజనాల దృష్ట్యా ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని బీఎస్పీ నిర్ణయం తీసుకుందని మాయావతి తెలిపారు. యూపీలో బీజేపీకి ఎంతో బలం ఉందని. అందుకే ప్రత్యర్థి పార్టీలు ప్రజలను గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఈ ఎన్నికల్లో బీఎస్పీ ఒంటరిగానే బరిలోకి దిగాలని నిర్ణయం తీసుకుందని ఈ డెసిషన్ మారదని మాయావతి స్పష్టం చేశారు.

## పాక్ అధ్యక్షుడిగా మరోసారి జర్దారీ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

జర్దారీకి 255 ఓట్లు రాగా.. అతని ప్రత్యర్థికి 119 ఓట్లే వచ్చాయి. దీంతో పాకిస్థాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఆసిఫ్ అలీ జర్దారీ ఎన్నికయ్యారు. 68 ఏళ్ల జర్దారీ పాకిస్థాన్ పీపుల్స్ పార్టీమరియు పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ ఉమ్మడి అభ్యర్థి కాగా, అతని



ప్రత్యర్థి మహమూద్ ఖాన్ అచక్జాయ్ (75) సున్నీ ఇత్తెహాద్ కౌన్సిల్ అభ్యర్థిగా ఉన్నారు. రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం.. జాతీయ అసెంబ్లీ మరియు నాలుగు ప్రావిన్షియల్ అసెంబ్లీలకు కొత్తగా ఎన్నికైన సభ్యుల ఎలక్టోరల్ ద్వారా కొత్త అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. 2008 నుంచి 2013 వరకు అధ్యక్షుడిగా పనిచేసిన జర్దారీ రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి పౌరుడు కూడా ఆయనే. ఆదివారం ఆయన ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది.

## డ్రగ్స్ కేసులో అడ్డంగా దొరికిన సినీ నిర్మాత, అరెస్ట్!

చెన్నై,మార్చి9: రూ.2000 కోట్ల విలువైన డ్రగ్స్ స్మగ్లింగ్ కేసులో తమిళ సినీ నిర్మాత ఒకరు అరెస్ట్ అయ్యారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీలో సెంట్రల్ నార్కోటిక్స్ విభాగం పోలీసులు జరిపిన దాడిలో కోట్ల విలువైన నిషేధిత డ్రగ్స్ దొరికాయి. దీనికి సంబంధించి చెన్నైకి చెందిన ముఖేష్, ముజీపూర్, విల్లుపురం అశోకుమార్‌లను అరెస్టు చేశారు. వారి నుంచి డ్రగ్స్ తయారీకి ఉపయోగించే 50 కిలోల రసాయనాలను స్వాధీనం సైతం చేసుకున్నారు. వాటి అంతర్జాతీయ విలువ రూ.2,000 కోట్లు. ఇక ఈ కేసులో తమిళ సినీ నిర్మాత, డీఎంకే చెన్నై వెస్ట్ జిల్లా కమిటీ డిప్యూటీ ఆర్గనైజర్ జాఫర్ సాదిక్ హస్తం కూడా ఉందని అసలు ఆయనే సూత్రధారి అని ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ ఆరోపణల తర్వాత డీఎంకే నుంచి శాశ్వతంగా బహిష్కరణకు గురయ్యారు. చెన్నై మైలాపూర్ అరులానందం స్ట్రీట్‌లోని ఆయన ఇంటికి వెళ్లిన సెంట్రల్ నార్కోటిక్స్ కంట్రోల్ యూనిట్ అధికారులు జాఫర్ సాదిక్ వ్యక్తిగతంగా హాజరు కావాలని నోటీసును అతికించారు. ఇదే విషయంపై %చీజదీ% డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (ఆపరేషన్స్) జ్ఞానేశ్వర్ సింగ్ మాట్లాడుతూ, సాదిక్ అరెస్టును ధృవీకరించారు.అతను భారతదేశం-ఆస్ట్రేలియా-న్యూజిలాండ్ మాదకద్రవ్యాల అక్రమ రవాణా నెట్‌వర్క్‌కు "కింగ్‌పిన్" అని పేర్కొన్నారు. అయితే గత ఫిబ్రవరి 28న జాఫర్ సాదిక్ హాజరు కావాల్సి ఉండగా.. అప్పటి నుంచి కనిపించకుండా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో జైపూర్‌లో పరారీలో ఉన్న జాఫర్ సాదిక్‌ను అరెస్టు చేసినట్లు ఎన్‌సీపీ అధికారులు ధృవీకరించారు. ఇక ప్రస్తుతం ఎన్సీపీ అధికారులు అతడిని ముమ్మరంగా విచారిస్తున్నట్లు సమాచారం.

ఇదిలా ఉండగా, తమిళనాడు సినీ పరిశ్రమ ప్రముఖులకు కూడా డ్రగ్స్ రవాణా చేస్తున్నట్టు జాఫర్ సాదిక్ అంగీకరించినట్లు ఎన్‌సీపీ అధికారి ఒకరు వెల్లడించారు. జాఫర్ సాదిక్ తమిళనాడు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులతో టచ్‌లో ఉన్నట్లు కూడా వాంగ్మూలం ఇచ్చారని, విచారణ అనంతరం జాఫర్ సాదిక్‌కు రాజకీయాలు, చిత్ర పరిశ్రమ, నిర్మాణ రంగాల్లోని ముఖ్యాంశాలతో సంబంధం ఉన్నట్లు సమాచారం. డ్రగ్స్ అక్రమ రవాణాకు పాల్పడుతున్న సినీ ప్రముఖుల పేర్లు బయటపెట్టినట్టు తెలుస్తోంది. జాఫర్ సాదిక్‌కి బాలీవుడ్ సినీ పరిశ్రమతో కూడా లింక్ ఉందని ఈ కోణంలో కూడా విచారణ కొనసాగుతోందని చెప్పారు.

## మెదక్ ఎంపిగా కెసిఆర్ పోటీ ఖాయమా?

మొదటిపేజీ తరువాయి..



మెదక్ పార్లమెంట్ పరిధిలో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా, అందులో కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక్క సీట్ మాత్రమే గల్చుకుంది. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇక్కడ ఉన్న కార్యకర్తలు నూతనోత్సాహంతో పనిచేయాలని తహతహలాడుతున్నారు. ఇతర పార్టీల నేతలు జిల్లాలోనే ఉంటూ.. కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ, నిత్యం జనాల్లో ఉంటుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం వారి కార్యకర్తలకు కూడా సరిగ్గా అందుబాటులోకి రావడం లేదట. అయితే అభ్యర్థిని ప్రకటిస్తే జోరు పెరిగే అవకాశం ఉంది.కెసిఆర్ రంగంలో ఉంటే బలమైన అభ్యర్థి ఎవరు అవుతారన్న చర్చ ఇప్పుడు ప్రధానంగా మారింది.

## రామేశ్వరం పేలుడు కేసు

### నిందితుడి కొత్త ఫోటోలు విడుదల

బెంగళూరు,మార్చి9: సంచలనం సృష్టించిన బెంగళూరు రామేశ్వరం కేఫ్ బ్లాస్ట్ కేసులో నిందితుడి కొత్త ఫోటోలను దర్యాప్తు సంస్థ నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎన్‌ఐఎ శనివారంనాడు విడుదల చేసింది. మార్చి 1న జరిగిన ఈ పేలుడులో సుమారు 10 మంది గాయపడ్డారు. 3వ తేదీన కేసు దర్యాప్తును ఎన్‌ఐఏ చేపట్టింది. కేఫ్‌లో పేలుడు జరిగిన సుమారు ఒక గంటకు నిందితుడు ఒక బస్సు ఎక్కుతుండటం సీసీటీవీ ఫుటేజ్‌లో గుర్తించారు. టైమ్‌స్టాంప్ మధ్యాహ్నం 2.03 గంటలుగా వీడియోలో ఉండగా, 12.56 గంటలకు కేఫ్‌లో పేలుడు జరిగింది. అనుమానితుడు టీ-షర్ట్, టోపీ, ఫేస్ మాస్క్ వేసుకుని కనిపించాడు.

కాగా, అదే రోజుమరో ఫుటేజిలో రాత్రి 9 గంటల ప్రాంతంలో ఒక బస్సు స్టేషన్ లోపల అతను తిరుగుతున్నట్టుగా ఉంది. అనుమానితుడికి సంబంధించి సమాచారం తమకు తెలియజేస్తే రూ.10 లక్షలు రివార్డుగా ఇస్తామని కూడా ఎన్‌ఐఏ ప్రకటించింది. సమాచారం ఇచ్చిన వ్యక్తి పేరును గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చింది. కేసు విచారణలో ఎన్‌ఐఏకు బెంగళూరు పోలీస్ సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ సహకారం అందిస్తోంది. విచారణలో భాగంగా బల్లారి జిల్లాలోని కౌల్ బజార్‌లో ఒక బట్టల వ్యాపారిని, నిషేధిత పాపుల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)కు చెందిన మరో వ్యక్తిని ఎన్‌ఐఏ టీమ్ ఇంతవరకూ అరెస్టు చేసింది. ఎన్‌ఐఏ సమాచారం ప్రకారం, పేలుడు ఘటనకు పాల్పడిన నిందితుడు తన పని ముగియగానే బస్సులో తుమకూరు, బళ్లారి, బీదర్, భత్కల్ సహా పలు ప్రాంతాల్లో బస్సుల్లో తిరిగాడని, విచారణకు దొరక్కుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు తన ఆహార్యంలో మార్పులు చేసుకున్నాడని తెలుస్తోంది. కాగా, పేలుడు ఘటన అనంతరం మూతపడిన రామేశ్వరం కేఫ్ శనివారం తిరిగి తెరుచుకుంది. ఈసారి కేఫ్ వద్ద భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎంట్రన్స్ వద్ద మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేశారు. హ్యాండ్‌హెల్డ్ డిటెక్టర్లతో కస్టమర్లను తనిఖీ చేసి లోపలకు పంపుతున్నారు. తమ బ్రాంచీల్లోని సెక్యూరిటీ గార్డులకు శిక్షణ ఇచ్చేందుకు మాజీసైనికులతో ప్రత్యేక ప్యానల్ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నట్టు రామేశ్వరం కేఫ్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు రాఘవేంద్రరావు తెలిపారు.

## తెలంగాణలో పలు రూట్లలో పెరిగిన స్టాపులు

హైదరాబాద్,మార్చి9: తెలంగాణలో ప్రయాణికులకు రైల్వే శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. పలు రైళ్లకు 14 స్టేషన్లలో అదనపు స్టాపులు కల్పించింది. తన విజ్ఞప్తి మేరకు ఈ స్టాపులు ఇచ్చిందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. సికింద్రాబాద్, హైదరాబాద్, గుంటూరు రైల్వే డివిజన్ల పరిధిలో నడిచే పలు రైళ్లకు తెలంగాణలోని 14 స్టేషన్లలో అదనపు స్టాపేజీలు వచ్చాయని.. అందులో సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోనే 9 స్టేషన్లు ఉన్నాయని తెలిపారు.

## రాహుల్‌ని ప్రధాని చేయడమే సోనియాగాంధీ లక్ష్యం

### కాంగ్రెస్ పేదలకు చేసిందేం లేదు

### కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపణ



పాట్నా,మార్చి9:

కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు తమ కుటుంబాల ప్రయోజనాల కోసమే పనిచేశారని, పేదల కోసం ఏం చేసింది లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం ఆరోపించారు. పాట్నాలోని పాలిగంజ్ ప్రాంతంలో జరిగిన ఓబీసీ మోర్చా ర్యాలీలో ఆయన ప్రసంగించారు. పేదలకు మేలు చేసింద కేవలం ప్రధాని నరేంద్రమోడీ, బీజేపీ మాత్రమే అని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎల్లప్పుడూ వారి కుటుంబాలను జాగ్రత్తగా చూసుకున్నారని, వెనకబడిన ప్రజల పేరుతో లాలూ ప్రసాద్ యాదవ్ కూడా తన కుటుంబం కోసమే జీవితమంతా జీవించారని ఆరోపించారు. సోనియా గాంధీ ఏకైక లక్ష్యం తన కుమారుడు రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే అని అన్నారు. పేదల నుంచి భూములు లాక్కున్న వారిపై ప్రభుత్వం త్వరలో కమిటీ వేసి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వెనకబడిన వర్గాల, పేదల భూములను లాలూ ప్రసాద్ లాక్కున్నాడని, బీహార్‌లో మళ్లీ డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడిందని ల్యాండ్ మాఫియాపై మా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీ ఎక్కువ కాలం అధికారంలో ఉన్నప్పటికీ సీనియర్ నేత కర్పూరీ ఠాకూర్‌కి తగిన గౌరవం ఇవ్వలేదని షా విమర్శించారు. ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది ప్రధాని మోడీ అని చెప్పారు.

## గుండెపోటుతో సెకండ్ క్లాస్ విద్యార్థి మృతి

ఫిరోజాబాద్,మార్చి9: ఈ మధ్య ఎన్నడూ లేని విధంగా చావు కబుర్లు వినాల్సి వస్తోంది. చిన్న వయసులోనే నిండు నూరేళ్లు నిండిపోతున్నాయి. ఇంతక ముందు ఇలాంటి వార్తలు ఎప్పుడూ కానరాలేదు. కానీ ఈ మధ్య అన్ని ఇలాంటి వార్తలే వినాల్సి వస్తోంది. చిన్న వయసులోనే గుండెపోటులు రావడమేంటో అర్థం కావడం లేదు. హఠాత్తు మరణాలు కన్నపేగుకు కడుపుకోత మిగిలిస్తున్నాయి. పట్టుమని పదేళ్లు కూడా లేవు. కానీ ఓ విద్యార్థి స్కూల్ ఆవరణలోనే కుప్పకూలి ప్రాణాలు వదిలాడు. ఈ ఘోర విషాదం ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజాబాద్‌లో చోటుచేసుకుంది. ఫిరోజాబాద్‌లో హన్స్ వాహిని పాఠశాలలో శనివారం మధ్యాహ్నం భోజన సమయంలో విద్యార్థులంతా సంతోషంగా స్కూల్ ఆవరణలో ఆడుకుంటున్నారు. అంతే ఉన్నట్టుండి రెండో తరగతి చదువుతున్న చంద్రకాంత్ (8) అనే బాలుడు కుప్పకూలిపోయాడు. తోటి స్నేహితులు పైకి లేపే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే ఆ చిన్నారి ప్రాణాలు వదిలేశాడు. ఈ ఘటన పాఠశాలలోని సీసీటీవీ కెమెరాలో రికార్డైంది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. చంద్రకాంత్ పరిగెత్తుతుండగా అకస్మాత్తుగా పడిపోయాడు.. సహా విద్యార్థులు లేపే ప్రయత్నం చేసినా లేవలేదు. స్కూల్ టీచర్లు వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. అతని మరణానికి కచ్చితమైన కారణం తెలియనప్పటికీ.. గుండెపోటుగా తెలుస్తోంది. చిన్నారి ఆకస్మిక మృతితో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరు విలపించారు. ఇదిలా ఉంటే వీడియో చూస్తుంటే.. సమయం మిట్ట మధ్యాహ్నం కావడం.. పైగా వేసవి కాలం. సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఆ సమయంలో చిన్న పిల్లలంతా ఆడుకుంటున్నారు. వడదెబ్బ తగిలి స్పృప తప్పిపడిపోయినట్లుగా విజువల్స్‌లో స్పష్టంగా కనబడుతుంది. వాస్తవానికి ఆ సమయంలో విద్యార్థులను ఆడుకోనివ్వకూడదు. కానీ భగభగమండే ఎండలో ఆడుకోవడంతో ఎండ వేడిమికి స్పృహ కోల్పోయాడు. చిన్న వయసులో తల్లికి కడుపుకోత మిగిల్చి వెళ్లిపోయాడు. ఇకనైనా మధ్యాహ్న సమయాల్లో పిల్లల్ని ఎండల్లో ఆడనివ్వకుండా చూస్తే బాగుంటుందని నెటిజన్లు కోరుతున్నారు.

## కులాంతర వివాహం చేసుకుందని సోదరి భర్త దారుణహత్య

బిజ్నోర్,మార్చి9: సోదరి కులాంతర వివాహం చేసుకుందని పగ పెంచుకున్న వ్యక్తి, ఆమె భర్తను కాల్చి చంపాడు. ఈ ఘటన ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని బిజ్నోర్‌లో చోటు చేసుకుంది.ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు శనివారం తెలిపారు. బిజ్నోర్‌లోని చాంద్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మీరాపూర్ ఖాదర్ గ్రామంలో నిన్న రాత్రి హత్య జరిగింది. బాధితుడిని చాంద్‌పూర్‌లో నివాసం ఉంటున్న బ్రజేష్ సింగ్‌గా గుర్తించారు.బ్రజేష్ సింగ్ అదే గ్రామానికి చెందిన దివ్యని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరి వివాహాన్ని దివ్య కుటుంబం అంగీకరించలేదు. దీంతో ఇద్దరు పారిపోయారు. బ్రజేష్‌తో దివ్య సోదరుడు లవ్‌సిత్ స్నేహంగా ఉండేవాడు. అయితే, తన సోదరిని వివాహం చేసుకోవడంతో అతనిపై పగ పెంచుకున్నాడు. దివ్య కుటుంబం జనవరి 5, 2023న చాంద్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఈ విషయమై కేసు కూడా నమోదు చేసింది. పెళ్లి తర్వాత చాలా నెలలుగా గ్రామానికి దూరంగా ఉన్న ఈ జంట, ఇటీవల తిరిగి గ్రామానికి వచ్చింది. శుక్రవారం రాత్రి బ్రజేష్ ఒంటరిగా కనిపించడంతో లవ్‌సిత్, అతని సహచరులు అతడిని కాల్చి చంపారు. బ్రజేష్ షెడ్యూల్డ్ కులానికి చెందిన వాడు కాగా, దివ్య ఓ సైనీ అని, ఇరువురు ఏడాది క్రితం వివాహం చేసుకున్నారని, దీంతో ఇరు కుటుంబాల మధ్య ఉద్రిక్తత పెరిగిందని ఎస్పీ నీరజ్ కుమార్ జాదౌన్ తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు లవ్‌సిత్‌ని అరెస్ట్ చేయగా, అతని సహచరుల కోసం గాలిస్తున్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి మరో భారీ షాక్

## బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకోనున్న బిఆర్ఎస్ మాజీ ఎంపీలు

## ఈ నెల 12న ముహూర్తం ఫిక్స్

## 17 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా బిజెపి పక్కా ప్లాన్




ఆదిలాబాద్ బ్యూరో మార్చి 9, (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక పార్ల మెంటు ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుపే లక్ష్యంగా బిజెపి పావులు కదుపుతోంది. తెలం గాణ రాష్ట్రంలో ఉన్న 17 ఎంపీ స్థానాలు కైవసం చేసుకోవడం కోసం పక్కా ప్రణాళికతో ముం దుకు వెళ్తోంది. సమగ్ర సర్వేలు, విచారణలు జరిపి గెలుపు గుర్రాలను రంగంలోకి దింపేంటదుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇటీ వల వెలువరించిన తొలి జాబితాలో తొమ్మిది మంది ఎంపీ అభ్యర్థులను ప్రఖటించిన బిజె పి రెండో జాబితాను సైతం ప్రఖ టించేందుకు సిద్ధం చేసింది. ఇం దులో కొందరు ఇతర పార్టీల కు నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇది వరకు పలువురు బి ఆర్ ఎస్ ఎంపీలు బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పటికే బి ఆర్ఎస్ పార్టీ ఎంపీలు భారతీ య జనతా పార్టీలో చేరి కాషా యం కండువాని కప్పుకున్న కొందరికి టికెట్ లు కూడా ఖా యం అయ్యాయి. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ నుంచి బిజెపి పార్టీలో చేరి ఎంపీ టికెట్ సైతం తీసుకున్న వారిలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు (బిబి పాటిల్) భీంరావ్ బస్వంత్ రావు పాటిల్, భువనగిరి పార్ల మెంట్ నుంచి బూరనర్సయ్య గౌడ్, నాగర్ కర్నూల్ నుంచి మాజీ ఎస్సీ కమిషన్ చైర్మన్ పోత గంటి రాములు కొడుకు అయిన పోత గంటి భరత్ కు ఇప్పటికే బిజెపి టికెట్ లు ఖ రారు చేస్తూ ఎంపీ అభ్యర్థుల ను ప్రకటించింది. మరికొన్ని స్థానాల్లో మంచి బలమైన అ భ్యర్థుల కోసం అన్వేషిస్తోంది. రాష్ట్రంలోని కొన్ని పార్లమెంట్ స్థానాల్లో బలమైన అభ్యర్థుల రాక కోసం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం వేచి చూస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలలో బలమైన ప్రజా ఆదరణ కలిగిన వ్యక్తులను అధిష్టానం గుర్తించి ఇప్పటికే 9 మంది కి ఎంపీ టికె ట్లు కేటాయించింది. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలహీ నంగా ఉన్న పార్లమెంట్ నియో జకవర్గలైనా వరంగల్, పెద్దపల్లి, నల్లగొండ, మహబూబాబాద్, ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గలలో బలమైన నాయకత్వం లేకపోవడం వల్ల ఆ పార్టీ మల్ల గుల్లాలు పడుతుంది. ఎట్టి పరి స్థితిలో ఈ ఐదు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి బలమై న ప్రజా ఆదరణ ప్రజలలో పలు కుబడి సామాజికం గా, ఆర్థికంగా బలపడిన వ్యక్తులను, ఇతర పార్టీలలో బల పడి, అసంతృప్తి ఉన్న నాయకులను బిజెపి పార్టీ లో చేర్చుకొని వారికి టికెట్ లు ఇచ్చి గెలిపించు కోవాలనే ఆలో చనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కొంత మంది పార్టీలో చేరడానికి సుముకత వ్యక్తం చే సినట్టు తెలిసింది. వరంగల్ జిల్లా మెహబూబాబాద్ పార్ల మెంట్ నియోజకవర్గం నుంచి బలమైన నేతగా పేరున్న సీతా రాం నాయక్ ని బిజెపి అధిష్టా నం మహబూ బాబాద్ పార్ల మెంటు నియోజకవర్గం నుంచి టికెట్ ఇవ్వడానికి సిద్ధం కావ డంతో సీతారాం నాయక్ బిజె పి తీర్థం పుచ్చుకున్నారు. సీతా రాం నాయక్ 2014 సంవత్సరంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హ యంలో 5 సంవత్సరాలు ఎంపీ గా పని చేశారు. అనంతరం సీ తారాం నాయక్ సేవలను గుర్తించిన మాజీ ముఖ్యమంత్రి కేసీ ఆర్ తన ప్రభుత్వ హాయంలో క్యాబినెట్ హెూదాలో ఢిల్లీలో బి ఆర్ఎస్ ప్రభుత్వ కేంద్ర సలహా దారునిగా నియమకం చేసింది. ఈసారి ఆయనకు మహబూబా బాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి టికెట్ వచ్చే ఆశ లేక పోవడంతో ఈ విషయం తెలు సుకున్న బిజెపి రాష్ట్ర నాయకు లు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీతారాం నాయక్ ఇంటికి వెళ్లి బిజెపిలో పార్టీలు చేరాలని, మీ కోసం పార్టీ తలుపులు తెరిచి ఉన్నాయని, మీరు ఎప్పుడైనా రావచ్చు అని, తొందరలో వస్తే మీకే మహబూబాబాద్ ఎంపి టికెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. సీతా రాం నాయక త్వరలో బిజెపిలో చేరి మహబూబాబాద్ పార్ల మెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేయడం ఖరారు అయిన ట్లు సమాచారం. వరంగల్ నుంచి మాజీ ఐపీఎస్ అధికారి కృష్ణ పేరు ఖరారు చేసి నట్లు అధిష్టానం అధికారికంగా ప్రక టించవలసి ఉంది.

పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం నుంచి ఆర్థికంగా బలమైన పార్టీ అభ్యర్థి గురించి అన్వేషి స్తుంది. ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గం నుంచి మాజీ ముఖ్య మం త్రి జలగం వెంగళ రావు కొడుకు జలగం వెంకట్రా వు ఖమ్మం ని యోజవర్గంలో ఆర్థికంగా, రాజ కీయంగా ప్రజలలో మంచి పలు కుబడి ఉన్న వ్యక్తి కావడం, గ తంలో అయన ఎంపీగా పోటీ చేసిన అనుభవం గత ఎన్నికల్లో పార్టీ నుంచి పోటీ చేసి ఓడి పో యిన వ్యక్తి కావడంతో ఖమ్మం పార్లమెంట్ నియోజ కవర్గం నుం చి భారతీయ జనతా పార్టీ ఎం పీ అభ్యర్థిగా జలగం వెంకట్రావును బిజెపి పార్టీలోకి రావాలని బిజెపి అధిష్టానం పిలుపు ఇచ్చి నట్టు తెలిసింది. దీనికి జలగం వెంకట్రావు కూడా బిజెపి పార్టీ లో చేరి ఎంపీగా పోటీ చేయడానికి ముందుకు వచ్చినట్టు స మాచారం. నల్ల గొండ పార్ల మెం ట్ నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థి కోసం అధిష్టానం ఈ రెండు రోజులలో నిర్ణయం తీసు కో నున్నట్లు తెలిసింది. ఇక ఎస్టి ని యోజకవర్గమైన ఆదిలా బాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుం చి గత పార్ల మెంట్ ఎన్నికల్లో ఎంపీగా గెలుపొందిన సోయం బాపూ రావుకు ఈసారి ఎంపీ టి కెట్ ఇవ్వడానికి అధిష్టానం వి ముఖత వ్యక్తం చేసినట్లు తెలి సింది. ఈసారి ఎట్టి పరిస్థితుల్లో ఎస్టి పార్లమెంట్ నియోజక వర్గ మైన ఆదిలాబాద్ నుంచి అదే సామాజిక వర్గానికి చెందిన అ భ్యర్థి అయిన మాజీ మంత్రి బి ఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీ గోడం నగేష్ రాజకీయాలలో ప్ర త్యక్షంగా, పరో క్షంగా సుదీర్ఘ కా లంగా 30 సంవత్సరాల రాజకీ య అనుభవం ఉండడం వల్ల భారతీయ జనతా పార్టీలో చే ర్చుకొని ఆదిలాబాద్ ఎస్టి పార్ల మెంట్ నియోజకవర్గం నుంచి బిజెపి టికెట్ కేటాయించి ఆది లాబాద్ నియోజ కవర్గాన్ని మ ళ్ళీ భారతీయ జనతా పార్టీ తమ ఖాతాలో వేసుకోవాలని ఆలోచనలో ఉన్నట్టు తెలిసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆదిలా బాద్ పార్లమెంట్ నియోజక వర్గం లో ఏడు శాసనసభ స్థా నాలు ఉండంగా నాలుగు స్థా నాలు ఆదిలాబాద్, సిర్పూర్ (టి), నిర్మల్, ముధోల్, ఈ నా లుగు శాసనసభ నియోజక వర్గాలలో భారతీయ జనతా పార్టీకి చెందిన పాయల శంకర్, పాల్వాయి హరీష్ బాబు, ఏలే టి మహేశ్వ ర్ రెడ్డి, పవర్ రా మారావు పటేల్ లు ఎమ్మెల్యే లుగా ఎన్నికయ్యారు. దీంతో అధిష్టానం కూడా ఆచీతూచి అడుగు వేస్తూ నలుగురు ఎమ్మెల్యేలా సహకారంతో ఈసారి భారీ మెజార్టీతో బిజెపి ఎంపీ అ భ్యర్థిని గెలిపించాలని ప్రణాళిక రూపొందించింది. వచ్చే రెండు రోజులలో గోడం నాగేష్ కు బిజె పి అధిష్టానం ఆదిలాబాద్ నుం చి ఎంపీ టికెట్ ఖరారు చేసే అవకాశం ఉందని సమాచారం. దీనికి ఎంపీ నగేష్ కూడా బిజెపి పార్టీ కండువా కప్పుకుని ఆది లాబాద్ నుంచి భారతీయ జన తా పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి సుముఖంగా ఉన్నట్టు సమాచారం. మిగతా రాష్ట్రం లోని మొదటి జాబితాలో ఇప్ప టికే భారతీయ జనతా పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేయను న్న 9 మంది ఎంపీ అభ్యర్థుల ను భారతీయ జనతా పార్టీ ప్రక టించిన విషయం విధితమే. కరీంనగర్ నుంచి సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్, నిజామాబాద్ సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అరవిం ద్, సికింద్రాబాద్ సిట్టింగ్ ఎంపీ జి. కిషన్ రెడ్డి లను ప్రకటించిం ది. ఇదిలా ఉండగా జహీరాబా ద్ నుంచి సిట్టింగ్ ఎంపీ బిఆర్ ఎస్ పార్టీ నుంచి బిజెపి లోకి రావడం తో బీబీ పాటిల్ కు ఖరారు చేసింది. మెదక్ నుంచి రఘునందన్ రావు, మల్కాజ్గిరి నుంచి మాజీ మంత్రి ఈటెల రాజేందర్, భువనగిరి నుంచి బూర నర్సయ్య గౌడ్, నాగర్ కర్నూల్ నుంచి పోతా గంటి భరత్ ను, మహబూబ్ నగర్ ఎంపీ మాజీ మంత్రి, బిజెపి ఉపాధ్యక్షురాలు అయిన డికె అరుణకు, చేవెళ్ల నుంచి అభ్య ర్థిగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి, హైద రాబాద్ పాతబస్తీ నుంచి ఎంపీ అభ్యర్థిగా మాధవి లతను ఇ ప్పటికే కేంద్ర అధిష్టానం ఎంపీ అభ్యర్థులుగా ప్రకటించింది. రాష్ట్రంలో ఎస్సీ సామాజిక ని యోజకవర్గా లైన నాగర్ కర్నూ ల్, వరంగల్, పెద్దపల్లి, ఈ ని యోజకవర్గాల నుంచి ఇప్పటికే నాగర్ కర్నూల్, వరంగల్ ని యోజకవర్గం నుంచి ఎంపీ అ భ్యర్థులను బిజెపి ఖరారు చే సింది. మిగిలిన ఒకే ఒకటి పెద్ద పల్లి నుంచి మాదిగ సామాజిక వర్గానికి చెందిన మాదిగ రిజర్వే షన్ పోరాట సమితి (ఎమ్మార్పీ ఎస్ ) వ్యవస్థాపక అధ్యక్షులు మాదిగ సామాజిక వర్గానికి చెందిన మందకృష్ణ మాదిగను పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేయాలని అధిష్టానం కో రింది. కానీ మందకృష్ణ మాదిగ దానికి, ఎంపీగా పోటీ చేయడా నికి అంత ఆసక్తిగా చూపక పో వడంతో. అయన ను స్టార్ కాంపెయిన్ గా రాష్ట్రంలోని 17 పార్లమెంటు నియోజక వర్గాల లో పార్టీ ప్రచారం కోసం ఉప యోగించుకోవాలని, భారతీయ జనతా పార్టీ అధికారంలో తీసు కురావడమే లక్ష్యంతో ఆయన ను పార్టీ ప్రచారం కోసం ఉప యోగించుకోవాలని రాష్ట్ర కేంద్ర నాయకులు ఆలోచనలో ఉన్న ట్టు తెలిసింది. ఈ రెండు, మూ డు రోజులలో బిఆర్ఎస్ పార్టీ తరఫునుంచి మరి కొంతమంది నాయకులు కూడా బిజెపి పార్టీ లో చెరే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నెల 12 కేంద్ర మంత్రి అమిత్ షా హైదరాబాద్ కు రానున్నారు. అమిత్ షా ఆద్వర్యంలో కొందరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిజెపి తీర్థం పుచ్చుకు నేందుకు సిద్ధం చేసు కున్నట్లు సమాచారం.

## ప్రజా జ్యోతి కథనానికి స్పందన

### స్పందించిన ఆర్టీసీ అధికారులు



నేరడిగొండ మార్చి 9 (ప్రజాజ్యోతి) : శనివారం ప్రచురితమైన ఆరుబయట ప్రయాణికులు ప్రయాణ ప్రాంగణంలో టిఫిన్ సెంటర్లు అనే కథనానికి స్పందించిన ఆర్టీసీ అధికారులు బోథ్ కంట్రోలర్ రాజేశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో వాంకిడి గ్రామానికి వెళ్లి వీడిసి సభ్యులతో, టిఫిన్ సెంటర్లు నడుపుతున్న వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బస్ స్టాప్ లో




ఎటువంటి వ్యాపారాలు చేయ రాదు అని హెచ్చరించారు, అనంతరం వ్యాపారస్తులను ఇంకో స్థలంలో వ్యాపారాలు చేసుకోవాలని, వీడీసీ సభ్యులకు చెప్పడం జరిగిందని పేర్కొన్నారు, రెండు రోజుల్లో బస్టాండ్ ఆవరణలో జరుగుతున్న వ్యాపారాలను ఖాళీ చేయాలని ఖాళీ చేయని యడల తగిన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించడం జరిగిందని, ఈ



సమావేశంలో ఆర్టీసీ సిబ్బంది, వాంకిడి విడిసి సభ్యులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

## శ్రీ ఓంకారేశ్వర భక్తబృందం చే పాకాల ఫౌండేషన్ చైర్మన్ పాకాల రామచందర్ కి సన్మానం



నిర్మల్ మార్చ్ 9 ( ప్రజాజ్యోతి)

నిర్మల్ జిల్లా కేంద్రంలో వెంకటాద్రి పేటలోని అతి పురాతనమైన మహిమాన్వితమైన శ్రీ ఓంకారేశ్వర శివాలయం భక్త బృందం నిర్మల్ జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులైన పాకాల రామచందర్ ని ఆహ్వానించి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పాకాల రామచందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధర్మస్థాపనకై తమ వంతు కృషి చేయాలని ధర్మకార్యాలు చేయాలని, ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటూ సహాయ సహకారాలు అందిస్తానని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూన సుభాష్, లక్కాకుల రాములు, కూన ఈశ్వర్, అనుముల భాస్కర్, కూన చంద్రకాంత్ ,ఎలిశెట్టి రంజిత్, కూన శ్రీకాంత్, గొజ్జం బంటి, దశరథ్, చుక్క సాయి ప్రభాకర్ గౌడ్ తదితర వెంకటాద్రి పేట ఓంకారేశ్వర భక్త బృందం వారు పాల్గొన్నారు.

## శివాలయంలో శివుడుని దర్శించుకున్న ఆమ్ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్



నిర్మల్ మార్చ్ 9 ( ప్రజాజ్యోతి )

శనివారం రోజు నిర్మల్ జిల్లా రత్నాపూర్ కాండ్లీ గ్రామంలో ఉన్నటువంటి శివాలయం ప్రారంభం జరిగింది. ప్రారంభోత్సవానికి ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ శివుడుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ మాట్లాడుతూ గుడి ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించినందుకు చాలా సంతోషంగా ఉంది కులమతా బేధాలు ఏమీ లేవని గ్రామ పెద్దలు నాతో విషయాలు చెప్పారు కులాలు మతాలు వేరైనా మనసు ఒకటే అని నిర్మించబడింది ఈరోజు గ్రామ పెద్దలు జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు దేవుని ఆశీస్సులు ఉంటాయని పేర్కొన్నారు భవిష్యత్తులో పార్టీ నిర్మల్ జిల్లాలో పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని దీవించారు శివరాత్రి నిన్ననే ఉంటది ప్రజల జీవితాలు వెలుగులు నింపాలంటే ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో వస్తేనే ప్రజల యొక్క సమస్యలు తీరుతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ సోఫీ, ఇమ్రాన్, విద్యార్థి విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శీతల్కర్ అరవింద్ గ్రామ ప్రజలు పలువురు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పట్ల మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నాం.

### జిల్లా మహాసభల్లో టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ లచ్చిరాం.



నిర్మల్ మార్చ్ 9 ( ప్రజాజ్యోతి )

ఉద్యోగుల పట్ల మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు ఖండిస్తు న్నామని, ఉద్యోగులకు క్షమాపణలు చెప్పాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యా య ఫెడరేషన్ (టి యు టి ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ లచ్చిరాం డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జరిగిన జిల్లా మహాసభల్లో




వీరు మాట్లాడుతూ ప్రభుత్వం చొరవ తీసుకొని టెట్ సమస్యను వెంటనే పరిష్కరించాలని టెట్ నోటి ఫికేషన్ ఇస్తూ టెట్ లేకుండా ఉపాధ్యాయ పదోన్నతులను ఇవ్వాలని మధ్య లో ఆగిపోయిన పదోన్నతులు బదిలీల షెడ్యూల్ పునరుద్ధరించాలని, వెం టనే పదోన్నతులు, బదిలీలను చేపట్టాలని, జిల్లా కేంద్రంలోని పండిత పిఈటి పోస్టులు అప్డేట్ చేసినప్ప టికీ గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పదోన్న తుల ప్రక్రియకు ఆటంకాలు ఏర్పడ్డా యని వెంటనే ఈ పోస్టులకు పదోన్న తులు కల్పించాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పటిష్టవంతమైన హెల్త్ స్కీమును అమలు చేయాలని, ఎయిడెడ్, మోడల్ స్కూల్, గురుకుల,కేజీబీవీ, యు ఆర్ఎస్ ఉపాధ్యాయులకు కూడా ఆరోగ్య కార్డులను మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న మూడు డీఏలను ఎన్నికల కోడ్ వచ్చే లోపు విడుదల చేయాలని, 40 శాతం ఫిట్మెంట్తో 6 నెలల లోపు పిఆర్సిని అమలు చేయా లని, 317 జీవో వల్ల నష్టపోయిన బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, జిపిఎఫ్, టీఎస్జిఎల్ఐ పిఆర్సి బకాయిలు, సరెండర్ తదితర పెండింగ్ బిల్లులను వెంటనే మం జూరు చేయాలని, డీఎస్సీ నియామకాలు ఆలస్యమయ్యే పక్షంలో విద్యా వాలంటీర్లను నియమించాలని, పాఠశాల ల్లో పరిశుభ్రత నిమిత్తం స్కావె ంజర్లను పునర్ నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరము అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయు లను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మురళి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ.లక్ష్మీ ప్రసా ద్ రెడ్డి, తోడిశెట్టి రవికాంత్, రాష్ట్ర నాయకులు తోట గంగా ధర్ జిల్లా కోశాధికారి పోల ధర్మరాజ్, జిల్లా గౌర వాధ్యక్షులు ముస్కు పర మేశ్వర్ రెడ్డి నాయకులు వై. వెంకటరమణారెడ్డి, ప్రేమ్ సాగర్, శివరాణి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సమ్మేళన సభను విజయవంతం చేయండి



నేరడిగొండ మార్చ్ 9( ప్రజాజ్యోతి) : శనివారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో, ఈనెల 12న జరిగే బిజెపి సమ్మేళన సభ సన్నాహాక సమావేశంలో,పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, మాట్లాడుతూ సికింద్రాబాద్ లోని ఇంపీరియల్ గార్డెన్ లో జరిగే బిజెపి సమ్మేళన సభకు ముఖ్య అతిథులుగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా సమక్షంలో జరగబోయే సభకు బూత్ స్థాయి కార్యకర్త నుండి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు, అదిలాబాద్ జిల్లా నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హీరసింగ్, ప్రధాన కార్యదర్శులు సాబ్లె సంతోష్ సింగ్, మండల నాయకులు ప్రశాంత్, లింగంపల్లి సురేష్, ప్రవీణ్, మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం



రామకృష్ణాపూర్, మార్చి 09, (ప్రజాజ్యోతి):

రామకృష్ణాపూర్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలో శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం బిల్వార్చన, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పంచామృతాభిషేకాలు, లింగోద్భవకాలంలో అభిషేకాల ప్రత్యేక పూజలను నిర్వహించారు. సాయంత్రం ప్రధాన అర్చకులు అంబా ప్రసాద్ నేతృత్వంలో శివపార్వతుల కళ్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం చిన్నారులు చేసిన సాహిత్య నృత్యాలు, సాంస్కృత కార్యక్రమాలు భక్తులను ప్రత్యేకంగా అలరించాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివార్లను దర్శించుకోని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తుల జాగరణ కోసం సింగరేణి కమ్యూనికేషన్ సెల్ ఏర్పాటుచేసిన భక్తి భజన పాటలను ఆలాపించడంతో రామాలయం ప్రాంగణమంతా శివనామస్మరణతో మారు మోగిపోయింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చిలుముల కొమరయ్య, ప్రచార కార్యదర్శులు దండు సదానందం, కుమ్మం సురేందర్, ఉపాధ్యక్షుడు గుజ్జ కిరణ్ కుమార్, కోశాధికారి కంది మహేందర్ బాబు, సహాయ కార్యదర్శి జాడి సతీష్, కార్యవర్గ సభ్యుడు బూతగడ్డ రమేష్, స్థానిక కౌన్సిలర్ జాడి శ్రీనివాస్, సరస్వతి దేవాలయం ఫౌండర్ కటుకూరి వెంకటేష్, బిఆర్ఎస్ పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య, మందమర్రి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేముల హరిప్రసాద్‌కు ఘన సన్మానం

రామకృష్ణాపూర్, మార్చి 09, (ప్రజాజ్యోతి):

మహా శివరాత్రి పర్వదినాన విశ్వ హిందు పరిషత్ జిల్లా నాయకులు వేముల హరిప్రసాద్ కు రామకృష్ణాపూర్ కోదండ రామాలయం కమిటీ వారిచే ఘన సన్మానం చేయడం జరిగింది.రామ మందిరం నిర్మాణం అయోధ్యలో జరిగిన సందర్భంగా దేశ ప్రజలకు ఆ సంతోషాన్ని పంచే కార్యక్రమంలో భాగంగా భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశంలో ఉండే ప్రతి ఇంటికి అక్షింతల కార్యక్రమాన్ని గడప గడపకు చేపట్టిన సందర్భాన్ని రామకృష్ణాపూర్ లో విజయవంతం చేసిన శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ మంచిర్యాల జిల్లా సహ సంయోజక్ వేముల హరిప్రసాద్ ను కోదండ రామాలయం ప్రాంగణంలో శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అంబా ప్రసాద్, రామకృష్ణ, రాజేందర్ వేద పండితుల మంత్రోచ్చారానల నడుమ శాలువాతో సన్మానం చేయడం జరిగింది. అనంతరం విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు మాట్లాడుతూ హిందువుల ఐక్యమత్యమే మహా బలమని భూమి ఉద్భవించిన నుండి సనాతన భారత సంస్కృ తి సాంప్రదాయాలే మొదటగా వాడుకలో ఉన్నదని హిందు వుగా జీవించాలంటే నుదుటిన బొట్టు, ఇంటిపై ఆయన కాషాయం జెండా, పెట్టాలని సూచించారు. ప్రతి హిందువు నోటా జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ పలకాలని అన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ కోదం డ రామాలయం కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆలయం అభివృద్ధికి విరాళం

కడెం, మార్చి 9, (ప్రజాజ్యోతి)

మండలంలోని లింగాపూర్ శ్రీ రాజరాజేశ్వర ఆలయ అభివృ ద్ధి కార్యక్రమాల కోసం లింగాపూర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసో సియేషన్ (ఎల్ఈడబ్ల్యుఏ) రూ 15 వేలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దానవేణి మల్లేష్, అధ్యక్షులు బొమ్మిడి మహేశ్వర్, కుర్ర దజ్జు యాదవ్, ఉప్పులూ టి గంగారం, తుమ్మ నరేష్, కుర్ర గంగాధర్, మాదాసు రాకేష్, తుమ్మ నవీన్, ఉప్పు లూటి నరేష్, ఆలయ కమిటీ అధ్యక్షులు బోదాసు చిన్నరాజన్న, స్వామి, లక్ష్మణ్, రాజేం ధర్ తదితరులు పాల్గొన్నారు.



టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో అక్రమంగా

## ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి09 :

నారాయణపేట జిల్లా కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండుమల్ వాగు నుంచి బి దస్తయ్య, గుండుమల్ గ్రామానికి చెందిన వ్యక్తి ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుంటే టాస్క్ ఫోర్స్ పోలీసులు గుండుమల్ గ్రామ శివారులో పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఎసై బాలయ్య మాట్లాడుతూ... ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న దస్తయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్ ఎ.ఎస్పీ రాములు

- సమస్యాత్మక ప్రాంతాలలో ప్రజలకు భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్

మహబూబ్ నగర్ మార్చి 9 ( ప్రజా జ్యోతి బ్యూరో )



శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు నిత్యం ప్రజల వెన్నంటి ఉన్నారని నమ్మకం కల్పించడమే ఫ్లాగ్ మార్చ్ ప్రధాన లక్ష్యమని అడిషనల్ ఎస్పీ రాము లు అన్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు డిప్యూటీ కమాండెంట్ మరియు వారి బృందంతో కలిసి అడిషనల్ ఎస్పీ రాములు, జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు కవాతు (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రాములు మాట్లా డుతూ ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదురైనా, శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితులు ఏర్పడినా నిర్భయంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిం చారు. శాంతి భద్రతలకు ఎక్కడ విఘాతం కలిగినా ప్రజలలో భరో సా, ధైర్యం కల్పించడం లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తామని చెప్పారు. పోలీసు వ్యవస్థ ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతియుత వాతావరణం నెల కొల్పడమే లక్ష్యంగా నిరంతరం ప్రజలకు సేవలందిస్తు న్నదని చెప్పారు. ప్రజలకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పని చేసే పోలీ సులకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. సమస్యాత్మక ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పోలీసులు నిరం తరం వారి వెన్నంటి ఉంటారన్న భరోసా కల్పించడం లక్ష్యంగా పోలీసులు పని చేస్తు న్నారని చెప్పారు. ఈ కవాతు పరదేశి నాయుడు చౌక్, లైబ్రరీ, రామమందిర చౌక్, బండ్లగేరి, పాత రైల్వే గేట్, వీరన్నపెట్, టి డి గుట్ట, ఖలీల్ చౌక్, క్లాక్ టవర్, పాన్చౌరస్త, తూరుపు కామన్ మీదుగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్ కుమార్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గోవింద నామస్మరణతో భక్తుల పూజలు



గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 09 :

ఆదిశేలాక్షేత్రం హరిహరాదుల కొలువైన మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఉదయం దేవాలయాలలో అభిషేకాలు పంచామృతాభిషేకం అలంకార సేవ మహా మంగళ హారతి తీర్థప్రసాద వితరణ జరిగింది. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయానికి వచ్చిన భక్తాదులకు దేవస్థానం తరపున అన్నదాన సంతర్పణ పూజలు చేసి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రహ్లాద రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేవాలయం దర్శించుకుని స్వామివారి కరుణాకటా క్షాలకు పాత్రులు కావాలని తెలిపారు. దేవాలయ అభివృద్ధి రోజురోజుకు భక్తుల సహాయ సహకారాలతో అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. భక్తి మార్గంలో సిసి రోడ్లు వేయించడం ద్వారా దేవాలయానికి మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జోషి రవి, చంద్రశేఖర రావు, బాబు రావు,అశోక్ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జీవో నెంబర్ 16ను రద్దు చేయాలి

- ప్రభుత్వానికి తెలంగాణ నిరుద్యోగ జేఏసీ విజ్ఞప్తి

ఖైరతాబాద్: మార్చ్ 09(ప్రజా జ్యోతి)



తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగుల పట్ల శాపంగా మారిన జీవో నెంబర్ 16ను రద్దుచేసి తమకు న్యాయం చేయాలని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ చైర్మన్ శంకర్ మాట్లాడారు. రాష్ట్రాన్ని నియంతల పాలించిన కెసిఆర్ ప్రభుత్వం దొడ్డిదారిన కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న సుమారు 5వేల మందిని రెగ్యులరైజ్ చేశారని వాపోయారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైన చర్య అని మండి పడ్డారు. ఈ విషయంపై తాము రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిం చామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలపై ప్రత్యేక దృ ష్టి సారించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ సమస్యపై చిన్నచూపు చూస్తుందన్న భావన తమకు ఉందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ కు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే 16 నెంబర్ జీవోను రద్దుచేసి డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తమ సమ స్యను వివరించేం దుకు ప్రయత్నించిన ప్రయోజ నం లేకుండా పోయిందన్నారు. నియామక ప్రక్రియ ను పారద ర్శకంగా నిర్వహించకపోతే ప్రజా ఆగ్రహా నికి గురి కాక తప్పదని హెచ్చరిం చారు. ఈ కార్యక్ర మంలో బ్రహ్మచారి, సురేం దర్, బాలకృష్ణ, బాబు, సైదులు రెడ్డి, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అనుమతులు ఆపండి..



మిడ్జిల్ మార్చి 9 ( ప్రజాజ్యోతి బ్యూరో )

మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో గతంలో సీజ్ చేసిన ఇసుకను తరలించేందుకు ఇచ్చిన అనుమతులను వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు శనివారం ఆందోళన చేపట్టారు రెండవ శనివారం ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ఉన్నప్పటికీ ఇసుక రవాణా జరుగుతుందని గ్రామ స్తులు ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ లను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు.

## మాజీ మంత్రి రవీందర్ నాయక్ బిజెపికి రాజీనామా

ఖైరతాబాద్బీ మార్చ్ 9 ( ప్రజాజ్యోతి)



మాజీ మంత్రి రవీందర్ నాయక్ బిజెపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... విద్యార్థి దశలోనే 1973 సంవత్సరంలో బంజారా ,లంబాడి, ఎరుకల తదితర తెగలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు మూడు రోజులపాటు నిరాహారక దీక్ష చేసి సాధించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అనంతరం అణచివేత, అవినీతి రైతు ఆత్మహత్యలు తదితర అంశాలను అధిగమించాలంటే అప్పుడు బిజెపి పార్టీ సరైనదిగా భావించి 2019 సంవత్సరంలో బిజెపి పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. కానీ బంజారాల సమస్యల పరిష్కారానికి బంజారా కమిషన్ ఏర్పాటు, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్, బంజారా భాష గోర్బోలి కి రోమన్ లెటర్స్ లో లిపి సృష్టించడం తదితర అంశాలపై గత నాలుగు సంవత్సరాల నుండి దాని ప్రయత్నిస్తున్న బిజెపి పార్టీ మాత్రం దానిని పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. అంతేకాకుండా తాను ఆశించిన నల్గొండ ఎంపీ టికెట్ తనకు కేటాయించకపోవడంతో నిరాశ చెందినట్లు తెలిపారు. తదితర అంశాల వల్ల ప్రస్తుతానికి భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. మరికొద్ది రోజుల్లో భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు.

## సర్కార్ కొలువు సాధించిన సంగాల వాసి


గద్వాల( ప్రజాజ్యోతి)మార్చి 09:



జోగులాంబ గద్వాల జిల్లాగద్వాల నియోజకవర్గం. గద్వాల మండలం,సంగాల గ్రామ వాసి అయిన అకేపోగు మునిస్వామి కి ఇటీవల వెల్లడించిన సర్కారు కొలువు సాధించిన గురుకుల ఫలితల లో టిజిటి ఇంగ్లీష్ ఉద్యోగం వచ్చింది. అలాగే 2014 లో నిజాం కళాశాల నుండి ఎం.ఏ. ఎకనామిక్స్ లో 68వ ర్యాంక్ తో,2016లో ఆర్ట్స్ కళాశాల నుంచి ఎం.ఏ. ఇంగ్లీష్ 38వ ర్యాంక్ తో పూర్తిచేశారు. అతదుపరి టి.ఎస్, మరియు ఏపి లో పలు కోచింగ్ సెంటర్స్ లో ఇంగ్లీష్ గ్రామర్ బోదించిన అనుభవం ఉంది. ప్రస్తుతం జి జె సి, మల్కాజిగిరి కళాశాలలో ఇంగ్లీష్ అతిథి అధ్యాపకుడుగా విధులు నిర్వర్తిస్తూ ఇంగ్లీష్ టి.జి, టి ,ఉద్యోగంకు ఎంపిక కావడం చాలా గర్వకారణం అని కళాశాల ప్రిన్సిపాల్ జోతిర్మయి మేడ్చల్ డి.ఐ.ఈ. ఒకేషనల్ అభినందనలు తెలిపారు. ఇటు సంగల గ్రామ వాసులు వారి తల్లీ దండ్రులు సంతోషమ్మ,తిమన్నలకు శుభాకాంక్షలు తెలిపారు. సర్కారు కొలువు సాధించడంతో ఇటు కుటుంబ సభ్యులు మామయ్యలు కె.సుందర్ రాజు ప్రధానోపా ధ్యాయులు, కె.యుగేందర్ ప్రధానోపాధ్యాయులు కె.కులాదీప్ నాయర్ టీచర్, బావలు వెంకటేష్, శ్రీకాంత్, అన్న తిమప్ప తోటి అధ్యాపకులు,స్నేహితులు బి ఆర్ కె,రిపోర్టర్ రామాంజనేయులు సంతోష వ్యక్త పరిచారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

-మానవపాడు లో సిసి రోడ్డుకు భూమి పూజ



మానవపాడు, ప్రజాజ్యోతి, మార్చి 9.

జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం మానవపాడు లో మసీదు సమీపంలో చందాపుర్ రోడ్డుకు ఉపాధి హామీ పథకం నిధులు రూ 5 లక్షలతో సిసి రోడ్డు పనులకు.. ఏఐసీసీ కార్యదర్శి మరియు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు,శనివారం భూమి పూజ చేశారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. మండల అధ్యక్షుడు జగన్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే గ్రామాల అభివృద్ధి,అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, రాబోయే పార్లమెటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకొని రాష్ట్ర అభివృద్ధికి కృషి చేద్దామని తెలిపారు. పార్టీ కార్యకర్తలు సైనికుల పనిచేసి పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్మోహన్ నాయుడు, అలంపూర్ మాజీ జెడ్పిటిసి మద్దిలేటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భరత్ భూషణ్ రెడ్డి, బ్రహ్మేశ్వర్ రెడ్డి, భీమ్ రెడ్డి, లింగారెడ్డి, యువజన నాయకుడు పరమేష్ నాయుడు, బి రాఘవరెడ్డి, యు వెంకటన్న, శేఖర్, వీ రామకృష్ణ, యు మల్లేష్, పుండుకుర శీను, శ్రీనివాసులు, జే ప్రభాకర్, యు వెంకట్రాముడు, మాలిక్ భాషా, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కామారెడ్డికి కేటీఆర్ రాక

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 9.



కామారెడ్డి పట్టణానికి బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేడు రానున్నట్లు జిల్లా అధ్యక్షుడు ముజుబుద్దిన్ తెలిపారు. నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశం లో ఆయన పాల్గొంటారని పేర్కొన్నారు. కామారెడ్డి లోని సత్య గార్డెన్ లో ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహిం చనున్నట్లు తెలిపా రు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నియోజవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనున్నారు.

## మండల కేంద్రంలో గంగాదేవికి బోనాలు

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి (బీబీపేట) మార్చి 9.



జిల్లాలోని బీబీ పేట్ మండల కేంద్రంలో గంగ పుత్ర సం ఘం వారు శివరాత్రి మహా పర్వ దినాన్ని పురస్క రించు కొని శివరాత్రి మరు సటి రోజు గంగా దేవికి గంగ పుత్ర సంఘం నుండి పెద్ద ఎత్తున బోనాలు తీయడం ప్రతి సంవత్సరం వానవైతిగా వస్తుందని వారు తెలిపారు. చల్ల పందిరి డీజే ల తో డబ్బు చప్పులతో చల్ల పందిరి, బోనాల తో ఊరేగిస్తూ ఎంతో కన్నుల విందుగా ఈ కార్యక్రమాన్ని గంగపుత్ర సభ్యులు జరుపుతుంటారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

మానవపాడు, (ప్రజా జ్యోతి) మార్చి 9.



జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిది ,లోని కొర్విపాడు గ్రామానికి చెందిన మల్లన్న (47) గత కొంత కాలంగా మద్యానికి బానిస అయ్యాడు. ఈ క్రమం లో ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ జీవి తం పై విరక్తి చెంది ఈనెల 7వ తేదీన ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు సేవించాడు. సమాచారం తెలుసుకుని ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు మల్లన్నను చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. కోలుకోలేక ఈ నెల 8వ తేదీన అర్ధరాత్రి సమయం లో మృతి చెందాడు. భార్య భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు శనివారం మానవ-పాడు ఎస్సై చంద్రకాంత్ తెలిపారు.

## భవ్య, వైష్ణవి హత్యలకు భాధ్యులైన వారిని శిక్షించాలి

భాధ్యత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

బహుజన సేన జిల్లా అధ్యక్షుడు దానయ్య


గద్వాల్ (ప్రజా జ్యోతి) మార్చి09:



జోగులాంబ గద్వాల్ జిల్లా బహుజన సేన అధ్యక్షుడు బీరెల్లి దానయ్య మాట్లాడుతూ, గత నెల ఫిబ్రవరి 3 న భువనగిరి ఎస్సీ హాస్టల్లో భవ్య యాదవ్ వైష్ణవి రజక విద్యార్థిని ల మృతికి న్యాయం చేయ పోగా. ప్రభుత్వం ఆత్మహత్యగా చిత్రీకరించి ,అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసింది అని అన్నారు. ఈ హత్యలు జరిగి దాదాపు 40 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం హాస్టల్ వార్డెన్ పై , దోషులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నాడు. వారు నిజంగా ఆత్మహత్య చేసుకున్నారా? చేసుకుంటే సూసైడ్ నోట్ లో మా వార్డెన్ మంచిది అని పలు మార్లు ఎందుకు వ్రాశారు. ఆత్మహత్య చేసుకునే వాళ్ళు ఎవరైనా తల్లిదండ్రులను క్షమించమని రాస్తారు, అలా కాకుండా వార్డెన్ శైలజ ను ఎవ రు ఏమీ అనవద్దు. వార్డెన్ మంచిదని ఎందుకు రాస్తారు. ఈ లెటర్ అమ్మాయిలు రాసినారు అనేది అబద్ధం. ఎవరో రాయించి పెట్టారు. ఇది నూటికి నూరు నిజం. ఆత్మ హత్య కాదు అనేది పచ్చి నిజం. ఎందుకంటే ఈ హ్యాండ్ రైటింగ్ కూడా వాళ్లది కాదు. ఆత్మహత్య చేసుకుంటే భవ్య వైష్ణవి శరీరాలపై గాయాలు ఎందుకు ఉంటాయి? సిగరెట్ తో కాల్చిన గుర్తులు, పళ్లతో కొరికిన గుర్తులు వారి శవాలపై చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి, అంతే కాకుండా చనిపోయే రోజు సాయంత్రం 5:30 నుంచి 7:30 వరకు వారు హాస్టల్ లో లేరు. ఆ సమయంలో వీళ్ళపై లైంగిక దాడి కూడా జరిగి ఉండవచ్చు కదా, ఈ హత్యా చేసిన వాళ్ళ ఎవరు? వారి చావుకు కారణం ఏమిటి ? మొదలైన వాటన్నిటిపై సమగ్ర న్యాయ విచారణ జరిపి,దోషులను శిక్షించాలనీ, అలాగే వదిలేస్తే ఇలాంటి ఘోరాలు ఇంకా ఎన్నో చూడవలసి వస్తుంది కాబట్టి వారి మీద తక్షణమే ప్రభుత్వం వారిపై విచారణ జరిపి శిక్షించాలని అంతేకాకుండా బాధితుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కోరుకుంటున్నారు.

## జిల్లా ఎస్టీ జనరల్ సెక్రెటరీ గా నునవత్ శ్రీనివాస్ నియామకం

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 9.



కామారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గా శనివారం ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జిల్లా యువజన నాయకుడు ఇలియాస్ నియమించారు. ఇంతటి నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్, మచారెడ్డి మండల అధ్యక్షులు మలోత్ నౌసిలాల్, బంజపల్లి గ్రామ అధ్యక్షులు సంజీవ్ కుమార్, బన్సిలాల్,స్వామి,శ్రీను,తిరుపతి, సబ్బు,పొదర్ల రామచంద్రం, టీజేఎస్ జిల్లా ఉప అధ్యకులు పుల్సింగ్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ లో చేరిక



నాగిరెడ్డిపేట మార్చి 09(ప్రజా జ్యోతి)

మండలంలోని మాటుర్ గ్రామ బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో శనివారం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సమక్షంలో చేరారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీకి అతీతంగా ఉంటూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్తానని రానున్న పార్లమెంటరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు

# మేడారంలో పడకేసిన పారిశుద్ధ్యం

* జాతర ముగిసి 15 రోజులు
* పట్టించుకోని అధికారులు

**మేడారం/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 9 (ప్రజా జ్యోతి):** మేడారంలోని పరిసర ప్రాంతాలలో వనదేవతల భక్తులు వదిలిన వ్యర్థ పదార్థాలు కుళ్ళి దుర్గంధం వెదజల్లుతుంది.పారిశుద్ధ్యం పనులు పడికేశాయి, సంబంధిత అధికారులు, పాలన అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు.మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర ముగిసి నేటికీ 15 రోజులు అవుతున్న గ్రామంలో ఎక్కడి వ్యర్థపదార్థాలు అక్కడే ఉండడంతో మేడారం వచ్చే భక్తులు, గ్రామస్తులు ముక్కులు మూసుకుంటున్నారు.కొంత మంది దుర్వాసన భరించలేక స్థానికులు గ్రామం నుండి దూర ప్రాంతాలకు వెళ్తున్నారు.ఫిబ్రవరి 21 నుండి 24 వరకు ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో ఆదివాసీ కుంభమేళా శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతల మహాజాతర అత్యంత వైభవంగా కోటిన్నర భక్తుల రాకపోకలతో మేడారం మహాజాతర కోలాహలంగా జరిగింది.అయితే జాతరకు వచ్చిన భక్తులు మేకలు,కోళ్ళు అనేక విధాలుగా వనదేవతలకు మొక్కలు చెల్లించుకున్నారు.మేకలు, కోళ్ల వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడే వదిలేయడం తో ఆ వ్యర్థాలు కుళ్ళి దుర్వాసన వస్తుంది. అంతేకాకుండా ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్,కవర్స్ లతో మేడారం చుట్టుపక్కల ఉన్న పరిసర ప్రాంతాలలో ఎక్కడికక్కడే పేరుకు పోయాయి.అదేవిధంగా జంతు కళేబాలతో



కుళ్ళి కంపు కొడుతున్నాయి. మేడారం గ్రామ సమీప పంట పొలాలలో ఎక్కడివి అక్కడే ఉండి వ్యవసాయం చేసుకోకుండా ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.జాతర సమయంలో పంట పొలాల్లో తాత్కాలికంగా వెలిసిన కర్ర బొంగుల గుడారాలలో వదిలి వెళ్ళిన జంతువుల వివిధ వ్యర్థ పదార్థాలతో తమ పంట పొలాలు నాశనం అయ్యాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. అంతేకాకుండా పంట పొలాల్లో ఉన్న వ్యర్థ పదార్థాలను,చెత్తాచెదారాలను,కర్రబొంగుల గుడారాలను తొలగించి వ్యవసాయాన్ని కొనసాగించాలా చూడాలని అన్నారు.ఎకరం భూమి శుభ్రం చేయడానికి 20వేల వరకు ఖర్చు అవుతుందని, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తమ పంట భూములలోకి తాము దుర్వాసన కారణంగా వెళ్లలేని పరిస్థితి నెలకొందని పంటభూముల ప్రాంతం అంతా కుళ్ళిన పదార్థాలతో, కంపు కొడుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. మేడారం మహాజాతర కోసం పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నాలుగు వేల మంది పారిశుద్ధ్య కార్మికులను కేటాయించింది. జాతర సందర్భంగా ఇంత మంది పారిశుద్ధ్య కార్మికులను కేటాయించినా ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయి ఉండడం గమనార్హం.అయితే మేడారం మహాజాతర ముగిసి నేటికి 15 రోజులు గడిచినప్పటికీ ఎక్కడ చెత్త అక్కడే పేరుకు పోయింది.ముఖ్యంగా మేడారం గ్రామంలోని షాపుల వద్ద శానిటేషన్ పనులను సరిగా చేయక పోవడం వలన ఈగల బెడద తీవ్రంగా మారింది.ప్రస్తుతం మేడారం గ్రామం పారిశుధ్యం కోసం 60 మందితో శుభ్రం చేస్తున్నట్లుగా సిబ్బంది చెబుతున్నారు. మేడారంలో కుప్పలుకుప్పలుగా పేరుకు పోయిన చెత్తను 60 మందితో క్లీనింగ్ చేస్తే ఎప్పటి వరకు మేడారం గ్రామ చుట్టు పరిసర ప్రాంతాలు శుభ్రం అవుతాయని గ్రామస్తులు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మేడారం గ్రామం మొత్తం శుభ్రం చేయించి మమ్మల్ని కాపాడాలని ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్లను గ్రామస్తులు కోరుతున్నారు.

## బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలి

* బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఓంకార్



**తొర్రూరు, మార్చి 9 ( ప్రజా జ్యోతి )** బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలని బీసీ ఉద్యోగుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దొంతోజు ఓంకార్ పిలుపునిచ్చారు. శనివారం డివిజన్ కేంద్రంలోని స్థానిక జెడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో హెచ్ఎం జెల్ల లక్ష్మీనారాయణ చేతుల మీదుగా బీసీ ఉద్యోగుల సంఘం నూతన డైరీలను ఆవిష్కరించి,సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓంకార్ మాట్లాడుతూ బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించడానికి ఈ సంఘం ఏర్పడిందన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని క్రిమిలేయల్ ను వెంటనే రద్దు చేయాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ లో జరుగుతున్న నష్టాన్ని తమిళనాడు తరహాలో 50 శాతం పరిమితిని ఎత్తివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గునిగంటి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొరివి సుధాకరా చారి, ఉల్లి విద్యాసాగర్ డివిజన్ బాధ్యులు పోలోజు శ్రీనివాస్, దాసరి చంద్రమౌళి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మనోభావాలు దెబ్బతీసిన ఎస్సైని విధుల నుండి తొలగించాలి

* మైనార్టీ రాష్ట్ర నాయకులు మహ్మద్ అమీర్



**తొర్రూరు, మార్చి 9 ( ప్రజా జ్యోతి )** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో శనివారం మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ అ మీర్ మాట్లాడుతూ ఢిల్లీలోని ఇందర్ లోక్ ఏరియాలో గల మసీదులో నమాజ్ చదువుకోవడానికి స్థలం లేకపోవడంతో రోడ్డుపై నమాజ్ చేస్తున్న ముస్లిం సోదరులను ఢిల్లీలోని ఇందర్ లోక్ ఏరియాకి సంబం ధించిన ఒక ఎస్ఐ తాను ఎస్ఐ అని మర్చిపోయి మదమెక్కి తన కాలుతో నమాజ్ చదువుతున్న వారిని తన్నడం సభ్య సమాజం తల దించుకునేలా చేయడం సిగ్గు చేటు అని పేర్కొంటూ భారతదేశం సర్వ మతాలకు నిలయమంటూ ఒక మతాన్ని మరొక మతం వారు గౌరవిం చుకోవడం భారతదేశ సంప్రదాయమన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గల దేశంలో ఇలాంటి మూర్ఖుల వల్ల దేశంలో మతాల మధ్య కులాల మధ్య ఘర్షణలు ఏర్పడే అవకాశం ఉంటుందని కాబట్టి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అతన్ని విధుల(సర్వీస్) నుండి శాశ్వ తంగాతొలగించాలనిఢిల్లీ ప్రభుత్వాన్ని కోరారు. ముస్లింల మనోభా వాలను దెబ్బ తీసే విధంగా ఆఎస్సై వ్యవహరించడం చాలా దారుణ మన్నారు.ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా ఢిల్లీ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు.రాబోయే రోజుల్లో ఇలాం టి సంఘటనలు మరోసారి పునరావృత్తం అయితే ముస్లింల ఆగ్రహాని కి ఢిల్లీ మరియు కేంద్ర ప్రభుత్వాలు గురికాక తప్పదన్నారు.

## తొర్రూరులోజాతీయ స్థాయి ఆహ్వానిత నాటిక పోటీలు

* 11నుండి15వరకు నాటిక ప్రదర్శనలు




**తొర్రూరు, మార్చి 9( ప్రజా జ్యోతి )** తొర్రూరు డివిజన్ కేంద్రంలో స్థానిక చైతన్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 11 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు ఐదు రోజుల పాటు 12 వ జాతీయ స్థాయి ఆహ్వానిత నాటక పోటీలు నిర్వహిస్తున్నట్లు సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు మన్నూరి ఉమ సుంకరనేని పినాకపాణి, కోశాధికారి గడల శ్రీనివాస్ తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక విశ్రాంతి భవనంలో జరిగిన చైతన్య కళా సమాఖ్య కార్యవర్గ సమావేశం లో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా జాతీయ స్థాయి తెలుగు ఆహ్వానిత నాటక పోటీలు-2024 ఈనెల 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు మున్సిపాలిటీలోని గరుగు బావి వీధి లో గల చైతన్య కళా సమాఖ్య వేదిక పైన నిర్వహిస్తున్నమని,ఈ యొక్క పోటీలను స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబ డతాయనిచెప్పారు.ఈ యొక్క పోటీలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని పేరొందిన రంగస్థలం కళాకారులు పాల్గొంటున్నారని ఈ యొక్క కార్యక్రమాలను అందరూ పాల్గొని విజయవం తం చేయాలని సంస్థ అధ్యక్ష కార్యదర్శులు మన్నూరి ఉమ సుంకరనేని పినాకపాణి, కోశాధికారి గడల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ జినుగ సురేందర్ రెడ్డి , అసోసియేట్ ప్రెసిడెంట్, మంగళపల్లి శ్రీనివాస్ సంయుక్తంగా తెలిపారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న అంగన్వాడి టీచర్ స్వప్న



**టేకుమట్ల మార్చి 09 ప్రజాజ్యోతి న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టర్ ఆఫీసులో భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో డిడ బ్లుఓ నాగేశ్వరరావు, సిడిపిఓ అవంతిక, మండల సూపర్వైజర్ సరోజ చేతుల మీదుగా మండలంలోని సుబ్బక్క పల్లె గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ జంగిటి స్వప్న కు ఉత్తమ అవార్డు అందజేశారు.

## ప్రజా సమస్యలు విస్మరించిన మోడీ సర్కార్



**తొర్రూరు, మార్చి 9 ( ప్రజా జ్యోతి ):** గత తొమ్మిదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్( ప్రజాపందా)మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శనివారం తొర్రూర్ లోని ఆర్టీసీ బస్సు స్టాండ్ వద్ద ప్రజాపంద రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్ 8 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ మోడీ ప్రభుత్వం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం తెస్తానని ఇచ్చిన హామీ అమలు చేయలేదన్నారు.హామీల అమలు కోసం ఢిల్లీకి వచ్చిన రైతులపై కాల్పులు జరిపి రైతు ఆదాయం రెట్టింపు చేస్తానని అబద్ధపు ప్రచారాన్ని చేస్తున్నారని విమర్శించారు. దేశంలో 44 కోట్ల మంది గా ఉన్న సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులను మరింత దోచుకోమని ఉన్న లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు కోళ్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని 9 ఏళ్లలో 18 కోట్ల ఉద్యోగాలు ఏవి అని రవి ప్రశ్నించారు. దేశంలోని 90 శాతం మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల కు చదువులు దూరం చేసే కుట్రలు జరుగుతుందని అన్నారు. దేశ ప్రజలకు ఇచ్చిన మౌలిక సమస్యల హామీని విస్మరించి అయోధ్యలో రాముడి గుడి కట్టి ప్రజల దృష్టిని మరల్చే కుట్ర జరుగుతుందని విమర్శించారు. మూడోసారి అధికారంలోకి మోడీ సర్కారు వస్తే భారత రాజ్యాంగం అది ఇచ్చిన హక్కులు రిజర్వేషన్లు పూర్తిగా రద్దైపోనున్నాయని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ను రానున్న ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ ప్రజాప్రందా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేయకపోతే ఉద్యమం తప్పదని అన్నారు. తొర్రూరు డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు ఉడుగుల రాములు, సెగ్గం యాకయ్యతో పాటు డివిజన్ అధ్యక్షులు ఎర్రగొండ ప్రవీణ్, సుమన్,వెంకన్న,ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది



**చెక్కుల పంపిణీ కార్యమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 9:** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుఅన్నారు. శనివారం రోజున భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి మున్సిపాలిటీ మరియు భూపాలపల్లి రూరల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 75 మందికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1, 00,116 విలువ కలిగిన చెక్కులను లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. గత పాలకుల కంటే భిన్నంగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దేవన్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్ ,కురిమిల్ల రజిత, శిరుప అనిల్ మరియు కార్యకర్తలు ,లబ్దిదారులు పాల్గొన్నారు.

## విజయసంకల్ప మహాసమ్మేళనంలో పాల్గొనాలి



**తొర్రూరు, మార్చి 9 ( ప్రజా జ్యోతి )** తొర్రూరు పట్టణంలో శనివారం స్థానిక పార్టీ కార్యాల యంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన పోలింగ్ బూత్ అధ్యక్షులు,ఆపై స్థాయి కార్యకర్తల విజయసంకల్ప మహాసమ్మేళనం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈసమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం లో మరోసారి మోడీ సర్కార్ లక్ష్యం తో ఈనెల 12న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆపై స్థాయి కార్యకర్తల విజయసంకల్ప మహాసమ్మేళనంఏర్పాటు చేయడం జరిగింది అని , కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరై రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం కోసం పనిచేసే విధంగా దిశా నిర్దేశం చేస్తారు అని, బూత్ కమిటీ అధ్యక్షులు మరియు వివిధ మోర్చాల భాద్యులు, రాష్ట్ర, జిల్లా, మండల, పదాదికారులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కావడం ఖాయమని తెలిపారు.మహిళా దినోత్సవం సందర్భంగా వంట గ్యాస్ పై వంద రూపాయలు తగ్గించి మహిళలకు మోడీ కానుకగా అందించారు అని తెలిపారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ శ్రేణులు శక్తి వంచన లేకుండా పనిచేసి మూడో సారి అఖండ విజయం సాధించడం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈసమావేశంలో రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ కమిటీ అధ్యక్షులు మరియు వివిధ మోర్చాల భాద్యులు అలిసేరి రవిబాబు,రచ్చ కుమార్, మంగళపళ్ళి యాకయ్య, పైండ్ల రాజేష్, గడల శేఖర్, గట్ల భరత్,ఆర్ . రాజకుమార్,కాగు నవీన్,గంధం రాజు, పప్పుశెట్టి సంతోష్,నూకల నవీన్, నడిగడ్డ సందీప్, జగదీష్, శ్రీనాథ్, నాగేష్ నాయక్, హరీష్, తూర్పాటి రమేష్,బి.రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి సబ్సిడీ మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం మారదర్శకాలు



**భూపాలపల్లి బ్యూరో మార్చి 9 (ప్రజాజ్యోతి):** మహాలక్ష్మి పథకానికి సబ్సిడీ మంజూరుకు గ్యాస్ కనెక్షన్ కలిగిన లబ్ధిదారులు ఈ కేవైసి చేపించుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో మహాలక్ష్మి పథకానికి రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఈ కేవైసి చేపించే ప్రక్రియపై పౌర సరఫరాలు, గ్యాస్ డీలర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకు గ్యాస్ ఇవ్వాలని నిర్ణయించిన నేపద్యంలో జిల్లాలోని తెల్ల రేషన్ కార్డులు కలిగిన లబ్ధిదారులు తమ రేషన్ కార్డు, ఆధార్, గ్యాస్ కనెక్షన్ నంబర్ బ్యాంక్ అకౌంట్ నంబర్, సెల్ ఫోన్ నంబర్లతో సంబంధిత గ్యాస్ ఏజెన్సీ వద్ద ఈ కేవైసి చేపించుకోవాలని ఆయన సూచించారు. మహాలక్ష్మి స్కీమ్‌లో అర్హులైన లబ్ధిదారులు గ్యాస్ ఏజెన్సీలు వద్ద ఈ కేవైసి పొందని కారణంగా సబ్సిడీ పొందడానికి ఇబ్బందులు వస్తున్నాయని, అటువంటి లబ్ధిదారులు తక్షణమే ఆయా గ్యాస్ ఏజెన్సీల వద్ద ఈ కేవైసిఅప్‌డేట్ చేసుకో వాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల సంస్థ డిఎం రాఘవేంద్రరావు, జిల్లాలోని వివిధ గ్యాస్ ఏజెన్సీల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విజయసంకల్ప మహాసమ్మేళనంలో ముఖ్యులు పాల్గొనాలి



**మహబూబాబాద్ జిల్లాప్రతినిధి: మార్చి 09(ప్రజాజ్యోతి ):** చిన్నగూడూరు మండలములో శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి చిట్టీమల్ల శ్రీను సభాధ్యక్షతన పోలింగ్ బూత్ అధ్యక్షులు ,ఆపై స్థాయి కార్యకర్తల విజయసంకల్ప మహాసమ్మేళనం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో బీజేపీ చిన్నగూడూరు మండల పార్టీ అధ్యక్షులు బోయిని యాకన్నా ప్రధాన కార్యదర్శి గనగానీ వేణు కొప్పుల శ్రీనివాసు గౌడ్ ఎస్టీ జిల్లా అధికారప్రతినిధి గుగులోత్ లక్ష్మణ్ మహిళామోర్చామండల అధ్యక్షురాలు కొప్పుల యామిని హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం లో మరోసారి మోడీ సర్కార్ లక్ష్యంతో ఈనెల 12న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆపై స్థాయి కార్యకర్తల విజయసంకల్ప మహాసమ్మేళనంఏర్పాటు చేయడం జరిగింది అని , కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరై రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం కోసం పనిచేసే విధంగా దిశా నిర్దేశం చేస్తారు అని, బూత్ కమిటీ అధ్యక్షులు మరియు వివిధ మోర్చాల భాద్యులు, రాష్ట్ర, జిల్లా, మండల, పదాదికారులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కావడం ఖాయమని తెలిపారు.మహిళా దినోత్సవం సందర్భంగా వంట గ్యాస్ పై వంద రూపాయలు తగ్గించి మహిళలకు మోడీ కానుకగా అందించారు అని తెలిపారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ శ్రేణులు శక్తి వంచన లేకుండా పనిచేసి మూడో సారి అఖండ విజయం సాధించడం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈసమావేశంలో రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ కమిటీ అధ్యక్షులు మరియు వివిధ మోర్చాల భద్యులు పాల్గొన్నారు.

## మండల బిజెపి పార్టీ అధ్యర్యంలో బూత్ కమిటీ సమావేశం

**మంగపేట,మార్చి09(ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా మంగపేట మండలం బిజెపి మండల పార్టీ కార్యాలయంలో పల్నాటి సతీష్ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి బూత్ కమిటీ సమీక్షా సమావేశంలో జిల్లా నాయకులు భరతపు రపు నరేష్ మాట్లాడుతూ మండలంలో 46 బూత్ కమిటీలకు 40 బూత్ కమిటీ వేసి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి చాలా ముఖ్యమని అలాగే మార్చి 12 న హైదరాబాద్ లో బూత్ కమిటీల పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొంటారు ఆ సమావేశం అందరూ విజయవంతం చెయ్యాలి అని అన్నారు ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి యాకూబ్ పాషా జిల్లా కార్యదర్శి పొదెం రవీందర్ మండల మాజీ అధ్యక్షులు ఎర్రం గారి వీరకుమార్ జిల్లా సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు చీకట్ల యాకస్వామి, రమేష్, ప్రధాన కార్యదర్శిలు కొల్లి పూర్ణ చంద్రరావు ,ఇందార ప్రతాప్, కార్యదర్శులు నిడదవోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**భూపాలపల్లి బ్యూరో మార్చి 9 (ప్రజాజ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ దివ్యాంగులు మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూనేటి ఆధునిక సమాజం లో మహిళలు అన్ని రంగాలల్లోనూ పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు.మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతిని ఆయన తెలిపారు.మహిళలు ఎక్కడ పూజించబడతారో అక్కడ సకల దేవతలు కొలువై ఉంటారని, స్త్రీ లేని దే మానవ మనుగడ లేదని ఆయన తెలిపారు. అనంతరం వివిద రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న మహిళలను శాలు వా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్ర మంలో మహిళా శిశు సంక్షేమ అధికారి నాగేశ్వరరావు, జడ్పి సీఈవో విజయలక్ష్మి, సిపిఓ సామ్యూల్, సీడీపీఓ అవంతి క, అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న -నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చినకోటిరెడ్డి

నిడమనూరు,మార్చి09(ప్రజాజ్యోతి): నిడమనూరు మండలం ముప్పారం గ్రామంలోని శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి శనివారం నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చినకోటిరెడ్డి దర్శించుకున్నారు . మహాశివరాత్రి పండగ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పారం గ్రామంలో వెలసిన పురాతన దేవాలయం శ్రీ



పార్వతీరామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ పార్వతీరామలింగేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసిన నల్లగొండ ఎమ్మెల్సీ మంకెన చినకోటిరెడ్డిని దేవాలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శివాలయ చైర్మన్ సుంకి మల్లప్ప, గ్రామ పెద్దలు మేరెడ్డి చెన్న కృష్ణారెడ్డి,ముప్పారం మత్స్యశాఖ అధ్యక్షులు కోట్ల సైదులు ముదిరాజ్, గ్రామ యువకులు ఆలంపల్లి కృష్ణ,మేకల అనిల్ ,హనుమయ్య,ఘనపురం సత్యనారాయణ,కోటి,శ్రీనివాస్,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా నల్ల వీరభద్రేశ్వర స్వామి రథోత్సవం

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 09 (ప్రజాజ్యోతి) పట్టణ కేంద్రంలో శ్రీ నల్ల వీరభద్రేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. ఈ సందర్భంగా 101 యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేల తాళాలతో స్వామివారినీ మున్సిపల్ పురవీధులులో రథంపై ఊరేగించారు, అనంతరం కవిడె ఐలయ్య ధర్మపత్ని ఇందిరా కుమారులు రాజశేఖర్ మణికంఠ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం



నిర్వహించారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి యాదవ్,కౌన్సిలర్ మోటె రజిత రాజు, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు చేరాల నరసింహ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భారత లవ్ కుమార్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గునిగంటి వెంకటేష్ గౌడ్ కొండా శివకుమార్,101 యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చేరాల సుధీర్ కుమార్,అధ్యక్షులు వంగూరి బాలకృష్ణ,ఉపాధ్యక్షులు దొడ్డమోని సురేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి వంగూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## షాట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

### తను ఆర్థిక సహాయం చేసి ఇతరులతో సహాయం చేయించిన గోపాల్ నాయక్

పాలక వీడు, మర్చి9(ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాల కీడు మండలం మీగడం పాడు తండా లో భూక్యా బాబు అనే పేద రైతు ఇల్లు దగ్ధం అయింది. భూక్యా బాబు తన కుటుంబం తో శు క్రవారం మేళ్ల చెర్వు శివ రాత్రి జాతర లో ఉండగా షాట్ సర్కుట్ తో అకస్మాత్తుగా మంటలు లేచి ఇల్లు కాలి పోయి ఇంట్లో ఉన్న వస్తువులు,పొలం పాసు బుక్ లు ,దుస్తులు ఖాళీ బుడిదయ్యాయి.యం.పి .పి గోపాల్ నాయక్ జరిగిన ప్రమాదం ను తెలుసుకొని హుటాహుటిన బాధితుడు ఇంటి కి వెళ్లి జరిగిన ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నాడు.తన వంతు సహాయంగా 10 వేలు అందజేయడం తో పాటు, మాజీ ఎం పి టి సి బెల్లం కొండ నరసింహారావు 5 వేలు,గ్రామం లో పలువురు సహాయం తో మొత్తం గా



50 వేలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ పేద రైతు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని,ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తా అని మాట ఇచ్చారు.ఈ విషయాన్నిగోపాల్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్లగా వారు స్పందించి గృహ లక్ష్మి పథకంలో మొదటగా ఈ కుటుంబానికి ఇల్లు శాంక్షన్ చేయాలని అధికారులకు సూచించారు.

## కే. శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి

నార్కట్ పల్లి మార్చి 9( ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్గా నియమింపబడిన కల్మకొలను శ్రీనివాస్ రెడ్డిని ఆయన స్వగృహం పల్లె పహాడ్ గ్రామంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో అమ్మనబోలు ఎంపీటీసీ కొంపెల్లి సైదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

తుర్కపల్లి మండలం, మార్చి 09 (ప్రజాజ్యోతి) తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో అతి పురాతన శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం రాత్రి శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి, లత దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం అభిషేకాలు నిర్వహించి అనంతరం వేద బ్రాహ్మణులు వేద మంత్రోచరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కల్యాణోత్సవానికి హాజరైన ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న శ్రీశైలం, కృష్ణ, జాగిళ్లపురం సతీష్ ,దేశ పాండే లక్ష్మి, జూపల్లి గౌరీనాథ్, దండ బోయిన బాల



కిష్టయ్య,,మాజీ సర్పంచులు బిచ్చు నాయక్, ఓంకార్, నాయకులు సుగ్రీవ చారి, గురు మల్లయ్య, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## చిన్నారులు క్రీడా రంగంలో నైపుణ్యం సాధించాలి

నాంపల్లి,మార్చి,09(ప్రజా జ్యోతి): మండల కేంద్రమైన నాంపల్లి పట్టణానికి చెందిన పీఎసీఎస్ సింగిల్ విండో డైరెక్టర్ బెల్లి సత్తయ్య యాదవ్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా శనివారం చిన్నారులకు క్రికెట్, వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో నాంపల్లి పట్టణ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ సంగెం గణేష్, గంజి సంజీవ, కుంభం శ్రీధర్ రెడ్డి, గౌరీ కిరణ్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు క్రికెట్, వాలీబాల్ కిట్లను సక్రమంగా వినియోగించుకొని ఆటలలో నైపుణ్యం సంపాదించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. సింగిల్ విండో డైరెక్టర్ బెల్లి సత్తయ్య యాదవ్ చిన్నారులకు సూచించారు.



## సబ్బండ వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తాం

ముస్లింల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

కోదాడలో షాది ఖానా ,ఈద్గాల అభివృద్ధికి ఐదు కోట్లు మంజూరు

ముస్లిం మైనార్టీ నాయకులతో ఈద్గా షాది ఖానా అభివృద్ధి పనులపై సమీక్షించిన మంత్రి ఉత్తం

కోదాడ టౌన్ మార్చి 9 ( ప్రజా జ్యోతి) సబ్బండ వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు శనివారం కోదాడ పట్టణంలో ముస్లింల షాదీ ఖానా ఈద్గాల అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులపై స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు మత పెద్దలతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల పక్షపాతి అన్నారు గత ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు చేసిందేమీ లేదని విమర్శించారు షాది ఖానా పెద్ద ముస్లిం లకు ఎంతో ఉ



పయోగపడుతుందన్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధినిధులను సమర్థవంతంగా ఉ పయోగించుకోవాలన్నారు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలు మంత్రి ఉత్తమ్ ను ఘనంగా సన్మానించారు . మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ,ఎర్నేని వెంకటరత్నం బాబు,ముత్తవరపు పాండురంగారావు, స్థానిక కౌన్సిలర్ షేక్ మదర్, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, అల్తాఫ్ హుస్సేన్, ముస్లిం మత పెద్దదలు, తదితరులు పాల్గొన్నారు

## అన్ని శాఖలకు ఒక న్యాయం-పారిశుధ్య కార్మికులకు మరొక న్యాయమా ? వంగపల్లి

విలేకరులతో మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్ మాదిగ.

ఆలేరు, మార్చి 9, (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న కార్యనిర్వహణ శాఖకు సంబంధించిన వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులకు ఒక న్యాయం, పారిశుద్ధ్య కార్మికులకు మరో న్యాయమా అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ప్రశ్నించారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని వై ఎస్ ఎన్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న విద్యుత్, విద్యా, వైద్య, మైనింగ్ వంటి అనేక శాఖలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ పద్ధతిలో 5 సంవత్సరాల నుండి పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేస్తున్నట్లే పారిశు ద్ధ్య కార్మికులను కూడా పర్మనెంట్ చేయాలని ప్రభుత్వాన్ని వంగపల్లి డిమాండ్ చేశారు. కరోనా కష్టకాల సమయంలో కూడా డాక్టర్లతో పాటుగా ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ఉండి ప్రజలకు తమ ప్రాణాలను ఫనంగా పెట్టి సేవలందించారని వారి సేవలను పొగిడిన రాష్ట్ర ప్రభుత్వం ఈనాడు విస్మరించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలలో అత్యధిక శాతం



పనిచేస్తున్న వారు మాదిగలేనని అందువల్లనే మాదిగల పట్ల ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపడం లేదని, దేశాన్ని శుభ్రత ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర మరుపు రానిదని, గ్రామాల్లో పట్టణాల్లో మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు మ్యాన్ హెూల్ లో దిగి ఊపిరాడక చనిపోతున్నారని, కార్మిక చట్టాల ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు అధునాతన పరికరాలు ఇవ్వాలని వాటి ద్వారానే పనులు చేయించాలని, ప్రభుత్వాలు పరికరాలు ఇవ్వకుండా వారి చావులకు కారణం అవుతున్నారని అన్నారు. దేశంలో కార్మిక చట్టాలు మరియు సఫాయి, కర్మచారి ఆందోళన కార్యక్రమాలు జరిగినప్పటికీ ఇంకా ఆ చట్టాలు అమలు కాకపోవడం బాధాకరం అని అన్నారు.కరోనా కష్టకాల సమయంలో కూడా డాక్టర్లతో పాటుగా ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ఉండి ప్రజలకు తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించారని వారి సేవలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం బాధాకరమని ఆవేదన చెందారు. వివిధ శాఖలో పనిచేస్తున్న ఉ ద్యోగుల కంటే పారిశుద్ధ్య కార్మికులే తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పని చేస్తున్నారని ముందుగా పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేసిన తర్వాతనే విద్యారంగంలో, వైద్యరంగంలో, విద్యుత్ శాఖలో, మైనింగ్ శాఖలో పనిచేస్తున్న అవుట్సోర్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్ తదితరులున్నారు.

## ఆడ పిల్లనంటు దిగులు చెందొద్దు ఈ లోకానికి నీ వెంటో నిరూపించుకోవాలి

తుంగతుర్తి మార్చ్ 9 (ప్రజా జ్యోతి ) ఆడపిల్లనంటూ దిగులు చెందకుండా ఆడపులిలా ఈ లోకానికి నీవేంటో నిరూపించుకుంటూ తోటి మహిళల్లో వెలుగులు నింపుతూ మహిళా శక్తి ఏంటో ప్రపంచానికి తెలియజేయాలని సాంఘిక సంక్షేమ గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ నీలారాణి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గిరిజన గురుకుల బాలికల పాఠశాల ,కళాశాలలో పనిచేస్తున్న తోటి ఉ పాధ్యాయునీలకు మరియు మహిళా సిబ్బందిని శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. సమ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ప్రధానం అని అన్నారు.



కుటుంబ బాధ్యతతో పాటు సామాజిక సాంకేతిక విద్య ఉద్యోగ రంగాల్లో మహిళలు నేటి సమాజంలో ప్రథమంగా ఉండడం గర్వకారణం అన్నారు.. స్త్రీలు సాధించిన ప్రగతే సమాజ అభివృద్ధికి కొలమానం అని పేర్కొన్నారు. మహిళలు ఆ రంగం.. ఈ రంగం అనే తేడా లేకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. నారీ శక్తిని సంబరంగా జరుపుకునే అవకాశం ఈ రోజేనన్నారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో బి వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, రవి, జోగ్యా, బిచ్యా ధర్మా మహిళా ఉ పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పర్యటన ను విజయవంతం చెయ్యాలి..

### దేవరకొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు

దేవరకొండ మార్చ్ 9 (ప్రజా జ్యోతి ) తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి వర్యులు గౌ శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరియు నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత గౌ శ్రీ నేనావత్ బాలు నాయక్ దేవరకొండ నియోజక వర్గం లో పలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమని కి విచ్చేస్తున్నారు కావున ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ దేవరకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి యూనుస్ అన్నారు . పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చి మంత్రి పర్యటనను విజయవంతం చేయాలనీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పర్యటన ను విజయవంతం చెయ్యాలి :ఉట్కూరి వేమన్ రెడ్డి

### కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

కొండమల్లేపల్లి మార్చి 9 ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర రోడ్డు మరియు భవనాల శాఖ మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరియు దేవరకొండ నియోజక వర్గ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ దేవరకొండ నియోజక వర్గం లో ఆదివారం నాడు పలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమన్ని మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,ముఖ్య నాయకులు అధిక స్థాయిలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



## మోడీ ఉమెన్స్ డే కానుక పై కల్పన హర్షం

### బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన.

ఆలేరు, మార్చి 9, (ప్రజాజ్యోతి): మార్చి 9 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ గ్యాస్ పై వంద రూపాయలు తగ్గించడంపై బీజేపీ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి సముద్రాల కల్పన హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ హిజ్ అఫ్ లివింగ్ లో భాగంగా దేశంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న మోడి తీసుకున్న నిర్ణయం దేశంలోని కోట్ల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గిందని అన్నారు. ఉజ్వల యోజన కింద రూ. 300 రాయితీ, గత ఏడాది రక్షాబంధన్ సందర్భంగా రూ.500 తగ్గించారని గుర్తు చేశారు. భారత ప్రభుత్వం అన్ని రంగాలలో విజయం సాధించిందంటే అది మోడీ గొప్పతనమేనని, మూడోసారి మోడీ విజయం ఖాయమని అన్నారు.



## మాజీ సర్పంచ్ బండి కృష్ణ సాయం

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 09 (ప్రజాజ్యోతి) మండలంలోని ఇంద్రియాల గ్రామంలో శనిగరం చిలుకమ్మ అనారోగ్యంతో మరణించారు. అ కుటుంబంను మాజి సర్పంచ్ బండి కృష్ణ గౌడ్ పరామర్శించి 5000 ఆర్థిక సాయం చేశారు. గంగాపురం అర్జున్ నల్ల నర్సింహా పార్వతం లక్ష్మయ్య షబ్బీర్ శనిగరం మల్లేష్ కరేవాలా లింగం పాల్గొన్నారు.



## యువకులకు వాలీబాల్ కిట్లును అందజేసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

తుర్కపల్లి మండలం, మార్చి 09 (ప్రజా జ్యోతి ) తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన అనకాపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండెబోయిన బాలు యాదవ్ ఆధ్వర్యంలో ములకలపల్లి యువకులకు వాలీబాల్ కిట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు . క్రీడలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండబోయిన భరత్, రాసాల నవీన్ ,మల్లెబోయిన మైపాల్ ,ఆనంద్ పాల్గొన్నారు

## ఇందల్వాయి పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ గూటికి




ప్రజా జ్యోతి ఇందల్వాయి కాంగ్రెస్ పార్టీ మండల్ ప్రెసిడెంట్ మోత్కూరి నవీన్ గౌడ్ మరియు %ూూజూ% డైరెక్టర్ భదవత్ సుధాకర్ ఆధ్వర్యంలో ఈరోజు ఇందల్వాయి %ూూజూ% వైస్ చైర్మన్ పాల్తీయ మారుతీ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం విశేషం. వైస్ చైర్మన్ మారుతి మాట్లాడుతూ మేము కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు కూడా వ్యతిరేకం కాదని కాంగ్రెస్ తోటి అభివృద్ధి సాధ్యమని అందుకే ఇష్టంతో భూపతిరెడ్డి మాపై చూపిన అభిమానం ఆప్యాయత మమ్మల్ని ముగ్ధుల్ని చేసిందని అందుకే ఆయనతో కలిసి పని చేయుటకు సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు ఈ సమక్షంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ ఏ పార్టీ వారైనా ఆ పార్టీకి ద్రోహం చేయని వారు నా తెలుపుతూ నా పార్టీలోకి రావాలనుకున్న మంచి వారి కోసం ప్రజలకు సేవ చేసే సేవకుడగా పనిచేసేవారు నాకు కావాలని ఒక పార్టీ పేరు చెప్పుకొని పార్టీకి ద్రోహం చేసే వారు నాకు అవసరం లేదని ఆయన ఈ సందర్భంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో : ఇందల్వాయి కాంగ్రెస్ పార్టీ మండల్ ప్రెసిడెంట్ మోత్కూరి నవీన్ గౌడ్, %ూూజూ% డైరెక్టర్ భదవత్ సుధాకర్,రాజు, సుదర్శన్, స్వామి పాల్గొన్నారు

## శివాలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు



రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 09 : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకున శివాలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలను ఆలయ కమిటీ మరియు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా చేపట్టారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలతో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉదయం నుండి శివాలయంలో లింగోద్భర శివునికి పంచామృతం అభిషేకలను చేపట్టారు. శివాలయంలో మహా శివ లింగానికి అన్నంతో శివరూపాన్ని ఏర్పాటు చేసి, భక్తుల సౌకర్యార్థం మేరకు అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమాలను చేపట్టారు. ఆలయాల వద్ద భక్తుల సౌకర్యార్థం మేరకు త్రాగునీటి వసతి భోజనాలను కమిటీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



రాజంపేట్ మార్చి 09(ప్రజాజ్యోతి ): ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామం మాజీ సర్పంచ్ బీరయ్య,ఉపసర్పంచ్ ప్రకాష్,వార్డ్ మెంబర్ పోచయ్య ,బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఎల్లేశం,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షతులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీ లో చేరామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు ఎర్ర ప్రణీత్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు సల్మాన్, ఆర్గో%శీ%డ గ్రామ యూత్ అధ్యక్షులు ఎర్ర శ్రీకాంత్ రెడ్డి, ఎర్ర విక్రాంత్ రెడ్డి, నరేష్ గౌడ్, దాకాగౌడ్, అంజగౌడ్, అనిల్ పాల్గొన్నారు.

## నేడు కేటీఆర్ రాక



మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చ్ 9 నేడు ఉదయం 10 గంటలకు కామారెడ్డి లోని సత్య గార్డెన్ లో కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా కల్వకుంట్ల తారక రామారావు విచ్చేస్తున్నారని శనివారం మాచారెడ్డి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పార్టీ అధ్యక్షులు పగడాల బాలచంద్రం తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల తరువాత మొదటిసారిగా కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా మాచారెడ్డి మండలంలోని అన్ని గ్రామాల తాజా మాజీ సర్పంచులు డైరెక్టర్లు చైర్మన్లు ఎంపిటిసిలు వార్డ్ మెంబర్లు నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు భూస శ్రీనివాస్. మాజీ సర్పంచ్ అంజి నాయక్. మండల కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖాన్. గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రావు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అజీజ్. జనరల్ సెక్రటరీ భుఖ్య భాస్కర్. మాజీ ఎంపిటిసి ఎడపల్లి శ్రీనివాస్.. మాజీ సర్పంచ్ హేమ్లానాయక్. హన్మండ్లు. శ్రీరామ్. తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమౌళీశ్వర ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



నిజాంసాగర్ మార్చి 9 ప్రజా జ్యోతి కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని చంద్రమౌళీశ్వర ఆలయాన్ని శనివారం జుక్కల్ మాజీ ఎమ్మెల్యే , తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మాజీ ప్యానల్ స్పీకర్ హన్మంతు షిండే దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు



రుద్రూర్, మార్చ్ 9 (ప్రజా జ్యోతి) : జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా సురేష్ కుమార్ షేట్కార్ కు టికెట్టు ఖరారు అయిన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేస్తూ రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో శనివారం రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు టపాకాయలు పేల్చి, ఒకరినొకరు స్విట్లు పంచుకుంటూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, కిసాన్ కేత్ అధ్యక్షులు అడప సాయిలు, తీగుల్ల రాజా వర ప్రసాద్ లు మాట్లాడుతూ.. గతంలో సురేష్ కుమార్ షేట్కార్ ప్రజలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని వారు గుర్తు చేశారు. ఆయనకు జహీరాబాద్ పార్లమెంట్ టికెట్ ఖరారు కావడం హర్షించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, పార్వతి ప్రవీణ్, కర్క అశోక్, కుర్మాజీ సాయిలు, మాశెట్టి శ్రీనివాస్, నిస్సార్, సయ్యద్ ముల్తాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



రుద్రూర్, మార్చ్ 9 (ప్రజా జ్యోతి) : మహా శివరాత్రి సందర్భంగా రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి రోజున భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, శ్రీ వీరభద్ర స్వామి ఆలయం, శ్రీ భక్త మార్కెండేయ స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈరోజు ఉపవాస దీక్షలను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాజేశ్వర్ అప్ప, శివ అప్ప, యువరాజ్ అప్ప, పట్కరి శివ, కటికే రామ్ రాజ్, రమణ గౌడ్, ఆలయకమిటీ సభ్యులు, మహిళలు, చిన్నారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ అధ్యర్యంలో ప్లకార్డుల ప్రదర్శన



రుద్రూర్, మార్చ్ 9 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో శనివారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నేను మోడీ కుటుంబ సభ్యుడని బిజెపి నాయకులు ప్లకార్డులు ప్రదర్శించారు. లోక్ సభ ఎన్నిల సన్నాహంగా, నేను కుటుంబ సభ్యుడని, పీర్ ఎక్ బార్ మోడీ సర్కార్, అబ్ కి బార్ 400 పార్ అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రుద్రూర్ మండల అధ్యక్షులు హరికృష్ణ మాట్లాడుతూ.. మోడీ తనకంటూ కుటుంబం లేదని, దేశమే తన ఇల్లు అని, దేశ ప్రజలే తన కుటుంబికులు అని అన్నారు. నేను కూడా మోడీ కుటుంబ సభ్యుడినే అని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ 400సీట్లతో మళ్ళీ బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏముల గజేందర్, వడ్ల సాయినాథ్, కుమ్మరి గణేష్, సంజీవ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రావన్న ఆశయ సాధనకు కృషి చేయాలి



రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 09 : భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం సమాజం లక్ష్యంగా భారత విప్లవద్యమాన్ని చేపట్టిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న ఆశయ సాధనలో కృషి చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు నరేందర్ అన్నారు. శనివారం బ్రింజాల్ మండలంలోని బూర్గం గ్రామంలో వర్ధంతి సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కామ్రేడ్లు వారి జీవితాలను అజ్ఞాత జీవితాలను సంవత్సరాలపాటు గడుపుతూ భారత విప్లవ ఉద్యమానికి పోరాడారని అన్నారు. విప్లవోద్యమానికి, ప్రజా ఉద్యమాలకు, ప్రజా పందా కు తీరని నష్టం అయినప్పటికీ వారి పోరాట స్ఫూర్తిని తీసుకొని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఆశయ సాధనలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ కార్యదర్శి రాజేశ్వర్, నాగన్న, పార్వతి రాజేశ్వర్, షేక్ నసీర్ వడ్డెన్న, పోశెట్టి, సాయి రెడ్డి, రవి, సాయిలు, అహ్మద్ బీడీ కార్మికురాలు తదితరులు ఉన్నారు.

## సంతలో ద్విచక్ర వాహనం చోరి

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 09 : రెంజల్ మండలంలోని సాటాపూర్ సంతలో శనివారం ద్విచక్ర వాహనం చోరీకి గురైనట్లు బాధితుడు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. సంతకు వచ్చిన నీలా గ్రామానికి చెందిన నాగరావ్ తన టీవీఎస్ ఎక్సెల్ ను లాక్ వేసి సంత చేసుకొని వచ్చి చూసిన, టీవీఎస్ కనిపించక పోవడంతో సంతలో వెతికిన కనిపించలేదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేపట్టారు. గత రెండు రోజుల క్రిందట కూడా నీలా గ్రామానికి చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనం చోరీకి గురైనట్లు స్థానికులు తెలిపారు. ఇటువంటి సంఘటనలు జరుగుతున్న పోలీసులు పట్టించు కోవడంలేదని ప్రయాణికులు వాపోయారు.

## భగ్గుమంటున్న ఎండలు..

- ఎండుతున్న పంటలు.. - పడిపోతున్న భూగర్భజలాలు



ఎల్లారెడ్డి మార్చి -9(ప్రజా జ్యోతి) మార్చి ప్రారంభంలో ఎండలు భగ్గుమంటున్నాయి. భూగర్భజలాలు ఆడుగంటుతున్నాయి. జిల్లాలో ఇప్పటికే చాలా చోట్ల వరిచేను ఎండుతున్నాయి.వరి మాట అటుంచితే పశు వులకోసం వేసిన జొన్నచెను కూడా ఎండుముఖం పడుతున్నాయి.పంట పెట్టుబడి వెళ్లే పరిస్థితి లేదని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.వరి సాగు సగానికి తగ్గింది,సాగుచేసిన పంట దక్కే పరిస్థితి కానరావడం లేదని అన్నదాతలు కన్నీరు పెడుతున్నారు.

**ఆందోళనలో అన్నదాతలు కన్నీరు..**

ఆరుగాలం శ్రమించి అన్నం పెట్టే రైతన్నలు ప్రకృతి కన్నెర్ర చేయడంతో అష్టకష్టాలు ఎదుర్కొంటున్నారు.ఖరీఫ్ సీజన్లో వర్షాలు బాగానే పడిన కానీ భూగర్భజలాలు మాత్రం తగ్గుతున్నాయి.ఎన్నో ఆశలతో రబీసీజ్ లో వరిసాగు చేపట్టారు.రబీ సీజన్ ఆరంభం నుంచే వివిధ రకాల తెగుళ్లతో ఉక్కిరి, బిక్కిరికి గురయ్యారు.అయిన ముందుకు సాగుతున్నా తరుణంలో భూగర్భ జలాలు అడుగంటున్నాయి.ఏపుగా ఉన్న వరిచేన్లు ఎండిపోతుండడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా అమలులో ఉండడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరడంతో బోర్లు ఆగి ఆగి నీళ్లు పోయడంతో ఇప్పటికే దాదాపు వందల ఎకరాలు ఎండుముఖం పట్టాయి.జిల్లా వ్యాప్తంగా రబి సీజన్ లో వేల హెక్టార్లలో వరి,మరి కొన్ని వేల ఎకరాల్లో శనగ పంటలను రైతులు సాగు చేస్తున్నారు.మండలంలోని సోమిర్యాగాడి తండా, తిమ్మారెడ్డి, వెల్లుట్ల,అన్నసాగర్, మత్తమాల్, బిక్కనూర్, హాజీపూర్, రుద్రారం, తదితర గ్రామాల్లో బోర్లలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో సుమారు వందల ఎకరాలు వరి పంటలు ఎండిపోయినట్లు సమాచారం. వ్యవసాయ అధికారులు,రైతుల నుంచి సమాచారం లెక్కప్రకరం చూస్తే వేసవి ఆరంభం కావడంతో పంటలు పండే అవకాశం తక్కువగా ఉన్నాయని భావిస్తున్నారు.ఎండ తీవ్రత అధికామవుతుండడంతో భూగర్భజలం అందక వరి పేర్లు,మామిడి చెట్లు ఎండిపోయి కనిపిస్తోంది.

**వరిచేను కాపాడడానికి రైతన్న కష్టాలు..**

రబీలో సాగు చేసిన వరిచేను ఎండిపోకుండా కాపాడుకోవడానికి జిల్లాలోని పలు గ్రామాల రైతులు అష్టకష్టాలు పడుతున్నారు.బోర్లలో అదనంగా కొన్ని పైపులను లోనికి దించడం,బావులను లోటు తవ్వడం, మరికొందరు రైతులు 2 నుంచి 3 కొత్త బోర్లు వేస్తూ పంటలను కాపాడుకుంటున్నారు.24 గంటల కరెంటు అమలులో ఉండడంతో గతంలో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా నీళ్లు పొసే బోర్లు సైతం నీరు పోయాక సగానికి సగం తగ్గిపోయిందని కొందరు రైతులు వాపోతున్నారు.మరికొన్ని చోట్ల బోర్లు ఎండిపోవడంతో రైతులు నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు.

**జిల్లాలో పెరిగిన వరిసాగు..**

రాష్ట్ర ప్రభుత్వం ఈ సీజన్లో వరి కొనుగోలు చేస్తుండడంతో జిల్లాలో వేలల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. .గత ఏడాది కంటే ఎక్కువ సాగు రోజురోజుకు భూగర్భ జలాలు అంతరించి పోతుండడంతో గత ఏడాది కంటే ఈ ఏడాది వరిసాగుపూర్తిగా సగానికి కంటే ఎక్కువగా సాగుచేస్తున్నారు.గత ఏడాది సీజన్లో జిల్లాలో వరిసాగు వేల హెక్టార్లలో సాగు చేశారు.ఈ ఏడాది సగం కంటే ఎక్కువగా సాగు చేశారు.ప్రభుత్వం అందజేస్తున్న 24 గంటల కరెంటుతో రైతులకు అంతంతన మాత్రమే సంతోషంగా ఉన్నప్పటికీ 24 గంటల కరెంటుతో భూగర్భజలాల్లో నీటిని ఎక్కువ శాతం తోడేస్తుండడంతో పక్కనే ఉన్న రైతులు కొంత మేరకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఒక పక్క ప్రభుత్వం వరి పంటను కొనుగోలు చేయకపోవడంతో ఈ ఏడాది మండుతున్న ఎండలకు తోడు 24 గంటల కరెంటు దృష్టిలో పెట్టుకొని రైతులు ముందస్తుగా తక్కువ శాతంలోనే సాగుచేస్తున్నారు.మార్చి మొదటి వారంలోనే ఎండతీవ్రత 35నుంచి37 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదవుతుంది.రోజురోజుకు మండే ఎండలతో పంట పొలాలు ఎండి పోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.జిల్లాలో పలు మండలాల్లో వందల సంఖ్యలో బోర్లు ఎండిపోయి.వరి పంట సాగనికే వచ్చి,మరి కొంత చిరుపొట్ట దశలో ఉండగా నీరందక ఎండిపోతుంది.నీటి కోసం రైతులు లక్షల రూపాయలు వెచ్చించి ఇబ్బడిముబ్బడిగా బోర్లను తవ్విస్తున్నారు.నీటి మట్టం 300 ఫీట్ల లోటును పడిపోయింది.రైతులు 300 నుంచి 500 ఫీట్ల వరకు బోర్లను తవ్విస్తున్నారు.నీటి చుక్క రావడం లేదు,పంట పొలాలకు కాపాడుకోలేక పశువులకు,గొర్రెలను మేపుతున్నారు.పెట్టినపెట్టుబడి వచ్చే పరిస్థితి కానరావడం లేదు.ప్రభుత్వం ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లిస్తే బాగుండేదని అన్నదాతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**ఆలస్యంతో సాగు చేసిన పంటలు..**

రైతులు యసంగిలో వరి పంటలు ఫిబ్రవరి రెండో వారం వరకు సాగింది. దింతో పంట దిగుబడి కూడా తక్కువగానే ఉంటాయని భావిస్తున్నారు. ఒక పక్క ఎండ తీవ్రత ఎక్కువగా అవుతున్న నేపథ్యంలో పంటలు చేతికి వస్తాయో లేదో, అని రైతులు ఆమోయంలో ఉన్నారు.

## బుర్గుల్ గ్రామంలో అన్నదాన కార్యక్రమం



మహమ్మద్ నగర్ మార్చ్ 9 ప్రజాజ్యోతి కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండలంలోని బుర్గుల్ గ్రామంలో శనివారం రోజు హనుమాన్ మందిరం వద్ద ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. గ్రామస్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపవాసాలను పాటించినందున మరసటి రోజు భగవంతుని వద్దనే అన్న ప్రసాదాలను స్వీకరిస్తామని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పెద్దలు తెలిపారు.

## నూతన సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన



బిచ్కుంద మార్చ్ 9 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని దోబీ గల్లీలో ఐదు లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు పనులకు కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రంగాల అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లికార్జునప్ప, మాజీ జెడ్పిటిసి కమల్ కిషోర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధర్పల్ గంగాధర్, ఎంపిటిసి అవార్ సురేష్, నౌషా నాయక్, శెట్కార్ సాహిల్, సాయిని అశోక్, పుల్లెన్ వెంకట్, సాయిని బస్వరాజ్, చింతల హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు

## లింగారెడ్డి పేట గ్రామంలో 68 తులాల బంగారం చోరీ



మనోహరాబాద్, మార్చ్ 09 ( ప్రజా జ్యోతి ) మండల పరిధిలో లింగారెడ్డి పేట గ్రామంలో 68 తులాల బంగారం చోరీకి గురైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. లింగ రెడ్డి పేట గ్రామానికి చెందిన మాదాసు రమేష్, కళ్ళకల్ లోని ఓ ప్రైవేటు పరిశ్రమలో పనిచేస్తున్నాడు. మా దాసు రమేష్, తన మామ పది రోజుల క్రితం చనిపోగా ఈ నెల ఆరవ తేదీన దశ దినకర్మకు రమేష్ కుటుంబంతో వెంకటాయపల్లి గ్రామానికి వెళ్ళాడు తిరిగి ఎనిమిదవ తేదీన రమేష్ ఇంటికి వచ్చి చూడగా ఇంటికి వేసిన తాళాలు పగుల కొట్టి ఉండటం చూసి కంగు తిన్నాడు. దీంతో ఇంట్లోకి వెళ్లి దాచిన బంగారం బిస్కెట్లు 5 వాటి విలువ 50 తులాలు బీరువాలో 18 తులాల నగలు లేకపోవడం గమనించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు క్లూస్ టీం తో శనివారం మాదాసు రమేష్ ఇంట్లో ఆధారాలు సేకరించారు. తూప్రాన్ సీఐ కృష్ణ పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

## అమ్మ దర్శనం అమోఘం

* చైర్మన్ బక్కివెంకటయ్య



మెదక్ ప్రజాజ్యోతి :(ఏడుపాయల) ప్రభుత్వ యంత్రాంగం చేసిన ఏర్పాట్లపై భక్తుల నుండి విశేష స్పందన లభిస్తుందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతెలిపారు.శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సమేతంగా నవదుర్గ అమ్మవారి దర్శనానికి విచ్చేశారు.ఆయనకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికిన పాలకమండలి సభ్యులు అర్చకులు వేదమంత్రాలతో ఆ అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు అనంతరం ఆలయ విశిష్టతను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనదుర్గ అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.ప్రభుత్వ యంత్రాంగం చేసిన ఏర్పాట్లపై భక్తుల నుండి విశేష స్పందన లభిస్తుందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు.

## అమ్మ దయతో పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సంతోషంగా ఉండాలి

* కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా



శివంపేట ప్రజాజ్యోతి: శివంపేట గ్రామంలో జరుగుతున్న దుర్గ భవాని జాతర మహోత్సవంలో పాల్గొన్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గమ్మ దయతో పంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మను కోరుకున్నట్టు తెలిపారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్,వగ్రె మల్లేష్ యాదవ్,బిస్కుందు అంజయ్య,షేక్ అలీ,బిస్కుందు నగేష్,ముత్యాలు,కుమార్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్,సంగని శ్యామ్,సంగని భరత్,సోను భాయ్,సానే ఆనంద్,మెయ్యడి వెంకటేష్,దుర్గ భవాని ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకోవడం సంతోషంగా ఉంది

* ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



శివంపేట ప్రజాజ్యోతి: శివంపేట గ్రామంలో జరుగుతున్న దుర్గ భవాని జాతర మహోత్సవంలో పాల్గొన్న నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గమ్మను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు,అమ్మవారి దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణ గౌడ్,యాద గౌడ్,శ్రీనివాస్ గౌడ్,రామచంద్రన్ గౌడ్, బీచ్కుంది అంజయ్య,ముద్దగళ్ళ లక్ష్మి నరసయ్య,మహేందర్ రెడ్డి,ముయ్యడి మల్లేష్,నరసయ్య,దుర్గ భవాని ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆశీస్సులతో ప్రాంతం చల్లగా ఉండాలి



* నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి

మెదక్ ప్రజాజ్యోతి :మార్చి 09 : ఏడుపాయల జాతర సందర్భంగా వనదుర్గ అమ్మవారిని నర్సాపూర్ శాసన సభ్యురాలు. సునీత లక్ష్మిరెడ్డి దర్శించుకున్నారు శనివారం నర్సాపూర్ శాసన సభ్యురాలు. సునీత లక్ష్మిరెడ్డి ఏడుపాయల అమ్మవారి దర్శనానికి విచ్చేశారు పాలకమండలి సభ్యులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శాసనసభ్యులను ఆశీర్వదించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనదుర్గ భవాని అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని అమ్మవారి ఆశీస్సులతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి మోహన్ రెడ్డి, చైర్మన్ బాల గౌడ్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య డిపిఓ యాదయ్య తహ సిల్దార్ లక్ష్మణ్ బాబు, ఎంపీపీ మంజుల కాశినాథ్, జడ్పీటీసీ మేఘమాల సంతోష్, మండల పార్టీ తెరాస అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా, యువత అధ్యక్షులు సంతోష్ రావు, మాజీ సర్పంచ్ లు రాజగౌడ్, నర్సిములు, సందీప్, గోదావరి, మండల గౌడ సంఘం అధ్యక్షులు వెంకట్ గౌడ్ (గజినీ ) శ్రీనివాస్ రెడ్డి నరేందర్ రెడ్డి,ప్రభాకర్, చెన్నయ్య, చిన్న రాములు, వెంకటేష్, నర్సిములు,సంబంధిత అధికారులు సూర్య శ్రీనివాస్, మధు, శ్రీనివాస్, లష్మినారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

* నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి; ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేటలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో శనిగలు పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.. రైతులకు మద్దతు ధర కల్పించడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎక్కడైనా అన్యాయం జరిగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో శనిగలు మద్దతు ధర క్వింటాలుకు రూపాయలు 5440.. ప్రొద్దుతిరుగుడు మద్దతు ధర రూపాయలు 6780 చెల్లించడం జరుగుతుందన్నారు.. గత ప్రభుత్వ హయాంలో వరి యి పంటలో రైతుల వద్ద నుండి తరుగు ఎక్కువగా తీసుకున్నారని.. ప్రస్తుతం అలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.. ఈ కార్యక్రమంలో పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మార్క్ ఫెడ్ డి ఎం క్రాంతి .. ఏడిఏ రాంప్రసాద్.. పిఎసిఎస్ చైర్మన్ సంజీవరెడ్డి.. పిఎసిఎస్ సీఈవో రవీందర్.. మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్, ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్, నారా గౌడ్, ఆర్యన్ సంతోష్ కుమార్ , సంగమేశ్వర్, మాజీ ఎంపీపీ రాజు, కంచరి మానయ్య ,ఆయా గ్రామాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి: బి.ఆర్.ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి అప్పుల పాలుచేసి రాష్ట్రాన్ని మొత్తం భ్రష్టు పట్టించారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి విమర్శించారు.. శనివారం పెద్ద శంకరంపేట లోని ప్రియాంక కాలనీలో 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల బి.ఆర్ ప్రభుత్వ కాలంలో మిగులు బడ్జెట్గా ఉన్న రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా మార్చారని వివరించారు.. గతంలో నారాయణఖేడ్ బై ఎలక్షన్ లో మాజీ మంత్రి హరీష్ రావు ఈ ప్రాంతానికి ఎన్నో అభివృద్ధి పనులకు హామీలు ఇచ్చారే కానీ పనులు మాత్రం చేపట్టలేదని వివరించారు.. ఇప్పటికీ పెద్ద శంకరంపేట నుండి నార్సింగ్ రోడ్డు పనులు ఇంకా పూర్తి కాలేదన్నారు.. అసెంబ్లీ సాక్షిగా బి ఆర్ ఎస్ నాయకులు ఎన్నో హామీలు ఇచ్చారని.. వాటిని ఏమాత్రం నెరవేర్చలేదని పేర్కొన్నారు.. స్థానిక టిఆర్ఎస్ నాయకుల నుండి రాష్ట్రస్థాయి టిఆర్ఎస్ నాయకుల వరకు భూ కబ్జాలు రియల్ ఎస్టేట్ ల రూపంలో అప్రజాస్వామికంగా ధనార్జనకు పాల్పడ్డారని పేర్కొన్నారు.. ఎవరైనా టిఆర్ఎస్ నాయకుల ను ఎదిరిస్తే పోలీసుల తో అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేసిన ఘనత బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు దక్కిందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ కు అనుకూలంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతుందని వివరించారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధుసూదన్.. మాజీ సర్పంచులు అలుగుల సత్యనారాయణ అంజిరెడ్డి.ఆర్యన్ సంతోష్ కుమార్ ,. జనార్దన్.. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నారా గౌడ్.. పెరుమానులు గౌడ్.. దాచా సంగమేశ్వర్.. సాయిలు గంగారెడ్డి.. కాంగ్రెస్ యూత్ పట్టణ అధ్యక్షుడు జైపాల్ గౌడ్ కాంగ్రెస్ యూత్ టౌన్ అధ్యక్షుడు భానుచందర్ గౌడ్, విట్టల్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాబా హోటల్ మూసివేయాలంటూ ఆందోళన

* గ్రామపంచాయతీ అనుమతి లేదు
* గోవు మాంసంతో వంటకాలు చేస్తున్నారని బిజెపి ఆర్ఎస్ఎస్ గ్రామస్తుల ఆందోళన



మనోహరాబాద్, మార్చ్ 09 ( ప్రజా జ్యోతి ) మండలంలోని ముప్పిరెడ్డిపల్లి, జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఓ దాబా హోటల్ ఎలాంటి అనుమతులు లేకుండా గోవు మాంసంతో బిరియాని ఇతర వంటకాలు నిర్వహిస్తున్నారని. శనివారం, బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులు తో పాటు ముప్పిరెడ్డిపల్లి గ్రామస్తులు దాబా హోటల్ మూసివేయాలని ఆందోళనకు దిగారు. 44వ నెంబర్ జాతీయ రహదారికి ఆనుకొని నూతనంగా శ్రీ ఆకృతి దాబా హోటల్ ఏర్పాటు చేసి లారీ ట్రాన్స్పోర్ట్ వాళ్లకు స్థానిక ప్రజలకు గో మాంసంతో వంటకాలు నిర్వహిస్తున్నారు. అని బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులతో కలిసి ముప్పిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఆందోళనకు దిగారు. వెంటనే దాబా హోటల్ మూసివేయాలని ఆందోళన చేపట్టారు .

## అన్ని దానాల కన్నా రక్తదానం మహాదానం

* ఎవరికి రక్తం అవసరం ఉన్న సందీప్ రెడ్డి అక్కడే
* ఇప్పటికే కొంత మందికి రక్తదానం చేసిన యువకుడు

రాయపోల్ మార్చి 9 (ప్రజా జ్యోతి): రక్తదానం ఎవరికీ అవసరం ఉన్న అప్పుడే సిద్ధమై తన సొంత ఖర్చులతో ఆసుపత్రులకు వెళ్లి రక్తదానం ఇచ్చి మానవత్వాన్ని చాటుకుంటున్నాడు. రా యపోల్ మండల కేంద్రానికి చెందిన గల్వసందీప్ రెడ్డి రక్తదానం చేయడం లో ఎంతో ఆసక్తి చూపుతాడు. ఇప్పటికే ఎంతోమందికి రక్తదానం ఇచ్చి మానవత్వాన్ని చాటుకుంటూ మరి కొంతమందికి స్ఫూర్తిని కల్పిస్తున్నాడు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరంలో ఆయన ఎంతోమందికి రక్తదానం చేశారు. రక్తం దానం ఇవ్వడానికి ఎంతోమంది భయపడుతారని. కానీ సందీప్ రెడ్డి రక్తదానం చేయడానికి ముందుకు వస్తాడు. కాగా మండల కేంద్రానికి చెందిన తప్పతి శేఖర్ భార్యకు ఆపరేషన్ అవసరం ఉండగా ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉండగా ఆయనకు ఫోన్ సమాచారం రావడంతో వెంటనే స్పందించి ఆసుపత్రికి వెళ్లి ఓ పాజిటివ్ రక్తం ఇవ్వడం జరిగింది. రక్తదానం ఎంతో గొప్పదని ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని ఆయన పేర్కొన్నారు.



# ప్రజల గుండెల్లో చిరంజీవిగా నిలిచిన ప్రజా నాయకుడు

* తుది శ్వాస వరకు తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసి నాయకుడు
* జిన్నారం పెద్ద గౌని ప్రసాద్ గౌడ్



శివంపేట ప్రజాజ్యోతి: మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి ఒక సామాన్యుడిగా రాజకీయ ప్రవేశం చేసి,అతి చిన్న వయసులోనే నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు పొందిన జిన్నారం పెద్దగోని ప్రసాద్ గౌడ్ జీవితం నేటితరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకమని చెప్పొచ్చు,తన రాజకీయ ప్రవేశం చేసి నుంచి తుది శ్వాస విడిచే వరకు తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసి ప్రజల గుండెల్లో చిరంజీవిగా నిలిచిన గొప్ప ప్రజానాయకుడు జిన్నారం పెద్దగోని ప్రసాద్ గౌడ్,శివంపేట మండలం గూడూరు గ్రామంలో జన్మించిన ప్రసాద్ గౌడ్ చిన్నతనం నుండి చదువులో చురుకుదనం చూపిస్తూ,,,,, ప్రజాసేవ కార్యక్రమాలు చురుగ్గా పాల్గొనేవాడు,ప్రజలకు ఏదైనా మంచి చేయాలని ఉద్దేశంతో విద్యాభ్యాసం అనంతరం చిన్న వయసులో రాజకీయ ప్రవేశం చేసి ఉమ్మడి శివంపేట గ్రామపంచాయతీ సర్పంచిగా పోటీచేసి,(అనంతరం ఎంపీటీసీగా గెలిచారు) గెలుపొందారు, అప్పట్లో ఉన్న రాజకీయానికి భిన్నంగా ప్రజాసేవ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తూ రాజకీయ ప్రస్తానాని ముందు కొనసాగించారు,జిన్నారం పెద్దగోని ప్రసాద్ ఒక మధ్య తరగతి కుటుంబానికి చెంది కూడా తన ఆర్థిక పరిస్థితులు తన మనుగడకే ఇబ్బందికరంగా ఉన్నా నిరంతరం ప్రజాసేవకు అంకితమై శివంపేట మండలంలోని గ్రామ గ్రామాల ప్రజలందరి గుండెల్లో చిరస్తాయిగా నిలిచిపోయారు.తాను మొట్టమొదటిసారిగా మేజర్ శివంపేట గ్రామపంచాయతీకి సర్పంచ్ గా వివిధ రంగాలలో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకే అంకితమైన మహానుభావుడు.శివంపేట గ్రామంలో మంచినీటి కారణంగా మహిళలు ఒక కిలోమీటర్ వరకు ప్రయాణించి మంచినీళ్లు తెచ్చుకున్న రోజుల్లో,,,,,మొట్టమొదటి ప్రాధాన్యత త్రాగే నీళ్లకు ఇచ్చి శివంపేట గ్రామంలో బోరు బావులు తవ్వించి,వాటర్ ట్యాంకు నిర్మించి ఒక్క సంవత్సరంలోనే శివంపేట గ్రామంలోని ప్రజలందరి దహార్తిని తీర్చిన మహనీయుడు.ఆ రోజుల్లో మహిళలు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో రాత్రిపూట వాటర్ ట్యాంక్ వద్దనే నిద్రించేవారు. అలాంటి ప్రజాప్రతినిధులు చాలా అరుదు.ఒకవైపు రోడ్ల విస్తరణ మరోవైపు విద్యుత్ శక్తి అభివృద్ధిలో తన వంతు కృషిచేసి విజయాన్ని సాధించారు.ప్రతి తాండాకు రోడ్ల నిర్మాణము చేస్తూ ప్రతి తాండాలో ట్రాన్స్ఫార్మర్లను బిగించడం జరిగినది.ప్రతి తండాల్లో ప్రాథమిక పాఠశాల భవనాలను ప్రసాద్ హయాంలోనే నిర్మించడం జరిగింది అని గిరిజన మహిళలకు గిరిజనులకు,అండదండగా ఉంటూ వారికి అవసరమైన వ్యవసాయ సంబంధమైనవి ప్రభుత్వం నుండి అందేటట్లుగా చూశారు,గూడూరు శివంపేట గ్రామంలో ఎన్నో ప్రజా కార్యక్రమాలు చేపట్టారు అని,ఒకవైపు వైద్యాలయాలు, రెండవ వైపు పాఠశాలలు అభివృద్ధి చేశారు. యువకులకు ప్రోత్సాహాన్ని అందించారు.విద్యార్థులు యువకులు క్రీడలలో రాణించేలా చర్యలు తీసుకున్నారు.ఇలా చెప్పుకుంటూ పోతే గ్రామ గ్రామాల్లో ప్రసాద్ చేసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయి .ప్రసాద్ గౌడ్ సోదరుడు హైకోర్టు న్యాయవాది జిన్నారం శివకుమార్ గౌడ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు,ప్రసాద్ గౌడ్ జీవితంలో జరిగిన ఒక సంఘటనను గుర్తుచేస్తూ,,,,, ప్రసాద్ పెళ్లి జరిగే సమయంలోనే తాను నివసిస్తున్న గదికి తలుపులు లేనందువల్ల,గ్రామపంచాయతీ వద్ద ఉన్న తలుపులు తెచ్చి బిగించుకోమని తను సలహా ఇస్తే,,,,లేదన్న ప్రజల ఆస్తిని మనం ఆశించకూడదు అన్నాడు అని గుర్తు చేశారు,అప్పుడు తన సొంత డబ్బులతో తలుపులు చేయించడం జరిగింది అన్నారు,తాను బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నా తన ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా తనకు మందుల గురించి ఇచ్చిన డబ్బులు కూడా ప్రజాసేవకు వెచ్చించేవారు.తనకు ఒక షర్టు కుట్టించుకోవాలన్న ఇబ్బందికరంగా ఉండేది.అట్టి పరిస్థితుల్లో పెళ్లి అయిన ఒక మాసంలోనే క్యాన్సర్ బయటపడి సేవా కార్యక్రమంలో నిమగ్నమయ్యారు,శివంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణము ,ట్రాన్స్ఫార్మర్ల నిర్మాణము.పోస్ట్ ఆఫీస్,లైబ్రరీలు రోడ్లు పశుశాలలు వైద్యశాలను తన స్వశక్తితో ప్రభుత్వం నుండి రావలసిన నిధులను సేకరించి అభివృద్ధి పరిచారు.ఈ ప్రాంతంలో ఈరోజు హై టెన్షన్ లైన్ ఉందంటే అది ప్రసాద్ యొక్క అవిరళ కృషి ఆనాడు కల్వకుంట్ల చంద్రశేఖర్ గారు విద్యుత్ శాఖ మంత్రిగా ఈ ప్రాంతం నుంచి ప్రయాణిస్తున్నప్పుడు రాస్తారోకో చేసి వారికి నివేదించి,అప్పటికప్పుడు ఎస్టీ లైన్ వేయించి రైతులు తమ వ్యవసాయానికి సరిపోయేలా విద్యుశక్తిని అందించడానికి కృషి చేశారని గుర్తు చేశారు,ప్రసాద్ గౌడ్ క్యాన్సర్ తో బాధపడుతు చికిత్స పొందుతు జస్ లోక్ ఆస్పత్రి బాంబేలో చివరి శ్వాసను విడిచి పరమపదించిన వెంటనే ఒక న్యాయవాదిగా ప్రసాద్ కుటుంబానికి పెద్ద సోదరునిగా ఎంతో వేదనకు గురై ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి,ప్రజాక్షేమమే ఉద్దేశంతో 2004లో జిన్నారం పెద్ద గౌని ప్రసాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించడం జరిగింది అని,ఆ రోజు నుండి నేటి వరకు నిరంతరంగా మా చేతనైనంతవరకు మాకు తోచిన విధంగా ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నాము.మేము చేసే కార్యక్రమాలు నిస్వార్థంగా రాజకీయాలకు అతీతంగా కార్యక్రమాలు మా ట్రస్ట్ఆధ్వర్యంలో చేస్తున్నామని,మేనేజింగ్ ట్రస్టీ మా సొంత మేనల్లుడు వై,రమణ గౌడ్,ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించినప్పటి నుండి నా వెంట ఉండి సేవా కార్యక్రమాలకు చేయూతనిచ్చారు.రమణ గౌడ్ ఒక పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రసాద్ ట్రస్ట్ చేసి కార్యక్రమాలకు రాజకీయ వ్యవహారాలకు ఏలాంటి సంబంధం లేదు అని ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించవలసిందిగా తెలియజేస్తున్నాను అన్నారు,ప్రసాద్ సేవా కార్యక్రమంలో భాగంగా 100 కార్యక్రమాలు చేసాము అవన్నీ ఇక్కడ వివరించలేను అని ముఖ్యంగా పాఠశాలల అభివృద్ధి, చెంది గ్రామంలో పరిశుద్ధ మంచినీటి ప్లాంట్ నిర్మాణం.గూడూరు శివంపేట,పోతులబొగుడ గ్రామాలకు రెండుసార్లు డస్ట్ బిన్స్ అందించడం,వివిధ గ్రామపంచాయతీలో మొక్కలు నాటడం,శివంపేట జిల్లా పరిషత్ హై స్కూల్లో మొక్కలు నాటి ట్రీగార్డులు బిగించి సంరక్షించినందువల్ల ఈనాడు మొక్కలు పెరిగి ఆహ్లాద వాతావరణాన్ని అందిస్తున్నాయి అని,జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రసాద్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు రెండు లక్షలు వెచించి మూడు గదుల నిర్మాణం చేయడం, హై స్కూల్లో 8వ తరగతి 9వ తరగతి పిల్లలకు స్టీల్ బెంచీలు అందించడం, స్కూలుకు మైక్ సెట్ అందించడం జరిగింది అని,ప్రతి సంవత్సరము విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉండే స్కాలర్షిప్లు ఇవ్వడము నోట్ బుక్ ల పంపిణీ స్కూల్ బ్యాగుల పంపిణీ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాం.శివ్వం పేట హైస్కూల్లో మండల స్థాయిలో గల పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు 40 మందికి ఒకేసారి ప్రోత్సాహకాలు,జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున మెగా మెడికల్ క్యాంపు నిర్వహించి మండల స్థాయి ప్రజలకు 20 మంది నిపుణుల డాక్టర్ ద్వారా ఉచిత సేవలు అందించి ఉచిత మందులు ఇవ్వడం జరిగింది అని,గూడూరు గ్రామంలో మూడు రోజులు నిరంతర నేత్ర శిబిరము నిర్వహించి శివంపేట గూడూరు గ్రామ ప్రజలకు నేత్ర చికిత్సతో పాటు ఉచిత కళ్ళద్దాలు అందించడం,శివంపేట గూడూరు గ్రామంలో పలుసార్లు దుప్పట్ల పంపిణీ చెయ్యడం ,నిరంతరంగా అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నాం అన్నారు,గూడూరు గ్రామంలో ఎన్నోసార్లు వృద్ధులైన వారికి వస్త్రాలు అందజేశాం అని,పండుగ సమయంలో ముస్లిం సోదరులకు పండుగకు సరి పడే సరుకులు అందించాం,నూతన వస్త్రాలు కూడా అందించడం జరిగింది. రకరకాల వ్యాధులతో బాధపడుతున్న ఎందరో రోగులకు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది గుర్తు చేశారు,ఇల్లు నిర్మాణం చేసుకునే వారికి కూడా మా వంతు సహకారం అందించాం. ఎన్నోసార్లు గూడూరు గ్రామంలో గృహిణులకు మహిళలకు బహుమతులను అందజేశాం అని కస్తూర్బా స్కూలును దత్తత తీసుకొని పాఠశాలలో సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరించాం. సోలార్ ఫెనిషింగ్ చేయించాం ఎల్ఈడి లైట్లు చేయించాం ఉపాధ్యాయులకు సిబ్బందికి కుర్చీలు అందించాం అని అన్నారు,నిరంతరంగా అశోక్ కుమార్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ప్రోత్సాహకాలు స్కూల్ ప్యాడ్స్ బిస్కెట్లు పళ్ళు లాంటివి అందిస్తున్నాం అని,నాణ్యతమైన విద్యను భవిష్యత్తులో నాణ్యతమైన క్రమశిక్షణతో కూడిన జీవితాలు ఏర్పరచుకునేలా సలహాలను అందిస్తున్నాం.ఇక ముందు అందిస్తాం గుడూరు గ్రామంలో 70 ఎల్ఈడి లైట్లు, మిగతా గ్రామలలో 30 ఎల్ఈడి లైట్లు వేయించడం జరిగింది అని గూడూరు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థకు 8 లక్షల రూపాయలను లోన్ కింద డ్రైనేజ్ పైపులు వేయడానికి ఆర్థిక సహాయం అందించడం జరిగినది అని, గ్రామంలో బోర్వెల్స్ వేసి ప్రజల దహార్తీ కి శుద్ధ నీరు అందించడం జరుగుతుంది అని అదేవిధంగా కస్తూర్బా స్కూల్ విద్యార్థులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఇదే బోర్వెల్ ద్వారా నీళ్లు అందించడం జరిగింది అని అన్నారు,శివంపేట పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలుబిగించామని,నిరుపేదైన మహిళలు విద్యార్థులకు ఇల్లు నిర్మాణంతోపాటు కుట్టు మిషన్లు అందించడం ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేశాం అన్నారు,మేము ప్రసాద్ ట్రస్ట్ 2004లో స్థాపించినప్పుడు తయారుచేసిన లోగోలో సర్వ మతాలను దృష్టిలో ఉంచుకొని చేసిన లోగో అందులో వైద్యాలయాలకు,విద్యాలయాలకు, దేవాలయాలు,మసీదులు, చర్చిలు,తోబాటు తాగునీటి, వ్యవసాయం,ప్రకృతిని కాపాడే వృక్షాలు,వృద్ధుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని చేసిన లోగో.మీకు ఇక్కడ ఉన్న బ్యానర్ పైన కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తుంది అన్నారు,అప్పటి జిల్లా కలెక్టర్ దినకరన్ ద్వారా వెబ్సైట్ ప్రారంభించుకోవడం ఎప్పుడు అవకాశం ఉన్న ప్రజాసేవలో ముందుండి మా సొంత అవసరాలు వ్యవహారాలను పక్కకు పెట్టి మా కుటుంబాల సంక్షేమం పక్కకు పెట్టి ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నాము అని అన్నారు,ఈ మధ్య ఆరోగ్య కారణాల వల్ల ఆధ్యాత్మిక కార్యక్రమాల పై ధర్మ సంబంధమైన సేవా కార్యక్రమం పై మాత్రమే దృష్టిని సారిస్తున్నాం,,,,,,ప్రభుత్వం నుండి ప్రజాప్రతినిధులు అందించే సేవల్లాగా మేము సేవలు చేయలేం. మాకు సముచితం అనిపించిన సహాయాన్ని మాత్రమే మే అందించగలం అన్ని సందర్భాల్లో వారు గుర్తు చేశారు,నేను వ్యక్తిగతంగా చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలకు పత్రిక విలేకరి మిత్రులు అందిస్తున్న సహకారం హర్షనీయమని,సంతోషకరమని వాక్యానించారు,అనంతరం మాట్లాడుతూ,,,,,,రేపు దొంతి గ్రామంలో ఒక వీధిలో పిట్ల సత్యనారాయణ నా చిరకాల మిత్రుడు ఎన్నో రోజుల నుంచి కోరుతు నందు వల్ల రమణ గౌడ్ కూడా సూచించినందువల్ల బోర్వెల్ వేయాలని నిర్ణయించాం అని తెలియజేస్తున్నాను సాయంత్రం మూడు గంటలకు బోర్వెల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయబడుతుంది తెలిపారు,జైహింద్, జై భారత్ సర్వేజనా సుఖినోభవంతు.

## బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా టి.శ్రీదేవి

వికారాబాద్ ప్రతినిధి, మార్చ్ 09(ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా వికారాబాద్ మున్సిపల్ 24వ వార్డు కౌన్సిలర్ టి.శ్రీదేవి నియమితులయ్యారు. బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర డాక్టర్ శిల్పారెడ్డి తన



కార్యవర్గాన్ని నియమించారు. రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలిగా నియమితులైన టి.శ్రీదేవి శనివారం విలేకరులతో మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి పదవిని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. కేంద్రంలో మూడోసారి మోడీ ప్రభుత్వం ఏర్పడుతుందని తెలిపారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా పార్లమెంట్ స్థానాలను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపొందేందుకు శక్తివంచన లేకుండా కృషి ఇస్తామన్నారు. పార్టీ ఏ పని అప్పగించిన చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

## మహా శివుడి తయారీ కళాకారులకు ఘన సన్మానం

తాండూర్ మార్చ్ 9 ప్రజా జ్యోతి : తాండూర్ మండలం అంతారం తండా వెలసిన భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాల దేవస్థానంలో ప్రతిష్టించిన అతి పెద్ద మహాశివుడి విగ్రహాన్ని ఉ



రుపొందించిన రూపశిల్పి మహారాష్ట్రకు చెందిన మారుతీ, ఉదయ్ అనే కళాకారులను భూకైలాస్ వ్యవస్థాపకుడు వాసు పవర్ నాయక్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. భూకైలాస్ దూతశ జ్యోతిర్లింగాల దేవస్థానంలో శివరాత్రి నీ పురస్కరించుకుని వార్షికోత్సవ జాతర ఉత్సవాలకు వచ్చిన కళాకారులను శాలువాతో సన్మానించి నూతన వస్త్రాలను సమర్పించారు. ఇంత గొప్ప కళాకారులను ఎన్ని విధాలుగా ఆదుకున్న తక్కువేనని చెప్పారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

– భక్తిశ్రద్ధలతో స్వామివారి పల్లకి సేవా

తాండూర్ మార్చ్9ప్రజా జ్యోతి:– తాండూర్ మండలం అంతారం తండాలో వెలసిన భూకైలాస్ దోశ జ్యోతిర్లింగాల దేవస్థానంలో శివ పర్వతల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భూకైలాస్ వ్యవస్థాపకులు వాసుపవర్ నాయక్, శంకర్ నాయక్ పవర్ నివాసము నుండి భాజా





భజంత్రీలు మంత్రోచ్చారణలతో శివపార్వతులను పల్లకిలో ఊరికింపుగా తరలివెళ్ళి కళ్యాణోత్సవ మంటపానికి తీసుకెళ్లారు. వేదం పండితులు మంత్రోచరణలతో శివ పర్వతుల కళ్యాణం కమనీయంగా సాగింది. తదుపరి స్వామి వారి ఆశీస్సులు తీసుకునేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. మూడు రోజులుగా సాగిన జాతర ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గట్టి బందొబస్తుతో పాటు అన్ని ఏర్పాట్లు చేశారు.అలాగే ఆలయానికి వచ్చిన భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పలు ప్రాంతాలకు చెందిన భక్తులు తండావాసులు కళాకారులు బరిగా తరలివచారు.

## వివాహిత మహిళా అదృష్టం

–పోలీసులకు ఫిర్యాదు చేసిన భర్త

తాండూర్ మార్చి 9 ప్రజా జ్యోతి: వివాహిత మహిళా అదృష్టమైన ఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్మకన్య గ్రామంలో చోటుచేసుకుంది.



ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ మండలం ఎల్మకన్న గ్రామానికి శిరీష 22 సంవత్సరాల మహిళ ఈనెల 5న సాయంత్రం సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయినట్లు వివాహిత భర్త అయినా శ్రీనివాస్ ఫిర్యాదు చేసినట్లు ఎస్సై ఒక ప్రకటనలో తెలియజేశారు. తప్పిపోయిన మహిళ శిరీషకు ఇద్దరు పిల్లలు కూడ ఉన్నట్లు చెప్పారు. మహిళ తప్పిపోయిన నాటినుండి ఆమె ఆచూకీ కోసం భర్త శ్రీనివాస్ తెలిసిన బంధువుల వద్ద వెతికిన ఫలితం లేదని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై వివరించారు. ఇంట్లో నుండి వెళ్లిపోయిన మహిళ వంటిపై తెల్లటి లెగ్గిన్ చున్ని నీలి రంగు డ్రెస్సు వేసుకున్నట్లు భర్త ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. అదే గ్రామానికి చెందిన బొడ్డుశ్రీశైలం అనే వ్యక్తిపై అనుమానం ఉన్నట్లు భర్త శ్రీనివాస్ పోలీస్ లకు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు చెప్పారు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ వివరించారు.

# బీఆర్ఎస్ పార్టీకి రాంరాం

### ముకుమ్మడిగా రాజీనామ చేసిన పెద్దేముల్ మండల నేతలు

### వికారాబాద్ జిల్లా అద్యక్షులు ఆనంద్ లేఖ

పెద్దేముల్ మండలం (ప్రజా జ్యోతి )మార్చ్ 09 బీఆర్ఎస్ పార్టీ కి రాం రాం పెద్దేముల్ మండలానికి సంబంధించిన సీనియర్ నయకులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిఎల్ డి.ఏ మాజీ చైర్మన్ గాజీపూర్ నారాయణ రెడ్డి.మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై. నర్సిములు.జిల్లా డిసిసిబి డైరెక్టర్



నారాయణ గౌడ్. రైతు సమన్వయ సమితి కన్వీనర్ఇందూర్ ప్రకాష్. మంబాపూర్ ఎంపీటీసీ. శ్రీనివాస్. కందనెల్లి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి.గేమ్య నాయక్.మాజీ ఉపసర్పంచ్ రామునాయక్. పార్టీ సీనియర్ నాయకులు రుద్రారం అంజిల్ రెడ్డి. పెద్దేముల్ మైనార్టీ నాయకులు అజాంఖాన్. విట్టల్.బందప్ప.మాన్ సింగ్.రవి బీఆర్ఎస్ పార్టీ శాశ్వత సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు.శనివారం పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామంలో నారాయణ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వాళ్ల తమ నిర్ణయాన్ని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేమందరము 1994 నుండి పట్నం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరి ఆయన వెంటఉండి పనిచేశామన్నారు అలాగే గత పది సంవత్సరాల నుండి మాజీమంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్.ఎస్ పార్టీలో కొనసాగడం జరుగుతుందనిఅన్నారు.గత ఎమ్మెల్యే ఎలక్షన్లలో బిఆర్ఎస్పార్టీ తరపున మహేందర్ రెడ్డి కి టికెట్ రాకున్నా మేమందరం కూడా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రోహిత్ రెడ్డి. గెలుపుకు కృషి చేశామన్నారు కానీ రోహిత్ రెడ్డి వర్గం మమ్మల్ని నమ్మలేదు మాకు పార్టీ లో సరైన గుర్తింపు ఇవ్వలేదు అందువల్ల మూకుమ్మడి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు మా రాజీనామా పత్రాన్ని వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ కు,మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి అందజేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మా భవిష్యత్తు కార్యాచరణ వెల్లడిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు

## ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న ఎఫ్ టు ఎఫ్ డాబా యాజమాన్యం

వికారాబాద్ ప్రతినిధి, మార్చి09(ప్రజా జ్యోతి): ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చని గడ్డి, పరిశుభ్రతతో పాటు





నాణ్యమైన భోజనం అందిస్తున్నందుకు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్నారు ఎఫ్ టూ ఎఫ్ డాబా నిర్వాహకులు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రిసెర్చ్(ఐసిఏఆర్) – నేషనల్ మీట్ రీసర్చ్ ఇసిటిట్యూట్ (ఎన్ఎంఆర్ఐ) హైద్రాబాద్ అధికారులు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ అనంతగిరి లోని శ్రీ అనంత పద్మనాభస్వామిని దర్శించుకున్నారు. అనంతరం మంచి భోజనం కోసం గూగుల్ లో సెర్చ్ చేయగా ఎఫ్ టూ ఎఫ్ డాబా తారసపడింది. దీంతో పరిగి నుండి కోడంగల్ రోడ్ లో ఉన్న ఎఫ్ టూ ఎఫ్ దాబా కు వారు చేరుకుని అక్కడి దాబా పరిసరాలను పరిశీలించారు. దాబా నిర్వాహకులు అబ్దుల్ బాసిత్, ఎండి అజీజ్, దుర్గా ప్రసాద్



లను దాబా యొక్క విశేషాలను అడిగి తెలుసుకున్నారు. దాబాను అందంగా, ఆహ్లాదకర వాతావరణం, పరిశుభ్రంగా ఉంచడం, స్థానికంగా రైతుల నుంచి నేరుగా కూరగాయలు కొని వారికి ఉపాధి కల్పిస్తున్నట్లు నిర్వాహకులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా 12 మంది స్థానికులకు ఉపాధి అవకాశాలను కల్పించామని చెప్పారు. మంచి నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించడంతో సంతృప్తి చెందారు అధికారులు. యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఐసిఏఆర్-నేషనల్ మీట్ రీసెర్చ్ ఇసిటిట్యూట్ 25వ వార్షికోత్సవ వేడుకలు గత నెల 22వ తేదీన నిర్వహించారు. ఈ వేడుకలలో ఐసిఏఆర్ డైరెక్ట్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాటక్ చేతుల మీదుగా ఎఫ్ టూ ఎఫ్ నిర్వాహకులు అబ్దుల్ బాసిత్, ఎండి అజీజ్, దుర్గా ప్రసాద్ లకు ఉత్తమ ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ సంస్థ అధికారుల చేత ఉత్తమ పశంస పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇకముందు కూడా దాబాకు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించడంలో కాంప్రమైజ్ కామన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం

### –శివనామ స్మరణతో మార్మోగిన జీవన్గి

### –ఘనంగా రథోత్సవం .. నేడే కుస్తీ పోటీలు

బషీరాబాద్ మార్చి 09 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలంలో కాగ్ననది ఒడ్డున వెలసిన మహాదేవ అని శివనామ స్మరణంతో జీవన్గి మొత్తం మారుమోగడంతో జీవన్గి గ్రామ పెద్దలు యువకులు





సుప్రసిద్ధమైన జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర మహాశివరాత్రి పురస్కరించుకొని శనివారం రోజు అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం పట్లోళ్ల సునీత వీరారెడ్డిని కూర్చోబెట్టి అంగరంగ వైభవంగా వివిధ గ్రామాల నుండి ప్రజలు భారీ ఎత్తున తరలి రావడం జరిగింది గ్రామంలో యువకులు మహిళలు కళ్యాణ మండపంలో భక్తుల సమక్షంలో పూజారుల చేత కర్ణాటక హల్కటి మునీంద్ర శివ చార్యుల ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.భక్తుల కోలహాల మధ్య డప్పులతో స్వామివారి రథోత్సవానికి పూల అలంకారతో ప్రత్యేకంగా అలంకరించి ముస్తాబ్ చేయడం జరిగింది. రథోత్సవానికి అన్ని రకాల కుంభంతో పూజా కార్యక్రమం చేసి శ్రీ మునీంద్ర స్వామి వారిని రథంలో కూర్చోబెట్టి, ఆలయ కమిటీ గ్రామ పెద్దలు యువకులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు రథన్ని లాగుతూ హర హర ఆనందోత్సవం చేశారు. మరియు ఆలయ కమిటీ వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

**నేడే కుస్తీ పోటీలు**

బషీరాబాద్ మండలం జీవన్గి మహాశివరాత్రి ఉత్సవాలు కుస్తీ పోటీలు ప్రత్యేకత ఉంటుంది కాగ్న నది ఇసుక దిబ్బలో ఆదివారం రోజ కుస్తీ పోటీలు ఎనిమిది గంటలకు ప్రారంభమవుతాయి ని ,వివిధ గ్రామాల నుండి ఇతర రాష్ట్రాల నుండి కర్ణాటక మహారాష్ట్ర నుండి కుస్తీ పైల్వాన్లు మరియు తెలంగాణ జిల్లాల నుండి వివిధ గ్రామాల నుండి భారీ ఎత్తున యువకులు తరలి రావడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలిపారు. కుస్తీ పోటీలు అయిన తర్వాత ఆలయ కమిటీ వారు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు అందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## నవీన్ కుమార్ రెడ్డికి బీ-ఫామ్ అందజేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

కొత్తూరు మార్చి 09 (ప్రజా జ్యోతి) మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షాద్ నగర్ కు చెందిన నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డికి బీ-ఫామ్ అందజేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించాలని ఆకాంక్షించారు.నవీన్ కుమార్ రెడ్డికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## “శంకరుడి” సేవలో ఎమ్మెల్యే “శంకరయ్య”

### రామేశ్వరంలో స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

### శివరాత్రి సందర్భంగా శివలింగానికి ప్రత్యేక పూజలు

కొత్తూరు మార్చి 09 (ప్రజా జ్యోతి) ఉత్తర రామలింగేశ్వర స్వామి మహిమాన్విత్వ ఆలయమైన రామేశ్వరంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాత్రి సమయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు



చేశారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరుగుతున్న ఆధ్యాత్మిక వేడుకలకు ఎమ్మెల్యే శంకర్ హాజరవగా దేవస్థానం పూజారులు, ఆలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పంచామృతాలతో స్వామికి అభిషేకం చేయించారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. భక్తులకు స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డిని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ దోండ్లపల్లి గిరి గౌడ్

రాజా పూర్ మార్చి 09(ప్రజాజ్యోతి):– సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చంద్ రెడ్డికి మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా ఖరారు చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శుక్రవారం జాబితా



విడుదల చేయడం పట్ల శనివారం యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ దోండ్లపల్లి గిరి గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అందరికన్నా ముందుగా మహబూబ్ నగర్ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి పేరును అధిష్టానం సూచనలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో జరిగిన బహిరంగ సభలో ప్రకటించారన్నారు. మరోవైపు వంశీ చంద్ రెడ్డి మహబూబ్ నగర పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో పాదయాత్రలు నిర్వహించి ప్రజలకు బాగా దగ్గర అయ్యారని గిరి గౌడ్ పేర్కొన్నారు. అధిష్టానం అధికారికంగా ప్రకటించిన జాబితాలో వంశీ చంద్ రెడ్డి పేరు ఉండడంతో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నారని, వంశీ చంద్ రెడ్డిని ఎంపీగా గెలిపించుకోవడం కోసం పార్టీ తరపున కృషి చేస్తామని ఈ సందర్భంగా గిరి గౌడ్ పేర్కొన్నారు.

## సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, మార్చ్ 09 (ప్రజాజ్యోతి): సైన్స్ ఫెయిర్లు విద్యార్థులకు అనేక ప్రయోజనాలను అందిస్తాయిని వారి సృజనాత్మకత,వినూత్న ఆలోచనలను వెలికితీస్తాయని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు.శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్ కాలనీలలో ఎమ్మ ఎస్ ద స్కూల్ వారు



నిర్వహించచన “సైన్స్ ఫెయిర్” కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బాలలను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, తద్వారా విద్యార్థి దశలోనే వారి సృజనాత్మకతకు పదునుపెట్టేలా విజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ కొత్త ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు.విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో కనబరచిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు.ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తులో ఉన్నతమైన చదువులు చదివి, ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని సూచించారు.అనంతరం స్కూల్ యాజమాన్యం కార్పొరేటర్ ని శాలువాతో సత్కరించి మూమెంటో ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి దంపతులు బాపునగర్ కాలనీ హనుమాన్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్,గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,సుధాకర్ రెడ్డి, రవీందర్,స్కూల్ స్టాఫ్,విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయభేరి మోగిద్దాం..!!

### కాంగ్రెస్ ను బలోపేతం చేద్దాం..!!

### మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహా

నందిగామ, మార్చి 09 (ప్రజాజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని నందిగామ



కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ అన్నారు. శనివారం నందిగామ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల గ్రామ కమిటీల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి విజయభేరి మోగిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, నందిగామ సింగల్ విండో చైర్మన్ రాజగోపాల్, మాజీ సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బీడీసీలు పెత్తనం చెలాయిస్తే చర్యలు తప్పవు

– గ్రామాల్లో టెండర్లు వేసిన కేసులు నమోదు చేస్తాం

– మెట్‌పల్లి సీఐ నవీన్



**మెట్‌పల్లి ప్రతినిధి మార్చ్ 9 ( ప్రజా జ్యోతి) :** ఐంగ్రామాల్లో విడీసీలు పెత్తనం చెలాయించి టెండర్లు వేసిన కుల బహిష్కరణలు చేసిన కఠినచర్యలు తీసుకుంటామని శనివారం మెట్ పల్లి సీఐ పి.నవీన్ పేర్కొన్నారు. శనివారం ఆయన ప్రజా జ్యోతి విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో వీడీసీలు గ్రామాల్లో పెత్తనం చెలాయించిన కుల సంఘాల విషయాల్లో జోక్యం తీసుకున్న ,గ్రామాల్లో టెండర్ పాటలు పాడిన కఠినంగా చర్యలు తీసుకుంటామని సీఐ ఘాటుగా హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరికి ఎలాంటి అన్యాయం జరిగినా పోలీస్ స్టేషన్ నేరుగా వచ్చి ఫిర్యాదులు ఇచ్చినట్లయితే తగినటువంటి న్యాయం చేకూరుస్తామని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు. వీడీసీలు ప్రజలను పలు విషయాల పేరుతో ఇబ్బంది చేస్తే మాత్రం ఊరుకునేది లేదని పేర్కొన్నారు. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి ఎక్కువ రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉందని, యువత గంజాయిని సేవించి చెడు మార్గంలో పడవద్దన్నారు. యువత భవిష్యత్తును పెంచుకోవాలని విద్య పట్ల శ్రద్ధ వహించాలని చదువులో రాణించి ఇటు గ్రామానికి అటు కన్న తల్లిదండ్రులకు, అటు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీలో ప్రోటోకాల్ వివాదం

- కాంగ్రెస్ బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం ఉద్రిక్తత
- సర్దిచెప్పిన ప్రభుత్వవిప్ లక్ష్మణ్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్





**జగిత్యాల /అర్బన్/ టౌన్, మార్చి 9 (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణం తహసిల్దార్ కార్యాలయంలో జగిత్యాల అర్బన్, రూరల్ మండలానికి చెందిన 100 మంది ఆడబిడ్డలకు మంజూరైన 1 కోటి రూపాయల విలువగల కళ్యాణలక్ష్మి షాదిముభారక్ చెక్కులు మరియు జగిత్యాల పట్టణానికి చెందిన 203 మంది ఆడబిడ్డలకు మంజూరైన 2 కోట్ల రూపాయల కళ్యాణలక్ష్మి షాదిముభారక్ చెక్కులను పంపిణీ చేయడానికి తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే అధికారులు మాత్రం ఒక ప్రభుత్వ విప్ వడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాత్రమే హాజరవుతారని అధికారులు అనుకోవడంతో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను గుర్తించకపోవడం కళ్యాణలక్ష్మీ బ్యానర్ పై ఎమ్మెల్యే ఫొటో లేకపోవడంతో బీఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడ ప్రోటోకాల్ గుర్తించలేదని ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులకు గుర్తొచ్చిందా అని కాంగ్రెస్ కార్యకర్తలు మండిపడ్డారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే కార్యకర్తలకు సర్ది చెప్పడంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదాలు సద్దుమంగిన్ది. అనంతరం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ దావ వసంత, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అయితే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కళ్యాణలక్ష్మి చెక్కుతో పాటు చీరె పంపిణీ చేస్తామని అనడంతో చీరెలు తెచ్చిన వాహనాన్ని సీజ్ చేయాలని హుకుం జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, ఎంపీపీ మంగలారపు మహేష్, జెడ్పీటీసీ మహేష్, గట్టు సతీష్, బాలముకుందం, ఎమ్మార్వోలు రామ్మోహన్, వరందన్ మాజీ సర్పంచ్లు, నాయకులు, మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటలు

– రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్

– ప్రతి నిరుద్యోగ యువతకు ఉపాధి లభించేలా నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటు

– మన వనరుల్లో మన ప్రాంత ప్రజలకు భాగస్వామ్యం కల్పిస్తాం

– రామగుండంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే







**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి -09:** రామగుండం నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగ సమస్యలు పరిష్కరిస్తూ, భావితరాలకు బంగారు బాటలు వేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. శనివారం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ (టి.ఎస్.- ఎస్.టి.ఇ.పి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగాజాబ్ మేళా కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో మెగా జాబ్ మేళాకు అద్భుతమైన స్పందన వచ్చిందని,నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, దీనిని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రామగుండంలో కూడా నిరుద్యోగయువతకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుంటూ నిరుద్యోగాన్ని పూర్తిస్థాయిలో తొలగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, మన భవిష్యత్తు తరాలకు బంగారు భవిష్యత్తు ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. సింగరేణి, మున్సిపాలిటీ, మెడికల్ కాలేజ్, ఎన్.టి.పీ.సి, జెన్.కో, ఆర్.ఎఫ్.సి.ఎల్., ఇంకా మన ప్రాంతంలో ఉన్న అవకాశాలను పూర్తి స్థాయిలో మన ప్రాంత యువతకే ఇస్తామని, అదేవిధంగా ప్రభుత్వం విడుదల చేసే ఉద్యోగాల పరిధి నోటిఫికేషన్లలో స్థానిక యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి లభించేలా అవసరమైన శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించే మెగా జాబ్ మేళాలు విస్తృతంగా నిర్వహిస్తామని అన్నారు. ఒక తండ్రిగా నా బిడ్డ భవిష్యత్,పాలకుడిగా మన ప్రాంత కార్మిక బిడ్డల భవిష్యత్ మీదా నాకు ఒకే బాధ్యత ఉందని, మానవ వనరుల మీద ఇన్వెస్ట్ చేస్తామని, కార్మిక బిడ్డలు దేశంలో గర్వించదగ్గ స్థానాల్లో ఉండాలని అన్నారు. కార్మిక సోదరుల బిడ్డలు భవిష్యత్ లో ఉన్నతమైన స్థానంలోకి వెళ్ళడానికి కావాల్సిన కోచింగ్ ఇప్పిస్తామని తెలిపారు. అనంతరం జాబ్ మేళాలో ఎన్నికైన అభ్యర్థులకు ఎంపిక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు నిర్వహించిన మెగా జాబ్ మేళా లో రామగుండం నియోజకవర్గం పరిధిలో మొత్తం టి.ఎస్.-ఎస్.టి.ఇ.పి. పోర్టల్ నందు 1951 మంది అభ్యర్థులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోగా, 386 అభ్యర్థులు ఎంపికైనట్లు, మిగిలిన 789 అభ్యర్థులు షార్ట్ లిస్టులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధృవ్ కన్సల్టింగ్ సర్వీసెస్ చైర్మన్ తమ్మెర మన్మోహన్,టి.ఎస్.-ఎస్.టి.ఇ.పి మేనేజర్ జగన్నాథం,ఎ.సి.పి.రమేష్, ధ్రువ్ కన్సల్టింగ్ సర్వీసెస్ సిబ్బంది, పలు ప్రైవేట్ కంపెనీలో హెచ్ఆర్ లు, డైరెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు



**మెట్‌పల్లి ప్రతినిధి మార్చ్ 9 ( ప్రజా జ్యోతి) :** నిన్న జరిగిన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కోరుట్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని మెట్ పల్లి మండలం కోనారావుపేట, మేడిపల్లి గ్రామాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణారావు వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటి పెల్లి శ్రీనివాస్ రెడ్డి, అల్లూరు మహేందర్ రెడ్డి, తీపి రెడ్డి అంజిరెడ్డి, శంకర్ సాయి రెడ్డి, గంగారెడ్డి, రవి,జనార్ధన్,పరంధాములు తో పాటు తదితరులు ఉన్నారు.

# కొండగట్టు ఘాట్ రోడ్‌లో ఆటో బోల్తా



**మల్యాల, మార్చి 9 (ప్రజాజ్యోతి) :** కొండగట్టు ఘాట్ రోడ్డుపై ఆటో బోల్తా పడిన ఘటన శనివారం రోజు ఉదయం చోటు చేసుకున్న గట్ల ఒక గాయాలయ్యాయి.కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకొని ఘాట్ రోడ్ వెంబడ మంచిర్యాల జిల్లా మ్యాదరిపేట లక్షేట్ పేట చెందిన భక్తులు కిందకు దిగుతున్న సమయంలో ఆటో అదుపు తప్పి బోల్తా పడడంతో 11 మందికి గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.స్థానికులు స్పందించి అంబులెన్స్ ద్వారా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలిస్తున్నారు. ట్రాలీ ఆటో బ్రేక్ ఫెయిల్ లేక మరే ఇతర కారణాల వల్ల ప్రమాదం జరిగి ఉండొచ్చునని అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నట్లు ఎస్సై అబ్దుల్ రహీం తెలిపారు.

# ఖనిలో మెగా జాబ్ మేళా

– ప్రాంభించిన రామగుండం ఎమ్మెల్యే

– యువతకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత



**గోదావరిఖని, మార్చి 9 (ప్రజా జ్యోతి)** గోదావరిఖనిలో డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్,గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. స్థానిక జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో శనివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మెగా జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువతను ఉద్దేశించి మాట్లాడారు.ఎన్నికల సమయంలో ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం దాదాపుగా 65 కంపెనీలతో సుమారు 5 వేల ఉద్యోగాలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ప్రతి ఒక్క నిరుద్యోగి ఉపాధి అవకాశాలను సద్వినియోగపరచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన యువతీ, యువకులకు నియామక పత్రాలు అందజేశారు.

## సిరిసేడులో వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

- ముత్యాల తలంబ్రాలు మోసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
- శివనామ స్మరణతో మారుమోగినా ఆలయం
- ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్







**జమ్మికుంట,మార్చి9( ప్రజా జ్యోతి):** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ అపర్ణ సోమేశ్వరస్వామి శివాలయంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణం పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య కనులపండువగా జరిగింది..ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆలయ కమిటీ ఛైర్మన్ కొండ విజయ్ స్వగృహం నుండి మేళతాలల మధ్య ముత్యాల తలంబ్రాలు మోసుకెళ్లి శివాలయంలో నిర్వహించే శివపార్వతుల కళ్యాణానికి సమర్పించారు.. అనంతరం పాడి కౌశిక్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక అర్చన, అభిషేకాలు చేశారు..ఈ సందర్భంగా వేదపండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని శాలువా తో సత్కరించి శివాలయం ఫోటో ఫ్రేమ్ అందించారు... శుక్రవారం రాత్రి శివ పార్వతుల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా వేద పండితుల ఉచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట ఎంపీపీ సరిగొమ్ముల పావని - వెంకటేష్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, వీణవంక ఎంపీపీ ముసిపట్ల రేణుక - తిరుపతిరెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్, ఆలయ అర్చకులు భైరవభట్ల నరేందర్ శర్మ, మురహరి నరేందర్ రెనుకుంట్ల సారయ్య, జిల్లెల దేవేందర్ రెడ్డి,వేముల సుధాకర్ రెడ్డి, కోడం రజిత- శ్రీనివాస్, కురిమిండ్ల చిరంజీవి,మాజీ ఎంపీటీసీ నేరెళ్ల కుమార్,మరిగిద్ద మొగిలి,పర్కాల విజయ్,వంగ రామకృష్ణ,అబ్బిడి శివారెడ్డి,గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు..

## యువతకు ఉపాధి

# అవకాశాల కల్పన దిశగా పకడ్బందీ చర్యలు

– పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

– 90 రోజుల వ్యవధిలో 30 వేలకు పైగా నిరుద్యోగులకు ప్రభుత్వ నియామక పత్రాలు అందజేశాం

– ప్రతి నిరుద్యోగ యువతకు ఉపాధి లభించేలా నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటు

– పైరవీలకు ఆస్కారం లేకుండా మెరిట్ ప్రకారం మాత్రమే నియామకాలు

– పెద్దపల్లిలోని నందన గార్డెన్స్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే





**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), మార్చి - 09:** రాష్ట్రంలోని ప్రతి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లిలోని నందన గార్డెన్స్ లో తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ (టి.ఎస్.- ఎస్.టి.ఇ.పి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు ప్రైవేట్ రంగంలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ప్రత్యేక చొరవతో మెగా జాబ్ మేళాలు జిల్లాలోని ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఐటి, ఫార్మసీ, భవన నిర్మాణ రంగం, మార్కెటింగ్, హెల్త్, హాస్పిటాలిటీ మొదలైన పలు రంగాలకు చెందిన కంపెనీలు తమ ఖాళీలను భర్తీ చేసేందుకు జాబ్ మేళాలో పాల్గొన్నాయని, పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 1400 పైగా యువకులు తమ పేరును రిజిస్టర్ చేసుకున్నారని, ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే వరకు ప్రభుత్వం ఫాలో అప్ చేస్తుందని అన్నారు. ప్రైవేట్ రంగంలో గల ఉపాధి అవకాశాలు మన యువతకు అందే దిశగా వారికి అవసరమైన నైపుణ్య శిక్షణలు అందించేందుకు టాస్క్ కేంద్రాన్ని సైతం పెద్దపల్లిలో త్వరలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఆసక్తిగల నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో 90 రోజుల వ్యవధిలో 30 వేల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు మెరిట్ ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాల నియామక పత్రాలు అందించామని అన్నారు. 11 వేలకు పైగా టీచర్ ఉద్యోగాల భర్తీ కోసం మెగా డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేసిందని , అదేవిధంగా గ్రూపు ఉద్యోగాల ఖాళీల భర్తీ కోసం సైతం నోటిఫికేషన్ జారీ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాల భర్తీ దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ రంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ అదే సమయంలో ప్రైవేటు రంగంలోని ఉపాధి అవకాశాలను సైతం మనం అందిపుచ్చు కోవాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు మాట్లాడుతూ యువత ముందస్తుగా ఇతర ప్రాంతాలకు వెళ్లి పని చేసేందుకు సన్నద్ధం కావాలని, హైదరాబాద్, బేంగళూరు వంటి మెట్రో సిటీలలో ఉపాధి అవకాశాలు అధికంగా లభిస్తాయని, యువతకు ఉపాధితో పాటు ముందుగా మార్కెట్లో అనుభవం సంపాదించాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి సూచనల మేరకు పెద్దపల్లి జిల్లాలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. హైదరాబాదులోని డిసిఎస్ %ఉ% స్టాఫింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మెగా జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని, 65 పైగా ప్రైవేట్ కంపెనీల నుంచి హెచ్ఆర్ లు జాబ్ మేళాలో పాల్గొని అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. మొత్తంగా 65 పైగా ప్రైవేటు కంపెనీలచే నిర్వహించిన ఈ జాబ్ మేళాలో మొత్తం 1538 మంది అభ్యర్థులు టి.ఎస్.- ఎస్.టి.ఇ.పి పోర్టల్ నందు తమ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోగా, 312 మంది అభ్యర్థులు ఎంపిక అయినట్లు, 718 మంది అభ్యర్థులు షార్ట్ లిస్టులో ఉన్నట్టు తెలిపారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే వారికి ఎంపిక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఎస్.ఓ ఎ.సురేష్ ,ధ్రువ్ కన్సల్టింగ్ సర్వీసెస్ డైరెక్టర్ సత్యవాణి,సిబ్బంది, సంబంధిత అధికారులు, నాయకులు, పలు కంపెనీల హెచ్ఆర్ లు,డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బలమైన ప్రతిఘట నోద్యమాలను

# నిర్మించడమే రవన్నకు నిజమైన నివాళి

– సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఐకృష్ణ, ఈ నరేష్



**గోదావరిఖని, మార్చి 9 (ప్రజా జ్యోతి)** బలమైన ప్రతిఘటనోద్యమాలను నిర్మించడమే రవన్నకు నిజమైన నివాళి అని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రస జిల్లా నాయకులు ఐ. కృష్ణ,ఈ. నరేష్అ న్నారు.శనివారం గోదావరిఖని లో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 8వ వర్ధంతి నిర్వహించారు. స్థానిక ఇఫ్టుకార్యాలయం లో సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి,భుక్తి, విముక్తి కోసం జరిగిన పోరాటంలో రాయల సుభాష్ చంద్రబోస్ క్రియాశీలకంగా పాల్గొన్నారని తెలిపారు. చిన్న వయసులోనే దోపిడీ, పీడన,అసమానతలు పోవాలని కలలు కన్నాడని,అవి రద్దు కావాలంటే ఎర్రజెండా వెలుగులో వ్యవసాయక విప్లవం ఇరుసుగా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని కొనసాగించాలనే ఉద్దేశంతో అజ్ఞాత దళంలో చేరాడని గుర్తు చేశారు. అనేక నిర్బంధాలను, దాడులను ,ఎన్కౌంటర్ల ను ఎదుర్కొని నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు విప్లవ కమ్యూనిస్ట్ నాయకుడుగా జీవించాడన్నారు. భారత విప్లవోద్యమంలో కామ్రేడ్ రవన్న పాత్రను మరువలేనిదని తెలిపారు. 48 ఏళ్లు అజ్ఞాత జీవితంలో ఏనాడు వెనకడుగు వేయకుండా ప్రజా పోరాటాలకు మార్గం చూపాడని కొనియాడారు,పీడిత ప్రజల విముక్తి ప్రతిఘటన పోరాటాల ద్వారానే సాధ్యం అవుతుందని నమ్మి ఆచరించాడని అన్నారు. సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ విప్లవ రాజకీయాల వెలుగులో రవన్న అతి, మితవాదాలకు వ్యతిరేకంగా బలమైన విప్లవ రాజకీయాలను నిలబెట్టాడని తెలిపారు. రవన్న పోరాట స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని,మోడీ ఫాసిస్ట్ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, నూతన రైతు,కార్మిక చట్టాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 6 పథకాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ప్రజలకు, కార్మికులకు,రైతులకు ఇచ్చిన హామీలను త.చ తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జంబో నోటిఫికేషన్ ప్రకటించి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని లేకుంటే బిఆర్ఎస్ అనుసరించిన విధానాలనే అనుసరిస్తే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టి యూ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య. నాయకులు బతుకుల రాజన్న, సీహెచ్ అబెద్నెగో, ఎడ్ల రవికుమార్,ఐ సాంబయ్య, సోన్నాయిల శివకుమార్, జనగామ రాజన్న, కాసర్ల మల్లేశం,కాంపెల్లి మల్లేశం, ఏ.శ్రీనివాస్, అశోక్, సురేష్, చందు, వెంకటేశం పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

టేకులపల్లి, మార్చి 9, ప్రజాజ్యోతి:

మండలంలో రూ. 2. 80 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని లచ్చగూడెం, చింతోని చేలక, గంగారం, కిష్టారం,



కొప్పురాయి, టేకులపల్లి, రాంపురం, బేతంపూడి, గ్రామపంచాయతీలలో సీసీ రోడ్లు, అంగన్వాడి భవనాలు పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు. మరలా మీకు సేవ చేసుకునేందుకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పల్లెలు పట్టణాలకు దీటుగా అభివృద్ధి జరిగేందుకు నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ వంశీ, ఎస్ఐ షేక్ సయ్యద్ రహూఫ్, ఏఓ పూర్ణ, కిసాన్ కేత్ జిల్లా అధ్యక్షుడు ఏలూరి కోటేశ్వరావు, మండల పార్టీ అధ్యక్షుడు భూక్య దేవనాయక్, వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, బానోత్ పూర్ణ, బానోత్ సరోజని, చింత శాంత కుమారి, మండల మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, బేతంపూడి సొసైటీ డైరెక్టర్ ఉల్లోజి ఉదయ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, మోకాళ్ళ పోషాలు, గణేష్, కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షులు బండ్ల రజిని, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా దీవెన సభను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే పాయం

మణుగూరు, మార్చి 09, ప్రజాజ్యోతి :

మణుగూరులోని హనుమాన్ గార్డెన్స్ లో శనివారం నిర్వహించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పోదేం వీరయ్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య , కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ చందా సంతోష్, కాంగ్రెస్ పార్టీ కో



ఆర్డినేటర్ కాటబోయినా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీల్లో ఇప్పటికే నాలుగు పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. 6 గ్యారంటీల్లో మరో పథకం ఐనటువంటి ఇందిరమ్మ ఇండ్లు పథకం మార్చి 11వ తేదీన సోమవారం భద్రాచలంలో సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ముఖ్య మంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు . అనంతరం మణుగూరు లోని ఐటీఐ గ్రౌండ్ ఆవరణలో నిర్వహిస్తున్న ప్రజా దీవెన సభలో పాల్గొంటారు. కావున ఈ సభను జయప్రదం చేయాలనీ ఆయన కోరారు. అనంతరం మణుగూరు మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, వైస్ ఎంపీపీ కరివేదా వెంకటేశ్వర్లు, టౌన్ ప్రెసిడెంట్ శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ శ్రేణులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మూడు గ్రామాల్లో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ లు.

**రూ.20లక్షల వ్యయంతోఏర్పాటు.**

**తోటకూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు.**

కారేపల్లి,మార్చి 9, ప్రజా జ్యోతి:

సింగరేణి మండలం గేటుగారేపల్లికి చెందిన తోటకూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తోటకూరి పిచ్చయ్య,సత్యకుమారి దంపతుల ఆధ్వర్యంలో



మూడు గ్రామాలలో ఉచిత మినరల్ పాంట్లను ఏర్పాటుచేసి తాగునీరు అందించేందకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి . తోటకూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.20లక్షల వ్యయంతో మండల పరిధిలోని గేటుకారేపల్లి,రేగులగూడెం, సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి వెంకటసాయి పెట్రోల్ బంకు సమీపంలో సురక్షిత తాగునీరు పాంట్లను ఏర్పాటు చేయనున్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ తొలుత మూడు గ్రామపంచాయతీలలో రూ.20లక్షల వ్యయంతో ప్రారంభించన్ను వాటర్ ప్లాంట్ ద్వారా మినరల్ వాటర్ను ఉచితంగా అందజేస్తామని,రానున్న రోజులలో మరిన్ని గ్రామపం చాయతీలలో ఈ ఉచిత మంచినీటి సౌకర్యాన్ని తోటకూరి ఫౌండేషన్ సహకారంతో అందజేస్తున్నట్లు పిచ్చయ్య,సత్యాకుమారి దంపతులు తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా తోటకూరి ఫౌండేషన్ ముందుకు వచ్చి శుద్ధ జల కేంద్రాలను ఏర్పాటు చేసినందుకు ఆయా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తోటకూరి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అల్పాహారం వితరణ.

కారేపల్లి, మార్చి 9, ప్రజా జ్యోతి :

సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం శివరాత్రి పండగ పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణం తిలకించేందుకు సుమారు వెయ్యి మంది భక్తులు హాజరైనారు. భక్తులు ఉపవాస దీక్షలో ఉన్నటువంటి వారికి స్వామివారి కళ్యాణం అనంతరం ఉపవాస దీక్ష విరమింప చేసే టైంలో




అల్పాహారం తోటకూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తోటకూరి పిచ్చయ్య సత్య కుమారి దంపతులు భక్తులకు అల్పాహారం అందించారు. భక్తులు ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్పాహారం అందించిన ఫౌండేషన్ వ్యవస్థాపకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు,భక్తులు, గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు మార్చి 12న ప్లాట్ల పంపిణీ

## స్థలాన్ని పరిశీలించిన చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ

కొత్తగూడెం క్రైమ్, మార్చి 9, ప్రజాజ్యోతి :

మునిసిపాలిటీ పరిధిలోని 36వార్డులలో అర్హులైన నిరుపేదలకు ప్లాట్లను అందజేసేందుకు కార్యాచరణ పూర్తి చేశామని మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ తెలిపారు. శనివారం లబ్ధిదారులకు కేటాయించిన స్థలాన్ని మున్సిపల్ కౌన్సిల్, రెవిన్యూ, మున్సిపల్ అధికారులతో చైర్పర్సన్ శనివారం పరిశీలించారు. ఈ సంధర్భంగా లబ్దిదారులకు కేటాయించేందుకు ప్లాట్లను సిద్ధం చేశామని, ప్లాట్ల నెంబర్ల కేటాయింపు పూర్తయిందని మున్సిపల్ సిబ్బంది చైర్పర్సన్కు తెలిపారు. ఈ సంధర్భంగా చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ మాట్లాడుతూ ప్లాట్ల నెంబర్ల కేటాయింపు పూర్తవడంతో ఈ నెల 12వ తేదీన కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతులమీదుగా లబ్దిదారులకు ప్లాట్లను అందజేయనున్నట్లు ప్రకటించారు. ప్లాట్లు పొందిన లబ్ధిదారులు ఆరు నెలలలోపు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని కోరారు. మంగళవారం ఉదయం 8గంటలకు ఈ ప్రాంతానికి లబ్ధిదారులు చేరుకోవాలని, ఒక పండుగ వాతావరణంలో లబ్ధిదారులకు ప్లాట్లను అందజేస్తామని ఆమె కోరారు. పాతకొత్తగూడెంలోని ప్రభుత్వ స్థలంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 807 మంది నిరుపేదలను కలెక్టర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా 'డ్రా' నిర్వహించి లబ్దిదారుల ఎంపిక జరిగిందని ఈ సంధర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మహ్మద్ సాహేరాభేగం, గుమ్మడెల్లి కళ్యాణి, కేశంశెట్టి సుజాత, వేముల ప్రసాద్బాబు, కౌడగాని పరమేష్, బోయిన విజయ్కుమార్, పోలోజు సత్యనారాయణచారి, కోలాపురి ధర్మరాజు, యరమల శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్, సీపీఐ నాయకులు విజయ్, కూరపాటి



సుధాకర్, క్లాసిక్ దుర్గ, మాచర్ల శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, తహసీల్దార్ డి.పుల్లయ్య, మున్సిపల్ మేనేజర్ లోగాని సత్యనారాయణ, డీఈ రవికుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహాన్, మున్సిపల్ సిబ్బంది సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనను జయప్రదం చేయండి

## – డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ, మార్చి 09, ప్రజాజ్యోతి :

తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 11 తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించనున్నారని, కాంగ్రెస్ పార్టీ, అనుబంధ సంఘాల కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై పర్యటనను జయప్రదం చేయాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు



పిలుపునిచ్చారు. శనివారం స్థానిక అయ్యప్పనగర్ లోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 11వ తేదీ ఉదయం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుంటారని, అనంతరం మిథిలా స్టేడియంలో అధికారులతో సమీక్షా సమావేశం, సభలో ఇందిరమ్మ గృహాల పథకాన్ని ప్రారంభిస్తారని అన్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు మణుగూరులో బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. సభలో జిల్లాకు చెందిన మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇతర మంత్రులు, శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని కొత్వాల తెలిపారు. ముఖమంత్రిగా మొదటిసారి జిల్లాకు వస్తున్నా రేవంత్ రెడ్డికి ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు ఘనస్వాగతం పలకాలని కొత్వాల కోరారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, ఎల్ డి యం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు భట్టు మురళి, బాలినేని నాగేశ్వరరావు, సందుపట్ల శ్రీనివాస రెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, చాంద్ పాషా, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, గిరి ప్రసాద్, ఆవుల మధు, కందుకూరి రాము, దారా చిరంజీవి, స్వాతి రెడ్డి, లక్ష్మి రెడ్డి, గంధం నర్సింహారావు, నాగిరెడ్డి, సామా వెంకటరెడ్డి, పులి సత్యనారాయణ, కొమ్మరాజు విజయ్, వజ్జల రాము, గండు భరత్, నవభారత్ కోటి, సూర్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గేటు కారేపల్లి లో ఘనంగా శివపార్వతుల కళ్యాణం

## ఆకర్షణగా నిలిచిన మహిళల కోలాటం.. అధిక సంఖ్యలో హాజరైన భక్తులు.

కారేపల్లి, మే 9 ప్రజాజ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి శివరాత్రి పర్వదిన సందర్భంగా కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో కె. వేణుగోపాలచార్యులు, ట్రస్టీ ఫౌండర్ పర్సా పట్టాభి రామారావు, ఆలయ ధర్మకర్త పరస శరత్ కుమార్ ల ఆధ్వర్యంలో కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.

గ్రామ సాంప్రదాయం ప్రకారం మొదట గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద కళ్యాణపు దేవతామూర్తుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మేళ తాళాలతో మహిళా కోలాట బృందం సందడితో దేవతామూర్తులను ఊరేగింపుగా మో సుకొని శివాలయం కు చేరుకున్నారు. అనంతరం గేటు కారేపల్లికి చెందిన హైకోర్టు లాయర్ పరసా అనంత నాగేశ్వరరావు లక్ష్మీప్రసన్న దంపతులు, ఆలయ ధర్మకర్త పరస సనత్ కుమార్ శ్రీదేవి దంపతులతో ఆలయ పూజారి సురేష్ శర్మ కళ్యాణపు కతువును నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించుటకు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు,యువత, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరైనారు. స్వామి వాళ్ళ కళ్యాణం అనంతరం గేట్ కారేపల్లి చెందిన మహిళా కోలాటం బృందం నిర్వహించిన కోలాట ప్రోగ్రామ్ కి భక్తులు ఆకర్షితులైనారు. అనంతరం భక్తులందరికీ



ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు పంచినారు.

# జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జాతీయ క్రీడల్లో బోనకల్ క్రీడాకారులు ఎంపిక

## పాట్నా జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననున్న క్రీడాకారులు

## ఆనందం వ్యక్తం చేస్తున్నా ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు

బోనకల్, మార్చి09, ప్రజాజ్యోతి:

డాక్టర్ ఏఎస్ రావు నగర్ హైదరాబాద్ నందు మార్చి 8న జరిగిన జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఫైనల్ సెలక్షన్లో బోనకల్లుకు చెందిన



ముగ్గురు క్రీడాకారులు టీ జ్యోతిర్మయి,కే రూప,జే ఓంకార్ లు బాల్ బ్యాడ్మింటన్ జాతీయ క్రీడలకు ఎంపికయ్యారని బాల్ బ్యాడ్మింటన్ కోచ్ అమరేసి లింగయ్య తెలిపారు.ఒకేసారి ముగ్గురు బోనకల్ మండలానికి చెందినవారు ఎంపిక కావడం విశేషం.బాల్ బ్యాడ్మింటన్ కి ఎంపికైన క్రీడాకారులలో టి జ్యోతిర్మాయి స్థానిక బోనకల్ ప్రభుత్వ పాఠశాల నందు ప్రస్తుతం 9వ తరగతి చదువు తున్నది.ఈమె గతంలో సబ్ జూనియర్ విభాగంలో చత్తీస్గడ్ రాష్ట్రం రాయపూర్ నందు జాతీయ పోటీల్లో పాల్గొనడం జరిగింది.వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు,అధ్యాపకుల ప్రోత్సాహం జ్యోతిర్మాయికి ఎంతగానో దోహదపడింది.తమ విద్యార్థి ఎంపిక పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

మరో క్రీడాకారిణి కే రూప బోనకల్ గురుకుల కళాశాల నందు తొమ్మిదో తరగతి చదువుతున్నది.ఈమె గతంలో సబ్ జూనియర్ విభాగంలో జాతీయ పోటీల్లో పాల్గొనడం జరిగింది.మార్చి 8న జరిగిన జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జాతీయ క్రీడలకు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ జీ.పార్వతి,వ్యాయామ ఉపాధ్యాయులు స్వాతి, సంధ్యారాణిలు అధ్యాపక బృందం తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.తమ పాఠశాల విద్యార్థులు ఆటల్లో విద్యాసాధనలో అనేకమంది జాతీయ రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మరో క్రీడాకారుడు జై ఓంకార్ ప్రస్తుతం ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎస్ఆర్ఎన్ బిజేఎన్ఆర్ నందు మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్నాడు.తన తండ్రి రామకృష్ణ వ్యాయామ ఉపాధ్యాయుడు కావడం అతని,ప్రోత్సాహంతో ఆటల్లో ప్రావీణ్యత సంపాదించి నేడు జూనియర్ జాతీయ పోటీలకు ఎంపిక కావడం జరిగింది.కోచ్ అమరేసి లింగయ్య ప్రోత్సాహం ఎంతగానో ఉందని వారు తెలపడం జరిగింది. జాతీయ పోటీలకు ఎంపికైన వీరికి మార్చి 10వ తేదీ నుండి నాలుగో తేదీ వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగు పోటీలలో వీరు పాల్గొననున్నారు.వీరి ఎంపిక పట్ల జిల్లా బాల్ బ్యాడ్మింటన్ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ అమరేసి లింగయ్య,పలువురు సీనియర్ క్రీడాకారులు,క్రీడాకారుల యొక్క తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# శాంతి నిలయంలో దివ్యాంగ పిల్లలకు పండ్లు పంపిణీ

బోనకల్,మార్చి 09,ప్రజాజ్యోతి:మండల కేంద్రంలో శాంతి నిలయంలో శనివారం నర్సంశెట్టి నరేష్,బేబీ మొదటి వివాహ దినోత్సవం,నర్సంశెట్టి నరేష్ మేనకోడలు వేదాన్ని 3వ పుట్టినరోజు సందర్భంగా శాంతి నిలయంలో అనాథ దివ్యాంగ పిల్లల మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం పిల్లలకు పండ్లు,బ్రెడ్ పంపిణి చేశారు.నరేష్ మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని ఉన్నంతకాలం సామాజిక బాధ్యతతో సేవ చేయాలనే ఆలోచనతో శాంతి నిలయంలో పుట్టిన రోజు జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.వేదాన్షికి,పెళ్ళి రోజు జరుపుకున్న నరేష్ దంపతులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర సుధాకర్,బండి పవన్, బోనకల్లు శాంతి నిలయం వ్యవస్థాపకురాలు సిస్టర్ ఆల్ఫీ,సిస్టర్ బ్రూస్లీ సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.






# ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా మేడారం ప్రసాదం పంపిణీ ప్రారంభం

## సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి

కల్లూరు మార్చి 09(ప్రజా జ్యోతి): ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా మేడారం ప్రసాదం పంపిణీ కార్యక్రమం సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్ కే మునీర్ పాషాతో కలిసి ప్రారంభించారు.ఆర్టిసి ఎండి వి.సి.సజ్జనార్ ఆదేశానుసారం మేడారం జాతరకు వెళ్లలేని వారి సౌకర్యార్థం వారి ఇంటి వద్దకే మేడారం ప్రసాదాన్ని పంపిణీ చేయాలనే సంకల్పంతో ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా కేవలం 299 రూపాయలతో బుకింగ్ లు ప్రారంభించారు.దీనికి విశేష స్పందన లభించింది.సత్తుపల్లి డిపో పరిధిలో బుకింగ్ చేసుకున్న భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ ప్రారంభించారు. శనివారం కల్లూరులో ప్రసాద పంపిణీ



కార్యక్రమములో సత్తుపల్లి డిపో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు పాల్గొన్నారు.మేడారం ప్రసాదం కొరకు ఆన్లైన్ ద్వారా గాని, నేరుగా గాని బుక్ చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటికి చేరవేర్చే బాధ్యతను తీసుకున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆర్టీసీని ఆదరిస్తూ ఆర్టీసీ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న కస్టమర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో వేగంగా భద్రంగా మీకు చేరువుగా వస్తువులను రవాణా చేయుటకు టిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ ముందుంటుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తూ వస్తు రవాణాకు ఆర్టీసీ లాజిస్టిక్స్ ను ఉపయోగించుకోవాలని డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్ కే మునీర్ పాష ఈ సందర్భంగా తెలిపారు.

# 9నెలలుగా కనిపించని కొడుకు

**వెతికించాలని కేసు పెడితే మమ్మల్ని తిప్పుతున్నారు.**

**పోలీస్ జిల్లా బాస్ జోక్యంతోనే పరిష్కారం దొరుకుతుంది.**

**విలేకరులతో వాంకుడోత్ శీను తల్లిదండ్రులు.**

కారేపల్లి, మార్చి9, ప్రజా జ్యోతి

సింగరేణి మండల పరిధిలోని వెంకటియా తండా గ్రామానికి చెందిన లకావత్ కమలి, రాందాస్ ల కుమారుడు శ్రీను కుటుంబం గాథ, కనిపించకుండా పోయిన కొడుకు కోసం తల్లిదండ్రులు పడే తపన. దీనికి సంబంధించి శనివారం కారేపల్లి



మండల కేంద్రంలో వాంకుడోత్ కమలి రాందాసులు విలేకరులతో మాట్లాడారు. జరిగిన సంఘటన అంతా వారి మాటల్లోనే ...వెంకటయ్య తండా కు చెందిన వాంకుడోత్ కమలి రాందాస్ కు ఐదుగురు సంతానం నలుగురు కొడుకులు ఒక కుమార్తె ఉన్నారు. నలుగురు కొడుకులలో వాంకుడు శ్రీను చిన్నవాడు. సుమారు గత రెండు సంవత్సరాల క్రితం మహబూబాద్ దగ్గర ఉన్నటువంటి ఉత్తర తండా గ్రామానికి చెందిన అఖిలతో శ్రీనుకు వివాహం చేశారు. శ్రీను వివాహం అనంతరం చిన్నచిన్న పనులు చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ క్రమంలో గత సంవత్సరం జూన్ నెలలో ఉన్నతంగా జీవించేందుకు ఆర్థికంగా డబ్బులు అవసరమని భావించి భార్య అఖిల తన తల్లి గారి ఇంటికి తీసుకుని వెళ్ళింది. రెండు నెలల అనంతరం శ్రీను మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో రైలు ఎక్కి హైదరాబాద్ వెళుతున్నట్లు అఖిల తెలిపింది. నాటి నుండి నేటి వరకు శ్రీను జాడ లేదు, ఎటువంటి సమాచారం లేదు. దీంతో రాందాస్, కమలి లు ఏం చేయాలో పాలు పోనీ స్థితిలో తమ కొడుకు ఆచూకీ కోసం వెతుకుతూనే ఉన్నారు. ఈ క్రమంలో రాందాస్ కమలీలు తన కుమారుడు శ్రీను కనిపించడం లేదు అంటూ కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కారేపల్లి పోలీసులు జీరో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు. ఫిర్యాదు ప్రకారం మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో రైలు ఎక్కిన తర్వాత కనిపించడం లేదు అని ఉండడంతో జీరో ఎఫ్ ఐ ఆర్ ను కారేపల్లి పోలీస్ స్టేషన్ నుంచి మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ఇదంతా ఒక ఎత్తు అయితే శీను భార్య అఖిల తమ బంధువులతో కలిసి మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ద్వారా శ్రీను తల్లిదండ్రులను పిలిపించి నెల రోజుల్లో శ్రీనును వెతికి తీసుకొని రావాలని మౌఖికంగా ఆదేశాలు జారీ చేయడమే కాకుండా తెల్లకాగితం పైన రాతపూర్వకంగా రాయించుకున్నట్టు బాధితులు పేర్కొన్నారు. ఈ మిస్సింగ్ కేస్ చుట్టూ జరుగుతున్న సంఘటనలు అనేక అనుమానాలకు తావిస్తోంది. తమ కుమారుడు కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తే, ఎఫ్ఐఆర్ బదిలీ కాబడిన సమీప స్టేషన్ నుంచి పోలీసులు శీను తల్లిదండ్రులను పిలిపించుకొని మీరే నెల రోజుల్లో మీ కొడుకుని వెతికి తీసుకొని రావాలి అని చెప్పడం వెనుక అనేక ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. శ్రీను భార్య అఖిల ఇతర కుటుంబ సభ్యులు సైతం కనిపించకుండా వెళ్లిపోయిన శ్రీను ఆచూకీ కోసం రాందాస్ కమలితో కలిసి ఫిర్యాదులో పాలుపంచుకొని పోలీసులను ఆశ్రయించకుండా మరొక పోలీస్ స్టేషన్ ద్వారా పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ చేద్దాం, లేదా అసలు మనిషి లేకుండానే విడాకులు తీసుకుందాం అని మాట్లాడుతున్నారని బాధితులు రాందాస్ కమలి పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలతో బెంబేలెత్తిపోయిన శ్రీను తల్లిదండ్రులు అసలు తమ కుమారుడు బ్రతికి ఉన్నాడా..? లేదా..?అనే ఆందోళన, అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వీటికి పరిష్కారం మార్గం తెలియాలి అంటే అసలు శీను ఆచూకీ తెలియాలి..?లేదా..? శ్రీనుకు ఏం జరిగిందో తెలియాలి..?. ఇది కేవలం జిల్లా పోలీస్ కమిషనర్ ప్రత్యేక చొరవతోనే సాధ్యమవుతుందని బాధితులు వాపోతున్నారు.

